


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :111 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 12 - డిసెంబర్ - 2025

## హైదరాబాద్‌లో రూ. 300 కోట్లతో భారీ టన్నెల్ అక్వేరియం



- కొత్వాల్‌గూడలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రాజెక్టు
- దేశంలోనే అతిపెద్ద పబ్లిక్ అక్వేరియంగా గుర్తింపు
- వచ్చే ఏడాది నాటికి సందర్శకులకు అందుబాటులోకి
- 300 రకాల జీవులతో పాటు అండర్ వాటర్ రెస్టారెంట్ ఏర్పాటు

2లో

## నా సవాల్‌ను అమిత్ షా స్వీకరించలేదు- ఆయన అప్పుడు ఒత్తిడిలో ఉన్నారు'

- అమిత్ షాపై విమర్శలు గుప్పించిన రాహుల్
- సవాల్‌ను హోం మంత్రి స్వీకరించలేదని ఎద్దేవా



2

ఢిల్లీ : ఓటు చోరీ అంశంపై ఇచ్చిన మూడు ప్రెస్ కాన్ఫరెన్స్?లపై పార్లమెంట్?లో చర్చించాలని అమిత్ షాకు తాను నేరుగా సవాల్ విసిరానని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. అయినా అమిత్ షా నుంచి దానిపై ఎటువంటి సమాధానం రాలేదన్నారు. ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా అమిత్ షా ఒత్తిడిలో ఉన్నట్లు కనిపించారని విమర్శించారు. "నిన్న అమిత్ షా చాలా ఆందోళనగా ఉన్నారు. ఆయన తప్పుడు భాష ఉపయోగించారు. ఆయన చేతులు వణికాయి. అమిత్ షా తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉన్నారు.

## ఏపీకి ఎక్కువగా పెట్టుబడులు

## చంద్రబాబు పరిపాలనపై మంచి ఫీడ్ బ్యాక్

- ఏపీ, తెలంగాణ బీజేపీ ఎంపీలకు ప్రధాని మోదీ అల్పాహార విందు
- సీఎం చంద్రబాబుతో పూర్తి సమన్వయంతో వెళ్తున్నామని వెల్లడి



2లో

అమరావతి : ఏపీలో సీఎం చంద్రబాబుతో కలిసి ముందుకు సాగడం మంచి పరిణామమని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. రాష్ట్రంలో పరిపాలనపై కూడా మంచి ఫీడ్ బ్యాక్ వచ్చిందని చెప్పారు. గురువారం ఢిల్లీలో ఏపీ, తెలంగాణ, అండమాన్ రాష్ట్రాల బీజేపీ ఎంపీలకు ప్రధాని అల్పాహార విందు ఇచ్చారు. 15 మంది ఎంపీలతో సుమారు అరగంటపాటు మాట్లాడారు. పెట్టుబడులు ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్తున్నాయని, ఇది చాలా మంచి అభివృద్ధి అని మోదీ కితాబిచ్చారు. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్, ఆ పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న విమర్శలకు బీజేపీ కూడా దీటుగా కౌంటర్ ఇవ్వాలని మోదీ దిశానిర్దేశం చేశారు. ఈ అల్పాహార విందులో ఎంపీ పురందేశ్వరి, సీఎం. రమేష్, భూపతిరాజు శ్రీనివాస వర్మ

## 80ఏళ్ల ఏజ్‌లో లక్ష్మి అదుర్స్ అథ్లెట్ క్వీన్‌కు పతకాలే పతకాలు



2లో

- కాలికి గాయమైనా ఆసియా క్రీడల్లో విజయం!
- విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి పెంచాలనే ఉద్దేశ్యంతో మహిళ
- భర్తతో కలిసి కూడా పతకాలు సాధించిన లక్ష్మి

## మెస్సీ ఫుట్ బాల్ మ్యాచ్‌కు రాహుల్, ప్రియాంక గాంధీని ఆహ్వానించా

## హైదరాబాద్‌లో మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

- కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించిన సీఎం
- రాష్ట్ర ప్రభుత్వానికి మెస్సీ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదన్న రేవంత్ రెడ్డి
- లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్? గాంధీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న రేవంత్ రెడ్డి, చిత్రంలో ప్రియాంక గాంధీ



2లో

హైదరాబాద్ : హైదరాబాద్?లో జరగబోయే మెస్సీ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్టు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో పలు విషయాలపై మాట్లాడారు.

## ప్రతి ఆరోపణకు డాక్యుమెంట్లతో సమాధానం ఇస్తా



2లో

- ఎమ్మెల్యే కృష్ణారావు విమర్శలపై కవిత ఘాటు స్పందన
- వ్యక్తిగత విమర్శలు ఆయన ఫ్రస్ట్రేషన్‌కు నిదర్శనమని వ్యాఖ్య
- కృష్ణారావు అవినీతిని బయటపెడతానని హెచ్చరిక

## తిరుమలకు ఔటర్ రింగ్‌రోడ్డు - సర్వే ప్రారంభించిన తుడా



ఓఆర్‌ఆర్ ప్రతిపాదనలు

తెరపైకి తెచ్చిన తుడా

కొత్త మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణానికి సర్వే

అమరావతి : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనానికి దేశం నలుమూలల నుంచి భారీగా భక్తులు తరలి వస్తుంటారు. ఈ సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. తిరుమల క్షేత్రానికి నిత్యం 70 వేల నుంచి లక్ష మందికి పైగా భక్తులు వస్తుంటారు. మిగతా..2లో

## ఆ రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ గడువు పొడిగించిన ఎన్నికల సంఘం



తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల్లో గడువు పొడిగింపు

అండమాన్ నికోబర్ కేంద్రపాలిత ప్రాంతంలోనూ పొడిగింపు

గడువు పొడిగించాలని కోరిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం

ఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) గురువారం ఐదు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఓటర్ల జాబితా ప్రత్యేక మిగతా..2లో

## ఆయన 'భారతరత్న'కు నిజంగా అర్హుడు



2లో

- తమిళ కవి సుబ్రహ్మణ్య భారతికి భారతరత్న ఇవ్వాలని కోరిన పవన్ కళ్యాణ్
- భారతి జయంతి సందర్భంగా సోషల్ మీడియా వేదికగా నివాళి
- ఆయన జీవితం నుంచి మూడు ముఖ్యమైన పాఠాలు నేర్చుకున్నానన్న పవన్

అమరావతి : ప్రముఖ తమిళ కవి, స్వాతంత్ర్య సమరయోధుడు సుబ్రహ్మణ్య భారతికి భారతరత్న పురస్కారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు.

## అమరావతిలో కీలక కార్యాలయాలు

## 44 అంశాలకు మంత్రివర్గం ఆమోదం

- దాదాపు 44 అజెండా అంశాలతో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి అంగీకారం

అమరావతి : సీఎం చంద్రబాబు అధ్యక్షతన అమరావతి సచివాలయంలో దాదాపు రెండున్నర గంటల పాటు సాగిన మంత్రివర్గ సమావేశంలో 44 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. అజెండా అంశాలు ఎక్కువగా ఉన్నందున ఉదయం కొంచెం ముందుగానే సమావేశం ప్రారంభమయ్యింది. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణకు సంబంధించి దాదాపు 9,500 కోట్ల రూపాయలతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, 2 గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి అంగీకారం లభించింది. సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధించే ఇంటర్‌చేంజ్, వంతెనలు, అండర్‌పాస్‌ల పనులకు రూ.532 కోట్ల మేర టెండర్లు పిలిచేందుకు క్యాబినేట్ ఆమోదముద్ర వేసింది. ఎల్1 బిడ్ ఆమోదానికి సీఆర్‌డీఏ కమిషన్‌కు ప్రతిపాదనకు ఆమోదం లభించింది. కుప్పంలో పాలేరు నదిపై చెక్ డ్యాంల నిర్వహణకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది.



2లో

## డ్రోన్ల తయారీ రంగంలో సహకరించండి

- గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్‌ని కోరిన మంత్రి లోకేశ్
- అమెరికాలో అడోబ్, ఇంటెల్,ఎన్‌విడియా, జూమ్ సంస్థల ప్రతినిధులతోనూ భేటీలు
- 'గూగుల్ ఫర్ స్టార్టప్స్ యాక్సిలరేటర్' ద్వారా స్టార్టప్‌లకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపిన సుందర్ పిచాయ్



2లో

ఢిల్లీ : అమెరికా పర్యటనలో భాగంగా ప్రపంచ టెక్ దిగ్గజ సంస్థలు గూగుల్, ఇంటెల్, అడోబ్, ఎన్‌విడియా, జూమ్ సంస్థల ప్రతినిధులతో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రం సాంకేతికంగా అభివృద్ధి చెందుతోందని, సెమీకండక్టర్ల తయారీ, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీ యూనిట్ల ఏర్పాటుకు ఎకోసిస్టమ్ గురించి వారికి వివరించారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న డ్రోన్ సిటీ ప్రాజెక్టులో డ్రోన్ అసెంబ్లింగ్, టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని గూగుల్ సంస్థకు మంత్రి లోకేశ్ ప్రతిపాదించారు. ఈ మేరకు ఆ సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్‌తో సమావేశం అయ్యారు. గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, గూగుల్ గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలీ ఈ భేటీలో పాల్గొన్నారు. విశాఖలో ఏఐ డేటా సెంటర్ ప్రాజెక్టు పనులు

విజేత



మొదటి పేజి తరువాయి

## అమరావతిలో కీలక కార్యాలయాలు

## - 44 అంశాలకు మంత్రివర్గం ఆమోదం

ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ ముసాయిదా బిల్లుపై క్యాబినేట్‌లో చర్చించారు. ఎస్ఐపీబీలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 26 సంస్థల ఏర్పాటుకు సంబంధించి రూ.20,444 కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా 56 వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగనుంది. ఈ-3 రోడ్ విస్తరణ ఎల్1 బిడ్‌కు ఏడీసీఎల్‌కు అధికారం ఇచ్చేందుకు ఆమోదం తెలిపంది. స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు: గిరిజన సంక్షేమ శాఖలో 417 భాషా పండితుల పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతిపై మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 227 తెలుగు పండిట్స్, 91 హిందీ పండిట్స్, పీఈటీస్‌గా 99 మంది మొత్తం 417 మంది గిరిజన శాఖలో స్కూల్ అసిస్టెంట్స్?గా పదోన్నతులు లభించాయి. ఈ మేర కీలక నిర్ణయం తీసుకున్నందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రేపల్లెలో గ్రామీణ రహదారులు నిర్మాణానికి చొరవ చూపినందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్?కు ఫ్లవర్ బొకే ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏపీకి ఎక్కువగా పెట్టుబడులు

## - చంద్రబాబు పరిపాలనపై మంచి ఫీడ్ బ్యాక్

పాల్గొన్నారు. తెలంగాణ ఎంపీలపై ఆగ్రహం: తెలంగాణలో బీజేపీ ప్రతిపక్ష పాత్ర కూడా పోషించడం లేదని ప్రధాని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచి టీమ్‌ని పెట్టుకుని సమర్థంగా ఎదుర్కోవడానికి సమస్య ఏంటని, రాష్ట్రంలో పార్టీ గ్రాఫ్ పెరగడానికి మంచి అవకాశం ఉన్నా దాన్ని ఉపయోగించుకోవడంలో విఫలమవుతున్నారని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ పరిణామాలపై తెలుగు ఎంపీలు యాక్టివ్‌గా ఉండాలని, పలు రాష్ట్రాల్లో పర్యటించి ఆయా అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని మోదీ సూచించారు. ఆ ఫలాలను నేడు చూస్తున్నాం: దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ చేసిన సంస్కరణలు, అభివృద్ధి ఫలాలను నేడు చూస్తున్నామని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చెప్పారు. శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ శతజయంతి వేడుకలను మంత్రి సత్య కుమార్ యాదవ్, పీవీఎన్ మాధవ్?లు ప్రారంభించారు. అటల్ నుంచి మోదీ వరకు అభివృద్ధిపై నేటి తరానికి తెలియజెప్పేందుకు ధర్మవరం నుంచి అమరావతి వరకు బస్సు యాత్ర ప్రారంభించారు. రాష్ట్రంలో అభివృద్ధిని అప్పటి ప్రధాని వాజ్‌పేయీ ప్రారంభించారని ఇంకా రహదారులు మొదలు అనేక సంస్కరణలు వాజ్‌పేయీ ప్రధానిగా ఉన్నప్పుడే జరిగాయని మంత్రి సత్య కుమార్ చెప్పారు. సమర్థవంతమైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నాయకుడిగా దేశాన్ని అన్ని విధాలా శక్తివంతం చేసిన గొప్ప వ్యక్తి అటల్ బిహారీ వాజ్‌పేయీ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తెలిపారు.

## ఆ రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ గడువు

# పొడిగించిన ఎన్నికల సంఘం

సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) గడువును వారం రోజుల పాటు పొడిగించింది. ఈ పొడిగింపు తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర ప్రదేశ్, అండమాన్ అండ్ నికోబార్ దీవులకు వర్తిస్తుంది. సవరించిన షెడ్యూల్ ప్రకారం తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలలో ఎస్ఐఆర్ గడువు డిసెంబర్ 14 (ఆదివారం)తో ముగియాల్సి ఉండగా, దీనిని డిసెంబర్ 19 (శుక్రవారం) వరకు పొడిగించారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ అండ్ నికోబర్‌లలో డిసెంబర్ 18 నుంచి డిసెంబర్ 23 వరకు, ఉత్తర ప్రదేశ్‌లో డిసెంబర్ 26 నుంచి డిసెంబర్ 31 వరకు గడువును పొడిగించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వ్యవస్థీకృత పద్ధతిలో పూర్తి చేయడానికి, కచ్చితమైన, నవీకరించబడిన ఓటర్ల జాబితాను నిర్ధారించడానికి మరో రెండు వారాల సమయం ఇవ్వాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నవదీప్ రిన్వా వెల్లడించారు. మరణించిన, బదిలీ చేయబడిన, గైర్హాజరైన ఓటర్లకు సంబంధించిన వివరాలను ధృవీకరించడానికి వీలుగా గడువును పొడిగించినట్లు ఆయన తెలిపారు.

## ఆయన 'భారతరత్న'కు నిజంగా అర్హుడు

గురువారం సుబ్రహ్మణ్య భారతి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' లో ఓ పోస్ట్ పెట్టారు. సుబ్రహ్మణ్య భారతి భారతరత్నకు అన్ని విధాలా అర్హుడని పవన్ పేర్కొన్నారు. చెన్నైలో పెరిగిన తాను, సుబ్రహ్మణ్య భారతి జీవితం నుంచి మూడు ముఖ్యమైన పాఠాలు నేర్చుకున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. "1) మాతృభూమి పట్ల నిర్భయమైన నిబద్ధత, 2) మాతృభాషపై ప్రేమ, 3) బహుభాషా నైపుణ్యాలు, ఇతర భాషల పట్ల గౌరవం.. ఈ మూడు విషయాలు ఆయన నుంచి నేర్చుకోవాలి. ఆయన నిజంగా భారతరత్నకు అర్హుడు" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మరోవైపు, హరీశ్ శంకర్ డైరెక్షన్ లో పవన్ కల్యాణ్ నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా అప్‌డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం నుంచి 'దేఖ్లేంగే సాలా' అనే ఫస్ట్ సింగిల్‌కు సంబంధించిన ప్రోమో ఇప్పటికే అంచనాలను పెంచేసింది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ పాటను విశాల్ దద్లానీ ఆలపించారు. భాస్కరభట్ల సాహిత్యం అందించగా, దినేష్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. పూర్తి పాటను డిసెంబర్ 13న విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రిగా రాజకీయాలతో బిజీగా ఉన్నప్పటికీ, పవన్ కల్యాణ్ ఈ సినిమా షూటింగ్ కోసం సమయం కేటాయించడం పట్ల గతంలో చిత్రబృందం ప్రశంసలు కురిపించింది.

## మెస్సీ ఫుట్ బాల్ మ్యాచ్‌కు

## రాహుల్, ప్రియాంక గాంధీని ఆహ్వానించా

ఈ నెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ దిగ్గజ క్రీడాకారుడు లియోనల్? మెస్సీ హైదరాబాద్‌కు వస్తున్నారని, ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. నన్ను కూడా అతిథిగానే పిలిచారు : తనను కూడా ఒక అతిథిగా మెస్సీ ఫుట్?బాల్? మ్యాచ్?కు పిలిచారని రేవంత్? రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి మెస్సీ ఫుట్?బాల్? మ్యాచ్?కు ఎలాంటి సంబంధం లేదని వెల్లడించారు. ప్రపంచంలోనే ప్రముఖ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్?కు వస్తున్నందున ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. దిల్లీలో కలిసిన పలువురు నాయకులను ఈ కార్యక్రమానికి రావాలని పిలిచినట్లు చెప్పారు. ఏఐసీసీ అగ్రనేతలను సీఎం రేవంత్ రెడ్డి కలిసిన సందర్భంలో ఈనెల 8, 9వ తేదీల్లో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ ద్వారా వచ్చిన పెట్టుబడులు గురించి చర్చించినట్లు సమాచారం. ఇవే కాకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సరళి, అనుసరిస్తున్న ప్రణాళికల గురించి మాట్లాడినట్లు సమాచారం. ఇంటర్నేషనల్? స్టార్లు రాబోతున్నారు : ఈ నెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, సీఎం రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లపై చర్యలు చేపట్టారు. మెస్సీ టూర్ వివరాలు : ఈనెల 13వ తేదీ శనివారం రోజున సాయంత్రం 4 గంటలకు లియోనల్? మెస్సీ శంషాబాద్ ఎయిర్?పోర్ట్?కు చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మ్యాచ్‌కు హాజరవుతారు.

## హైదరాబాద్‌లో రూ. 300 కోట్లతో భారీ టన్నెల్ అక్వేరియం

హైదరాబాద్: హైదరాబాద్ నగరానికి మరో భారీ ప్రాజెక్టు రాబోతోంది. నగర శివారులోని కొత్వాల్‌గూడలో రూ. 300 కోట్ల వ్యయంతో ప్రపంచస్థాయి టన్నెల్ అక్వేరియం నిర్మాణానికి రంగం సిద్ధమైంది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు, పూర్తయితే దేశంలోనే అతిపెద్ద పబ్లిక్ అక్వేరియంగా నిలవనుంది. మల్టీవర్స్ హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్, పొలిన్ అక్వేరియమ్స్, కాడోల్ గ్రూప్ కన్సార్టియం కలిసి ఈ అక్వేరియంను నిర్మించనున్నాయి. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూమి, ఇతర అనుమతులను తెలంగాణ ప్రభుత్వం సమకూర్చనుంది. టెక్నికల్ భాగస్వామిగా పొలిన్ అక్వేరియమ్స్ వ్యవహరించనుండగా, మల్టీవర్స్ హోటల్స్, కాడోల్ గ్రూప్ సంస్థలు ఆతిథ్య, మౌలిక వసతుల విభాగాలను పర్యవేక్షించనున్నాయి. సుమారు 1,75,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో హైదరాబాద్ సంప్రదాయం ఉట్టిపడేలా దీనిని నిర్మించనున్నట్టు పొలిన్ అక్వేరియమ్స్ తెలిపింది. ఇందులో 100 మీటర్ల పొడవైన టన్నెల్‌తో పాటు 30 లక్షల లీటర్ల నీటి సామర్థ్యంతో ట్యాంకులు ఉంటాయి. ఒకేసారి 3 వేల మంది సందర్శించేలా దీనిని తీర్చిదిద్దుతున్నారు. ఈ అక్వేరియంలో 300 జాతులకు చెందిన సుమారు 10 వేల జలచరాలను ప్రదర్శనకు ఉంచుతారు. దీంతో పాటు అండర్ వాటర్ రెస్టారెంట్ వంటి ప్రత్యేక ఆకర్షణలు కూడా ఏర్పాటు చేయనున్నారు. వచ్చే ఏడాది నాటికి ఈ టన్నెల్ అక్వేరియం ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు.

## ప్రతి ఆరోపణకు డాక్యుమెంట్లతో సమాధానం ఇస్తా

హైదరాబాద్ : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనపై చేసిన విమర్శలకు త్వరలోనే ఆధారాలతో సమాధానమిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. రెండు రోజుల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి, ఆయన చేసిన ప్రతి ఆరోపణకు డాక్యుమెంట్లతో సమాధానం ఇస్తానని ఆమె ప్రకటించారు. కృష్ణారావు తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ తనలోని ఫ్రస్ట్రేషన్‌ను బయటపెట్టుకున్నారని ఆమె వ్యాఖ్యానించారు. 'జాగృతి జనం బాట'లో భాగంగా నిన్న కంటోన్మెంట్ నియోజకవర్గంలో పర్యటించిన కవిత ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తాను కూకట్‌పల్లిలో 15 ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలనే ప్రస్తావించానని, దానికి కృష్ణారావు వ్యక్తిగత విమర్శలు చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. ఆయన అవినీతి పనులను త్వరలోనే బయటపెడతానని హెచ్చరించారు. ఆయన మాటలకు తానేమీ బాధపడటం లేదని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం యూసుఫ్‌గూడలోనూ పర్యటించిన కవిత, "కృష్ణారావు మానసిక ఒత్తిడిలో ఉన్నారు. ఆడాల్సిన టెస్టులు ఇంకా ఉన్నాయి" అని వ్యాఖ్యానించారు.

# తిరుమలకు ఔటర్ రింగ్‌రోడ్డు - సర్వే ప్రారంభించిన తుడా

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలోనే కూటమి ప్రభుత్వం తిరుమలను ప్రపంచంలోనే అత్యుత్తమ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతోంది. సీఎం చంద్రబాబు ఆవిష్కరించిన విజన్? 2047కు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు ప్రతిపాదనలు రూపొందిస్తోంది. తాజాగా తిరుపతికి ఔటర్? రింగ్ రోడ్డు ఏర్పాటు ప్రతిపాదనలు రూపొందిస్తోంది. దీంతో నగరంలో ట్రాఫిక్ కష్టాలు గట్టెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ట్రాఫిక్? సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఇప్పటికే అవసరమైన చోట్ల రింగ్?రోడ్డుకు ఏర్పాటుకు ప్రణాళికలు రూపకల్పన చేస్తోంది. ఈ మేరకు అధికారులు సైతం నివేదికలు సిద్ధం చేస్తున్నారు. తాజాగా తిరుపతి నగరంలోనూ ఓఆర్?ఆర్? నిర్మించేందుకు ముందడుగు వేస్తోంది. తిరుమల-తిరుపతిలో ట్రాఫిక్ రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. భక్తులకు ఇబ్బందికరంగా ఉంటుంది. ఈ సమస్యలు అన్నింటికి చెక్? పెట్టేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. తిరుపతికి ఓఆర్?ఆర్? ఏర్పాటుకు తుడా ఆధ్వర్యంలో సర్వే ప్రారంభించారు. ప్రతిపాదనలు తెరపైకి తెచ్చిన తుడా: తాజాగా



ఆధ్యాత్మిక నగరం తిరుపతి భవిష్యత్తు అవసరాలు, ట్రాఫిక్ నియంత్రణ కోసం తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) ఆధ్వర్యంలో ఔటర్‌రింగ్ రోడ్డు ప్రతిపాదనలు తెరపైకి తెచ్చింది. తుడా ఛైర్మన్ సి. దివాకర్‌రెడ్డి అధికారులతో కలిసి రింగ్ రోడ్డు రూపకల్పనకు బుధవారం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఆ మండలాలను కలుపుతూ: తిరుపతి ఔటర్? రింగ్ రోడ్డు తిరుపతి గ్రామీణ, చంద్రగిరి, రామచంద్రాపురం, రేణిగుంట, వడమాలపేట మండలాలను కలుపుతూ నిర్మాణం చేయనున్నారు. కొత్త మాస్టర్? ప్లాన్? రోడ్డు పేరుతో (ఔటర్ రింగ్ రోడ్డు) నిర్మాణానికి సర్వే ప్రారంభించారు. గతంలో సీఎం చంద్రబాబు వైకుంఠమాల పేరుతో చేపట్టదలచిన ఓఆర్?ఆర్? ప్రతిపాదనలకు తిరిగి కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వ భూములు ఎక్కువగా వినియోగిస్తూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడంపై తుడా అధికారులు దృష్టి సారించారు. 90 కి.మీ. పరిధిలో: ఈ రింగ్? రోడ్డు నిర్మాణం పూర్తి అయితే గనక తిరుమలకు వచ్చే వాహనాలు నేరుగా ఔటర్ రింగ్? రోడ్డు ద్వారా బయటకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఇది అందుబాటులోకి వస్తే నగరంలో ట్రాఫిక్? రద్దీ గణనీయంగా తగ్గుతుంది. మొత్తం 90 కిలోమీటర్ల పరిధిలో ఓఆర్?ఆర్? రూపొందించనున్నారు. వడమాలపేట సమీపం నుంచి అప్పలాయగుంట, అనుప్పల్లి, రామచంద్రాపురం, పనపాకం, ఐతేపల్లి, నారావారిపల్లి, కల్యాణి డ్యామ్, జూపార్క్, అలిపిరి, కరకంబాడి రోడ్డు మీదుగా మల్లవరం, పాదిరేడు తదితర ప్రాంతాలు మీదుగా ఓఆర్?ఆర్? రానుంది. దీనికి సంబంధించి పూర్తిస్థాయి వివరణ రావాల్సి ఉంది.

# నా సవాల్‌ను అమిత్ షా స్వీకరించలేదు- ఆయన అప్పుడు ఒత్తిడిలో ఉన్నారు'

మొదటి పేజి తరువాయి

ఇది నిన్న అందరూ చూశారు. నేను ఆయన్ని అడిగిన ప్రశ్నలకు నేరుగా సమాధానం ఇవ్వలేదు. ఎలాంటి రుజువు ఇవ్వలేదు. పార్లమెంట్?లో నా ప్రెస్ కాన్ఫరెన్స్?లన్నింటీ గురించి చర్చించడానికి నేరుగా క్షేత్రస్థాయికి రావాలని నేను అమిత్ షాకు సవాలు విసిరాను. నాకు ఎలాంటి సమాధానం రాలేదు. అందరికీ వాస్తవమేంటో తెలుసు" అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

'అమిత్ షా స్పీచ్?లో పారదర్శకత లేదు'

మరో కాంగ్రెస్ ఎంపీ తనుజ్ పునియా సైతం రాహుల్ తరహాలోనే వ్యాఖ్యానించారు. అమిత్ షా స్పీచ్ లో పారదర్శకత కనిపించలేదన్నారు. హరియాణాలో ఏం జరిగిందనే అసలు ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా, వాటికి బదులుగా కాంగ్రెస్ పై అమిత్ షా ఆరోపణలు చేశారని మండిపడ్డారు.

'షా ప్రసంగంతో డైలమాలో నెహ్రూ ఫ్యామిలీ'

అలాగే అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన విమర్శలను కేంద్ర మంత్రి, బీజేపీ అగ్రనేత గిరిరాజ్ సింగ్ తిప్పికొట్టారు. రాహుల్ గాంధీ కొట్టి పారిపోయే సూత్రాన్ని అవలంబిస్తారని మండిపడ్డారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా మాట్లాడినప్పుడు రాహుల్ సభ నుంచి బయటకు వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. ఇదేనా రాహుల్ ప్రజాస్వామ్యమని ఆరోపించారు. "సత్యాన్ని వినే ధైర్యం ఆయనకు లేదు. నిన్న అమిత్ షా చెప్పిన సత్యాలు రాహుల్ ను నొప్పించాయి. రాహుల్ గాంధీ ఈ అలవాటును వదులుకోవాలి. షా ప్రసంగం ద్వారా నెహ్రూ కుటుంబం మొత్తం గందరగోళంలో పడింది" అని గిరిరాజ్ సింగ్ విమర్శించారు.

### మోదీపై కాంగ్రెస్ ఫైర్

మరోవైపు, వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్లమెంట్?లో చర్చ నిర్వహించిన తర్వాత ప్రధాని మోదీ, ఆయన బృందం చెప్పిన అబద్ధాలు పూర్తిగా బహిర్గతమయ్యాయని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఆరోపించారు. లోక్ సభ, రాజ్యసభలో మూడు రోజుల పాటు వందేమాతరంపై చర్చ జరిగిందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని ఇద్దరు అత్యుత్తమ చరిత్రకారులు రాసిన జాతీయ గీతం, గేయంపై రెండు కచ్చితమైన, అధికారిక పుస్తకాలను ప్రధాని మోదీ, ఆయన సహచరులు చదవలేదని స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఈ క్రమంలో రుద్రంగ్షు ముఖర్జీ రాసిన సాంగ్ ఆఫ్ ఇండియా: ఎ స్టడీ ఆఫ్ ది నేషనల్ యాంథమ్, సవ్యసాచి భట్టాచార్య రాసిన వందేమాతరం కవర్ పేజీల స్క్రీన్ షాట్ ను ఈ మేరకు జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. వందేమాతరంపై చర్చ సందర్భంగా ప్రధాని మోదీ కాంగ్రెస్ పార్టీపై లోక్ సభలో మండిపడ్డారు. సామాజిక సామరస్యత పేరుతో వందేమాతరం గేయాన్ని కాంగ్రెస్ పార్టీ ముక్కచెక్కలు చేసిందని మండిపడ్డారు. వందేమాతరం గేయం ముస్లింలకు ఆగ్రహం కలిగిస్తుందనే వాదనతో ఆనాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఏకీభవించారని, ముస్లిం లీగ్ నేత మహమ్మద్ అలీ జిన్నాకు వంతపాడి ద్రోహం చేశారని ఆరోపించారు. అయితే ఆ ఆరోపణలను కాంగ్రెస్ బుధవారం ఖండించింది. వందేమాతరంపై చర్చ లక్ష్యం జవహర్ లాల్ నెహ్రూ,



రవీంద్రనాథ్ ఠాగూర్ తో సహా స్వాతంత్ర్య సమరయోధులను అవమానించడమేనని హస్తం పార్టీ ఆరోపించింది. ఈ క్రమంలో ఇదే అంశంపై జైరాం రమేశ్ బీజేపీ, నరేంద్ర మోదీపై ఎక్స్ వేదికగా మండిపడ్డారు.

రాజ్?నాథ్ ను కలిసిన జైరాం రమేశ్- ఎందుకంటే?

పార్లమెంట్ ఆవరణలో గురువారం ఆసక్తికర పరిణామం జరిగింది. కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ గురువారం రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్?కు వల్లభాయ్ పటేల్ కుమార్తె డైరీ ఎంట్రీల కాపీని అందించారు. జవహర్ లాల్ నెహ్రూ ప్రజల నిధులను ఉపయోగించి బాబ్రీ మసీదును నిర్మించాలనుకుంటున్నారని రాజ్?నాథ్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో రమేశ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వెలుపల కారు దిగిన వెంటనే రాజ్?నాథ్?ను జైరాం రమేశ్ కలిసి మణిబెన్ పటేల్ డైరీ ఎంట్రీలను అందించారు.

# డ్రోన్ల తయారీ రంగంలో సహకరించండి

మొదటి పేజి తరువాయి



ప్రారంభించడం పై వారితో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విస్ట్రాన్ న్యూ వెబ్ కార్పొరేషన్ ద్వారా డేటా సెంటర్ సర్వర్ తయారీ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహించాలని కోరారు. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు గూగుల్ సంస్థ అంగీకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భారత్‌లో క్లౌడ్ రీజియన్‌ల విస్తరణతో పాటు 'గూగుల్ ఫర్ స్టార్టప్స్ యాక్సిలరేటర్' ద్వారా స్టార్టప్‌లకు మద్దతు ఇస్తున్నట్లు సుందర్ పిచాయ్ తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆయన వెల్లడించారు. ఇంటెల్ ఏటీఎంపీ యూనిట్ ఏర్పాటు: రాష్ట్రంలో ఉత్పత్తుల అసెంబ్లింగ్, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ యూనిట్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఇంటెల్‌ను మంత్రి లోకేశ్ కోరారు. ఇంటెల్-అమరావతి ఏఐ రీసెర్చ్ సెంటర్‌ను శ్రీసిటీ ట్రిపుల్‌ఐటీ లేదా ఐఐటీ తిరుపతి భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ప్రతిపాదించారు. ఆ సంస్థ ఐటీ విభాగం సీటీవో శేష కృష్ణపురతో సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో ఏపీ ప్రభుత్వంతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాన్ని అమలు చేయాలని కోరారు. ఇంటెల్ ఆధారిత హెచ్‌పీసీ క్లస్టర్లు ఏర్పాటు చేసి విద్యాసంస్థలు, స్టార్టప్‌లు, ప్రభుత్వం చేపట్టే ఆరోగ్య, వ్యవసాయ, వాతావరణ నమూనా పరిశోధనలకు సహకరించాలి అన్నారు. భవిష్యత్తు నైపుణ్య వర్క్‌ఫోర్స్ తయారు చేసేలా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలోని ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ పాఠ్య ప్రణాళికల్లో ఇంటెల్ ట్రైనింగ్ కార్యక్రమాలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలి. ఏపీలోని యూనివర్సిటీల్లో ఇంటెల్ స్కిల్ ల్యాబ్స్‌లను ఏర్పాటు చేయాలిని లోకేశ్ సూచించారు. వీఎల్ఎస్ఐ డిజైన్, సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ మూలాలు, ఏఐ, రోబోటిక్స్‌లో ప్రత్యేక శిక్షణ అందించాలి అని లోకేశ్ ప్రతిపాదించారు.

### గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌కు

### కానుక అందజేస్తున్న మంత్రి లోకేశ్

అడోబ్ జీసీసీ ఏర్పాటు: విశాఖలో అడోబ్ గ్లోబల్ కేపబులిటి సెంటర్ లేదా డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను పరిశీలించాలని అడోబ్ సంస్థను మంత్రి లోకేశ్ కోరారు. ఆ సంస్థ సీఈవో శంతను నారాయణ్‌తో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'అమెరికా టెక్ సంస్థలు ఇంటెల్, ఏఎండీ, అప్లైడ్ మెటీరియల్స్ వంటి సంస్థలను అనుసంధానించి ఫ్యాబ్‌లెస్ డిజైన్, పరిశోధన, తయారీ కేంద్రాల ఏర్పాటుకు సహకరించాలిని కోరారు. మీరు డైరెక్టర్‌గా ఉన్న ఫైజర్ సంస్థ ద్వారా టీకాలు, చిన్న మాలిక్యూల్స్, బయోలాజిక్స్ తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించమన్నారు. మీరు డైరెక్టర్‌గా ఉన్న మరో సంస్థ కేకేఆర్ ద్వారా ఏపీలో పెట్టుబడులు పెట్టేలా సహకరించండి" అని వారికి విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనల పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని నారాయణ్ పేర్కొన్నారు.

### అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌తో చర్చలు

వర్చువల్ తరగతుల నిర్వహణలో సహకరించాలి: అమరావతి లేదా విశాఖలో పరిశోధన, అభివృద్ధి లేదా ఇంజినీరింగ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని జూమ్ సంస్థ ప్రతినిధులను లోకేశ్ కోరారు. ఆ సంస్థ వీడియో కమ్యూనికేషన్స్ ప్రొడక్ట్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ప్రెసిడెంట్ వెల్చామి శంకరలింగం, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణతో లోకేశ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణ ప్రాంతంలో ఉన్న నిపుణుల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు వర్చువల్ తరగతుల నిర్వహణలో సహకరించాలని లేకేశ్ కోరారు. రాష్ట్రంలో జూమ్ వేదిక ద్వారా టెలిమెడిసిన్, ప్రజారోగ్యాన్ని బలోపేతం చేసేందుకు సాంకేతిక సహకారాన్ని అందించాలి అని లోకేశ్ కోరారు. వాటిని పరిశీలిస్తామని శంకరలింగం చెప్పారు. జూమ్ సంస్థ వీడియో కమ్యూనికేషన్స్ ప్రొడక్ట్, ఇంజినీరింగ్ విభాగ ప్రెసిడెంట్ వెల్చామి శంకరలింగం, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణ బృందంతో మంత్రి లోకేశ్ బృందం ఏఐ నైపుణ్యాభివృద్ధిలో సహకరించండి: ఏపీలో ఏఐ నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, భవిష్యత్ సాంకేతికతల బలోపేతానికి సహకరించాలని గేమింగ్, చిప్ డిజైనింగ్, జీపీయూ తయారీలో అగ్రగామి సంస్థ ఎన్‌విడియాను మంత్రి లోకేశ్? కోరారు. ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్, ఎంటర్‌ప్రైజ్ అండ్ క్లౌడ్ సేల్స్ రాజ్ మిర్‌పురితో లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పౌర సేవల్లో ఏఐ వినియోగానికి శిక్షణ, ఏఐ పాఠ్యాంశాల రూపకల్పనలో సూచనలు అందించండి. విద్యార్థులు, పరిశోధకులకు క్వాంటమ్ సిమ్యులేటర్లు అందించేందుకు ఏపీలోని విశ్వవిద్యాలయాలు లేదా పరిశోధన సంస్థలతో పైలట్ ప్రాజెక్టు ఏర్పాటు చేయండి. డిజిటల్ ట్విన్, ఏఐ ఆధారిత పరిశ్రమల ఆప్టిమైజేషన్ కోసం ఎన్‌విడియా ఓమ్నివర్స్, ఐజాక్ సిమ్ వినియోగించేలా స్మార్ట్ ఫ్యాక్టరీ పైలట్ ప్రాజెక్టు ప్రారంభించండి. భారత్‌లో డీప్‌టెక్ స్టార్టప్‌ల కోసం ఎన్‌విడియా కేటాయించిన 850 మిలియన్ డాలర్లను ఏపీలోని డీప్‌టెక్ స్టార్టప్‌లు, మెంటారింగ్ కోసం కేటాయించండి" అని ఆయన ప్రతిపాదించారు. వాటి పై సంస్థ ఉన్నత స్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రాజ్ మిర్‌పురి తెలిపారు.

# 80ఏళ్ల ఏజ్‌లో లక్ష్మి అదుర్స్- అథ్లెట్ క్వీన్‌కు పతాకాలే పతకాలు

ఢిల్లీ : ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించొచ్చని మరోసారి నిరూపించారు తమిళనాడుకు చెందిన లక్ష్మి. 80 సంవత్సరాల వయసులో కూడా ప్రతిభకు ఏదీ అడ్డంకి కాదని చాటారు. ఒకానొక సమయంలో కాలికి గాయమైనా, పట్టుదలను వదలకుండా, భర్తతోపాటు కుటుంబ సభ్యుల సపోర్ట్?తో ముందుకు సాగి ఆసియా క్రీడల్లో పతకాలు సాధించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. అసలు ఆమె ఎవరు?

### 90 ఏళ్ల వయసులో కూడా!

లోగనాథన్, లక్ష్మి కోయంబత్తూర్? ప్రాంతానికి చెందిన దంపతులు. లోగనాథన్ ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎడ్యుకేషన్? డైరెక్టర్‌గా పదవీ విరమణ పొందారు. లక్ష్మి ప్రభుత్వ బాలికల ఉన్నత మాధ్యమిక పాఠశాలలో ఫిజికల్? ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా పదవీ విరమణ పొందారు. లోగనాథన్ 9వ తరగతి చదువుతున్నప్పుడు రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని రజత ట్రోఫీని గెలుచుకున్నారు. అప్పుడు ఆయనలో కలిగిన స్ఫూర్తి 90 ఏళ్ల వయసులో కూడా కొనసాగుతోంది. పదవీ విరమణ తర్వాత ఆయన జిల్లా, రాష్ట్ర, జాతీయ, ఆసియా సీనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని వందలాది పతకాలు, అనేక ట్రోఫీలను గెలుచుకున్నారు. అలాగే ఆయన భార్య లక్ష్మి కూడా పదవీ విరమణ చేసినప్పుడు, సీనియర్ క్రీడా పోటీల్లో పాల్గొనమని ఆమెకు సలహా ఇచ్చి శిక్షణ ఇచ్చారు. క్రీడలపై ఆసక్తి ఉన్న లక్ష్మి, భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోని వివిధ దేశాలలో జరిగే అంతర్జాతీయ సీనియర్ క్రీడా పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధిస్తున్నారు. క్రీడలపై ఆసక్తితో క్రీడలపై ఆసక్తితో పదవీ విరమణ వరకూ ఫిజికల్? ఎడ్యుకేషన్? టీచర్?గానే చేశానని లక్ష్మి తెలిపారు. "నాకు పెళ్లయి మొదటి బిడ్డ పుట్టినప్పుడు, నా భర్త నన్ను ఉన్నత విద్యను అభ్యసించడానికి ఎంతగానో ప్రోత్సహించారు. ఆ తర్వాత, నేను నా డిగ్రీతో పాటు పరిశోధన అధ్యయనాలతో సహా వివిధ కళాశాలల్లో 8 డిగ్రీలు పూర్తి చేశాను. నా చదువు పూర్తి చేసిన తర్వాత,



క్రీడలపై ఆసక్తితో నేను ఒక ప్రభుత్వ పాఠశాలలో చేరి పదవీ విరమణ వరకు శారీరక విద్యా ఉపాధ్యాయురాలిగా పనిచేశాను. అప్పటి నుంచి ఇంట్లో ఊరికే కూర్చోకుండా ఏదైనా సాధించాలనే తాపత్రయం, నా భర్త ప్రోత్సాహంతో అంతర్జాతీయ స్థాయి సీనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు గెలుచుకున్నాను. ఫిన్లాండ్‌లో జరిగిన అంతర్జాతీయ క్రీడా పోటీలో పాల్గొని మూడో స్థానంలో నిలవడం ఒక మరచిపోలేని అనుభవం. 2011లో ఝూర?ండ్‌లో జరిగిన ఒక క్రీడా పోటీలో నా కాలికి గాయమైంది. ఆ సమయంలో నేను నడవలేకపోయాను. వైద్యులు ఇకపై క్రీడా పోటీలలో పాల్గొనవద్దని చెప్పారు. అప్పటికి కూడా నేను నిరాశ చెందలేదు. మరుసటి ఏడాదే ఆసియా క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించాను" అని లక్ష్మి తెలిపారు.

### భర్త, కుటుంబ సభ్యుల మద్ధతుతో

"రోజూ యోగా, వ్యాయామాలు చేయడం వల్ల ఇప్పటి వరకూ పోటీల్లో పాల్గొని పతకాలు గెలుచుకోగలుగుతున్నాను. మమ్మల్ని చూసి ప్రస్తుత విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలనే ఉద్దేశ్యంతో మేము ఇలా చేస్తున్నాము. నా భర్త, కుటుంబ సభ్యులు అందించిన సపోర్ట్? వల్లే నేను దీనిని సాధించగలిగాను. మేము పాల్గొనే అంతర్జాతీయ పోటీలను చూడటానికి మా పిల్లలే కాకుండా మా మనవలు కూడా వస్తుంటారు. మా భర్త పాల్గొన్న క్రీడా పోటీల్లో బంగారు పతకాలు సాధించారు. ఇప్పుడు ఆ పతకాలను బంగారు గాజులుగా మార్చి నా చేతికి ధరిస్తున్నాను" అని లక్ష్మి తెలిపారు.

### పతకాలతో లోగనాథన్, లక్ష్మి

వయస్సు సహకరించకపోవడంతో క్రీడల్లో పాల్గొనడం మానేశానని లక్ష్మి భర్త లోగనాథన్ చెప్పారు. "పదవీ విరమణ చేసిన తర్వాత నేను అనేక పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాను. అదేవిధంగా, నేను రెండుసార్లు ఆసియా క్రీడల్లో పాల్గొని పతకాలు గెలుచుకున్నాను. ఇప్పుడు నాకు 90 ఏళ్లు కావడంతో, గత కొన్ని నెలలుగా క్రీడా పోటీల్లో పాల్గొనడం మానేశాను. అయితే, నా భార్య 80 ఏళ్ల వయసులో కూడా వివిధ దేశాలకు ప్రయాణిస్తూ క్రీడా పోటీల్లో పతకాలు సాధిస్తోంది. ఆమె పాల్గొన్న అన్ని పోటీల్లో ఆమె గెలుపుని చూడటం చాలా ఆనందంగా ఉంది. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఒకేసారి ఇద్దరం బంగారు,వెండి పతకాలు గెలిచాం. అది ఒక మరచిపోలేని అనుభవం" అని లోగనాథన్ అన్నారు.

# బృందావన్ కాలనీలో అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న కార్పొరేటర్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** బృందావన్ కాలనీలో కన్య స్వామి శివ వారి బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడి పూజ ఘనంగా నిర్వహించారు. భక్తులు భారీగా హాజరైన ఈ వేడుకలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజలో శ్రీకాంత్ గురు స్వామి, సునీల్ కన్య స్వామి, సత్యనారాయణ, రాజు, వీరేష్ ముదిరాజ్, సాయి ముదిరాజ్, ప్రసాద్, హబీబ్, రాజా అయ్యప్ప స్వాములు సహా కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి భావాన్ని చాటుకున్నారు.

# మాయ మాటలు నమ్మి ఊరును ఆగం చేసుకోవద్దు!

మీఓటుతో ఊరునుబాగు చేసుకోవాలి!!

తాజా మాజీ జెడ్పీటీసి పబ్బ మహేష్ గుప్తా.!!!





**అక్షర విజేత,శివంపేట :** గ్రామ అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ అభివృద్ధి కోసం పనిచేసే వారికి ఓటు వేసి గెలిపించాలని శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఇంటింటా ప్రచార కార్యక్రమంలో అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాయమాటలు నమ్మి ఉరును ఆగం చేసుకోవద్దు . మీ ఓటుతో ఊరును బాగు చేసుకోవాలని అన్నారు. మాయమాటలు నమ్మి ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామాభివృద్ధికి సంబంధించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాజీపేట వెంకటేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, తాజామాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ అభ్యర్థి రాజి పేట వెంకటేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్, గ్రామ బిరాస అధ్యక్షులు ముద్ద గళ్ళ లక్ష్మీనరసయ్య, శివంపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి పై ఎక్స్, రే కార్యక్రమం

శ్వాస లేదా దగ్గుతో నొప్పి, రాత్రి చేమటలు, బరువు తగ్గడం, చలి జ్వరం వీటి లక్షణాలు.





**అక్షర విజేత,ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం లోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి పైన ఎక్స్, రే కార్యక్రమం జిల్లా టీ బి వైద్య అధికారి డా, సుమలత, మరియు డా, భీంరావ్ చే, టీ బి నియంత్రణ మరియు ఎక్స్, రే కార్యక్రమము ను, నిర్వహించడం జరిగింది. డా, భీంరావ్ మాట్లాడుతూ, దగ్గి నప్పుడు లేదా తుమ్మి నప్పుడు, ముఖాని కప్పు కోవడం, కిటికీలు తెరిచి ఉంచడం, గాలి లోపల వచ్చేటట్టు చూడడం ద్వారా, వ్యాప్తి నీ అరికట్టవచ్చు. అని తెలిపారు. ఈ కార్యక్రమము లో మండలంలోని ప్రతి గ్రామ నుంచి, ప్రజలు సుమారు 105 మంది ఎక్స్, రే చేయించుకున్నారు.ఈ కార్యక్రము లో పి హెచ్ సి ఓ సూర్య ప్రకాష్, సీనియర్ సూపర్వైజర్ సుధా, ఎక్సరే టెక్నీషియన్ శ్రీనివాస్, టెక్నీషియన్ అరుణ్ కుమార్, డాక్టర్ సుమలత మరియు డాక్టర్ భీమ్రావు, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో రాష్ట్రాన్ని ఆగం చేసిన కాంగ్రెస్..

చల్లా ధర్మారెడ్డి..





**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** తెలంగాణ సాధించి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే.. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్రాన్ని ఆగం పట్టించిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం దామెర మండలం పసరగొండ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి గజ్జి మౌనిక విష్ణు గెలుపుకోసం ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు మరోమారు మోసపోద్దని, ఆ పార్టీ నాయకులు ఓటు అడిగేందుకు వస్తే ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటేస్తే కేసీఆర్‌కు ఓటు వేసినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికై సర్పంచ్ గా మీ ముందుకు వస్తున్నా.. ఆశీర్వదించండి...!!

అక్కాపూర్ సర్పంచ్ అభ్యర్థి కౌకుంట్ల అరుణ బంధయ్యగౌడ్.





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** నవాబుపేట్ మండల మాజీ వైస్ ఎంపిపి కౌకుంట్ల బంధయ్య గౌడ్ సతీమణి కౌకుంట్ల అరుణ బంధయ్య గౌడ్ గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్నారు.గురువారం సుమారు రెండువందల మంది ఓటరు మహాశ యులతో గ్రామ పెద్దలతో కలిసి ర్యాలీగా బయలు దేరి గడప గడపకు తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,నవాబుపేట్ మాజీ వైస్ ఎంపిపి కౌకుంట్ల బంధయ్య గౌడ్ 26 సంవత్సరాల వయస్సులోనే రాజకీయ రంగప్రవేశం చేయించి యువ నాయకుడిగా అప్పుడే రాజకీయ పరిచయంచేసి నా ఊరికి ఏదైనా చేయగలిగిన సమర్థుడుగా గ్రామానికి ఎన్నో అభివృద్ధి పనులు చేస్తూ తన కుటుంబం కంటే ఎక్కువ ఆలోచించేది గ్రామ ప్రజలకోసం పనిచేస్తానని అన్నారు. నారేగూడ, పూలపల్లి,సిద్దులూర్ రోడ్ల కోసం కష్టపడినా వ్యక్తి అని గుర్తు చేసినారు. పూలపల్లి గ్రామానికి నడక దారి కూడ సరిగ్గా లేని కాలంలో సొంత డబ్బులతో పైపులు వేయించి కొంతవరకు ఊరికి, రైతులకు లింక్ రోడ్డు ఉపయోగపడే విధంగా చేశామని అన్నారు. సర్పంచ్ గా గెలిపించిన వెంటనే ప్రభుత్వం సహకారంతో బీటీ రోడ్డు చేయిస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా గ్రామ పంచాయతీ అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేస్తానని మాటిచ్చారు. ఎన్నికల హామీలు ఇవ్వడం కాకుండా, గ్రామస్థాయిలో నిజమైన మార్పును తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాననిప్రభుత్వ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకంగా పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామ పంచాయతీ అభివృద్ధికి సంబంధించి ప్రతి నిర్ణయంలోనూ గ్రామ ప్రజల భాగస్వామ్యాన్ని తీసుకుంటానని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు తమ ఓటు హక్కు వినియోగించుకుని, తమకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరినారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపుతో రాష్ట్రంలో పార్టీకి ప్రజాదరణ పెరిగింది: బండి రమేష్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం, గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించడం తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాధరణ గణనీయంగా పెరిగిందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. గురువారం కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమదుర్గా భవన్‌లో జిహెచ్ఎంసి ఎన్నికలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూకట్పల్లి పరిధిలోని 15 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం అని విశ్వాసం వ్యక్తం చేశారు. డివిజన్ల పునర్విభజన నేపథ్యంతో పేర్ల మార్పులకు సంబంధించి నాయకుల అభిప్రాయాలు సేకరించారు. డివిజన్ల నైసర్గిక స్వరూపం మార్పు అవసరం లేదనే అభిప్రాయం మెజారిటీ నాయకుల నుండి వచ్చినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రగతిశీల పాలన కొనసాగుతోందని అన్నారు. ప్రత్యేకంగా విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు అభినందిస్తున్నారని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు ఇప్పటినుండే ఎన్నికల గెలుపు కోసం కృషి ప్రారంభించాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ %డ% డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, మైనారిటీ, ఎస్సీ, బీసీ, సేవాదళ్ నాయకులు, అలాగే కాంగ్రెస్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దెగమ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఉయికే భారతి ప్రచారానికి విస్తృత ప్రజాదరణ





**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల పరిధిలోని దెగమ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న ఉయికే భారతి ప్రచారం ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. గ్రామంలోని ప్రతి వాడలో ఇంటింటికీ తిరిగి ప్రజల మద్దతు కోరుతున్న భారతి, ప్రజల నుండి విశేష ఆదరణను అందుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా మాట్లాడిన ఉయికే భారతి మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ సదుపాయాల మెరుగుదల, తాగునీటి సమస్య పరిష్కారం, పక్కా ఇండ్ల నిర్మాణానికి సహాయం, పరిసర శుభ్రత, విధి దీపాల ఏర్పాటు వంటి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రాథమికంగా పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. అభివృద్ధి నా లక్ష్యం%% సేవ నా ధర్మం అని భారతి గ్రామ ప్రజల ముందు హామీ ఇచ్చారు. గ్రామంలోని పెద్దలు, యువత, మహిళలు, వివిధ సంఘాలు ప్రచారంలో పాల్గొంటూ ఉయికే భారతి అభ్యర్థిత్వానికి తమ మద్దతు ప్రకటించారు. అనేక వాడల్లో నిర్వహించిన సమావేశాల్లో మాట్లాడిన గ్రామ పెద్దలు దెగమ గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే మాట నిలబెట్టుకునే, సేవచేసే నాయకుడు అవసరం. ఆ బాధ్యతను నెరవేర్చగల వ్యక్తి భారతి అని అభిప్రాయపడ్డారు. ఉయికే భారతి బృందం ప్రకారం పేద కుటుంబాల సంక్షేమం, మహిళల భద్రత, యువతకు ఉపాధి అవకాశాలు, పబ్లిక్ ఫెసిలిటీస్ అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి గ్రామంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని భారతి స్పష్టం చేశారు. గ్రామ ప్రజలలో పెరుగుతున్న మద్దతుని పరిశీలిస్తే, దెగమ గ్రామంలో ఉయికే భారతి భారీ మెజారిటీతో గెలుపు సాధించే అవకాశం ఉన్నదని ఆయన అనుచరులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ప్రచారం వేగంగా సాగుతున్న కొద్దీ గ్రామంలో ఎన్నికల వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారుతోంది.

# బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఆధార్ కేంద్రము తిరిగి ప్రారంభం





తొమ్మిది నెలలుగా నిలిచిపోయిన సేవలు పునరుద్ధరణ

**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో గత 9 నెలలుగా సాంకేతిక లోపాలు, పరికరాల సమస్యలు, సిబ్బంది కొరత కారణంగా మూసివేయబడిన ఆధార్ సెంటర్, అధికారికంగా తిరిగి ప్రారంభమైంది. పునఃప్రారంభంతో మండల ప్రజలు భారీగా తరలివచ్చి ఆధార్ సేవలు పొందడం గమనార్హం. కేంద్రం మూసివేయబడిన 9 నెల కాలంలో ప్రజలు అప్డేషన్ కోసం బోథ్, ఆదిలాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్ళాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొత్త పరికరాలతో సేవలు ప్రారంభం ఈ కేంద్రంలో కొత్త బయోమెట్రిక్ పరికరాలు, హై-స్పీడ్ నెట్వర్క్, మెరుగైన సిబ్బందిని ఏర్పాటు చేసి ఆధార్ సేవలను తిరిగి ప్రారంభించాము. ఇకపై సేవలు నిరంతరంగా అందుబాటులో ఉంటాయి అని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు తిరిగి ప్రారంభమైన ఆధార్ కేంద్రంలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయి:

1,కొత్త ఆధార్ నమోదు.
2,మొబైల్ నంబర్ అప్‌డేట్.
3,చిరునామా మార్పు.
4,ఫోటో/బయోమెట్రిక్ అప్‌డేషన్.
5,పిల్లల ఆధార్ నమోదు.
6,ఈ-ఆధార్,యుఐడిఏఐ సహాయం.

ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. ప్రజల్లో ఆనందం ఆధార్ కేంద్రము తిరిగి ప్రారంభం కావడంతో విద్యార్థులు, రైతులు, వృద్ధులు, మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు, బ్యాంకింగ్, రేషన్ సేవలకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి కావడంతో ఈ కేంద్రం తిరిగి ప్రారంభం కావడం తో సంతోషించారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి:** డివిజన్ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలోని రైతు వేదికలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన మెడివిజన్ కంటి ధవాఖానా వారు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిర%%ములో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండం మోహన్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘము ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లా, మండల శాఖల సారథ్యంలో విశ్రాంత ఉద్యోగులకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈరోజు నర్సాపూర్ లో కంటి వైద్య శిబిరం నిర్వహించిన మండల శాఖ బాధ్యులను ఆయన అభినందించారు. ఆయన వెంటా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, ఆమీన్ పూర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి డా. యేన్నం రమేష్ వైద్య శిబిరం లో పాల్గొనికంటిపరీక్షలుచేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ భాధ్యులు అధ్యక్షులు డి. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సి. గంగారాం, ఆర్థిక కార్యదర్శి యూసుఫ్,అసోసియేట్ అధ్యక్షులు మహమ్మద్ జహీరోద్దీన్, ఉపాధ్యక్షులు జి. విట్టల్, జి. రుక్మయ్య, జాయింట్ సెక్రటరీ జి. లింగా రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి సోని భాయ్, పబ్లిసిటీ సెక్రటరీ యం. నర్సిములు, జిల్లా కౌన్సిల్లర్లు ఆర్ ఉశిర్క, జి. నర్సిములు, పి. సత్యనారాయణ, సీనియర్ సభ్యులు మల్లారెడ్డి, క్రియాశీల సభ్యులు ధన్సింగ్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న మెడివిజన్ కంటి ఆస్పత్రి వైద్య సిబ్బంది శిబిరంలో పాల్గొన్న విశ్రాంత ఉద్యోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, తగు సూచనలు చేసి అవసరం ఉయిన వారికి మందులను అందజేశారు.

# కీతవారిగూడెంలో బీఆర్ఎస్ అభ్యర్థి రామనాథం డోర్ పోస్టర్ ఆవిష్కరణ



**అక్షర విజేత గరిడేపల్లి :** హుజూర్నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లెపల్లి రామనాథం బ్యాట్ గుర్తు డోర్ పోస్టర్, నమూనా బ్యాలెట్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ప్రజలను గుండెల్లో పెట్టుకొని పాలన చేశారని, రైతు బీమా, పింఛన్లు, రైతు బంధు, కళ్యాణలక్ష్మి వంటి అనేక సంక్షేమ పథకాలతో పేదలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిపాలన ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని, అమలు కాని హామీలతో ప్రభుత్వం విఫలమైందని ప్రజల్లో తిరుగుబాటు భావన పెరుగుతోందని తెలిపారు. తెలంగాణ ప్రజలకు "శ్రీరామరక్ష" కేసీఆర్‌గారే అని నరసింహారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో హుజూర్నగర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు కే ఎల్ ఎన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కీత జ్యోతి రామారావు, గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, పోలంపల్లి ఆనందబాబు, కీత నాగరాజు, తెలపాటి నరేష్, ఇతర గ్రామ నాయకులు పాల్గొన్నారు. అలాగే సిపిఎం పార్టీ నాయకులు తుమ్మల సైదయ్య, సుందరి వీరరాఘవయ్య, బొల్లెపల్లి శ్రీను, దొంతగాని తార, భూతం నాగరాజు, ఎల్లావుల నారాయణ, పెండెం ధనమూర్తి, చిన్నగాని నాగయ్య తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం స్థానికంగా జోష్ నింపుతూ ఎన్నికల వేడి మరింత పెంచింది.

# మీ ఇంటి బిడ్డగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న



ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

నన్ను ఆదరించి ఆశీర్వదించండి

పీరంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి బావన్నోళ్ళ గురువారెడ్డి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పీరంపల్లి గ్రామ ప్రజల మద్దతుతో సర్పంచ్ గా గెలిస్తే పలు అభివృద్ధి పనులు చేపడుతానని బావన్నోళ్ళ గురువారెడ్డి అన్నారు. నన్ను మీ ఇంటి బిడ్డగా ఆదరించి ఆశీర్వదించండి అని ఓటర్లను ఆయన కోరారు. గురువారం వికారాబాద్ మండల పరిధిలోగల పీరంపల్లి గ్రామంలో ప్రధాన వీధుల గుండా తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్కేపల్లి నుండి పీరంపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం. బుగ్గ రామన్న గుడి ముందర నుండి స్మశాన వాటిక వరకు సిసి రోడ్డు నిర్మాణం. బుగ్గ రామన్న గుడి నుండి సిద్దులూరు వరకు రోడ్డు నిర్మాణం. స్కూలు దగ్గర నుండి కొట్టాలగూడ వరకు రోడ్డు నిర్మాణం, ఎన్కేపల్లి రోడ్డు నుండి పీర్లగుట్ట ముందు నుండి పెద్దలంక వరకు రోడ్డు నిర్మాణం, ఆలూరు కంత రోడ్డు, పుల్ల మాన్ కొంత రోడ్డు పరమేశ్వర గుడి ముందు నుండి ఎన్కేపల్లి వరకు రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తానని అన్నారు.స్కూల్ బిల్డింగ్ పునర్నిర్మాణం మౌలిక వసతులు విద్యార్థుల భవిష్యత్ ప్రణాళిక, లైబ్రరీ నిర్మాణం కమ్యూనిటీ హాల్ యువజన సంఘాలకు ప్రోత్సాహం ఉపాధి కల్పన. హనుమాన్ మందిరం నకు గ్రానైట్స్ గ్రిల్స్, పోచమ్మ గుడి నిర్మాణం పూర్తి చేస్తానని అన్నారు.స్మశాన వాటికను వాహనంతో సహా స్మృతి వనంగా నిర్మాణం, శాంతి భద్రతలు ఉత్సవ కమిటీలు గ్రామ కమిటీలు వేసి సమస్యలకు పరిష్కారాలకు కృషి చయడం,గ్రామపంచాయతీ బిల్డింగ్ నిర్మాణం. పులుసు మామిడి గేటు నుండి స్కూల్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం గ్రామానికి బస్సు సౌకర్యం వంటి పనులు పూర్తి చేస్తానని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రతి ఇంటికి సేవలు-ప్రతి కుటుంబానికి భవిష్యత్తు మీ ఓటు బ్యాట్ గుర్తుకే -ఈగ సాయికిరణ్ రెడ్డి







అంతారం గ్రామంలో అభివృద్ధి జ్వాల

ప్రజల పిలుపు ఒకటే ఓటు బ్యాట్‌కి

అభివృద్ధి కోసం ప్రజల ఏకకంఠ మద్దతు

యువత-మహిళల ప్రగతికి ప్రత్యేక కార్యక్రమాలు

గ్రామానికి అత్యవసర హెల్త్ సేవలు

అంతారం గ్రామ అభివృద్ధికి కట్టుబడి నిలుస్తున్న నాయకుడు %-% ఈగ సాయికిరణ్ రెడ్డి

గ్రామ మార్పు కోసం మీ అమూల్య ఓటు బ్యాట్ గుర్తుకే.

**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ మండలం అంతారం గ్రామంలో అభివృద్ధికి కొత్త దిశను చూపించే నాయకుడిగా ఈగ సాయికిరణ్ రెడ్డి ప్రజల్లో అపారమైన ఆదరణను సంతరించుకుంటున్నారు. ఎన్నేళ్లుగా పరిష్కారం కాని సమస్యలతో నిత్యం బాధపడుతున్న గ్రామ ప్రజలకు, రాజకీయ నాయకులు పట్టించుకోవని పరిస్థితుల్లో, సాయికిరణ్ రెడ్డి మాత్రం ప్రతి ఇంటికి %జూవతీంశీఋశ్రీశ్రీఎ% వెళ్లి ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారానికి స్పష్టమైన చర్యలు తీసుకునే నేతగా ఎదుగుతున్నారు. ఆయన తీరుతెన్నులు గ్రామంలో ఆశతో నిండి ఉన్న నూతన మార్పు గాలులను రేపుతున్నాయి.

గ్రామ పెద్దలతో, యువతతో, మహిళలతో ప్రత్యేకంగా సమావేశమై, వారి సూచనలను అమలు చేయడానికి ప్రాధాన్యమిచ్చే నాయకుడిగా ఆయనకు లభిస్తున్న గౌరవం రోజు రోజుకు పెరుగుతోంది. అంతరం గ్రామ అభివృద్ధికి చాలా కాలంగా ఎదురుచూస్తున్న రహదారుల పునరుద్ధరణ, సదుపాయాల మెరుగుదల, శానిటేషన్ మరియు చెత్త నిర్వహణ వ్యవస్థ అభివృద్ధి, విద్యాసంస్థలకు అవసరమైన వసతులు%-% ఇవన్నీ తక్షణమే అమలులోకి తెచ్చేందుకు ఆయన సిద్ధపడ్డ తీరు ప్రజల్లో విశ్వాసం పెంచుతోంది. ఇక ఆరోగ్య సేవల రంగంలో కూడా గ్రామానికి శాశ్వత పరిష్కారాలు తీసుకురావాలని సాయికిరణ్ రెడ్డి ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో ఇప్పటి వరకు లేని 24/7 ప్రాథమిక ఆరోగ్య సేవలు, గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక శ్రద్ధ, అత్యవసర పరిస్థితులకు అంబులెన్స్ సర్వీస్, ప్రతి ఇంటికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించే హెల్త్ డ్రైవ్ వంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టడానికి ఆయన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గ్రామంలో చిన్న వ్యాధి కూడా పెద్ద సమస్య అవుతున్న పరిస్థితిని మార్చేందుకు, శాశ్వత ఆరోగ్య పరిరక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న దృఢ సంకల్పం ప్రజల్లో మంచి నమ్మకాన్ని ఏర్పరిచింది. గ్రామ యువతకు క్రీడా అవకాశాలు, శిక్షణ మరియు ఉద్యోగావకాశాల కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం, మహిళల కోసం స్వయం ఉపాధి కార్యక్రమాలు ప్రవేశపెట్టడం, వృద్ధులకు ప్రత్యేక సేవలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు ఆయన తీసుకొస్తున్నారన్న వార్త గ్రామంలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతోంది. గ్రామ స్థాయిలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగంపై ధైర్యంగా ఎదిరిస్తూ నిలబడే నాయకుడిగా సాయికిరణ్ రెడ్డి పేరు రోజు రోజుకు బలపడుతోంది. అంతరం గ్రామం నేడు తీసుకునే నిర్ణయం రేపటి తరాల భవిష్యత్తును పూర్తిగా మార్చగలదన్న అవగాహన ప్రజల్లో పెరుగుతోంది. మాటలు చెప్పే నాయకుడు చాలామందే ఉన్నా, మాట ఇచ్చి అమలుచేసే నాయకుడు అరుదు. సాయికిరణ్ రెడ్డి ఆ అరుదైన నాయకత్వం. అభివృద్ధి, ఆరోగ్య సేవలు, పారదర్శకత, ధైర్యం, కర్తవ్య నిబద్ధతు%ఋశ్రీశ్రీ% ఇవన్నీ కలగలిసిన నాయకుడిగా గ్రామం ఆయనపై నిలకడైన విశ్వాసం ఏర్పరుచుకుంటోంది. గ్రామ ప్రజల ఆకాంక్ష ఒక్కటే అంతరం గ్రామం నిజమైన అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి. ఆ అభివృద్ధిని ఆచరణలోకి తెచ్చే శక్తి, ధైర్యం, దూరదృష్టి సాయికిరణ్ రెడ్డిలో ఉందనే నమ్మకంతో గ్రామం మొత్తం ఆయనకు అండగా నిలుస్తోంది.

# హెచ్.పి.వి(హ్యూమన్ పాపిల్లోమా వైరస్ )వ్యాక్సిన్ పట్ల సంపూర్ణ అవగాహన కల్పించాలి







జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

క్యాన్సర్ పట్ల ప్రజల్లో శాస్త్రీయ అవగాహన సంయుక్తంగా కల్పిద్దాం.

హెచ్.పి.వి. వ్యాక్సిన్ ద్వారా 14 సంవత్సరాల బాలికలకు క్యాన్సర్ లేని జీవితాన్ని అందించాలి.

జెడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన హెచ్.పి.వి. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:-** హెచ్.పి.వి. వ్యాక్సిన్ పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

ప్రజారోగ్య దృష్ట్యా హెచ్.పి.వి. వ్యాక్సిన్ అత్యంత కీలకమని, ముఖ్యంగా 14 సంవత్సరాల వయస్సు గల బాలికల్లో సర్వైకల్ క్యాన్సర్ నివారించడానికి బాలికలకు ఆరోగ్య భద్రత కల్పించాల్సిన అవసరం వుందని, చికిత్స వ్యయ భారాన్ని, మరణాలను తగ్గించవచ్చని తెలిపారు. ఆంకాలజిస్ట్ సిద్ధార్థ ముఖర్జీ రచించిన 'ది ఎంపరర్ ఆఫ్ ఆల్ మలాడీస్: ఎ బయోగ్రఫీ ఆఫ్ క్యాన్సర్ ' అనే పుస్తకం చదివితే క్యాన్సర్ చరిత్ర, దాని పురాతన మూలాలు, శాస్త్రీయ పురోగతి, (శస్త్రచికిత్స, కీమోథెరపీ) భవిష్యత్తు అవకాశాలను అర్థం చేసుకునే అవకాశం వుందని అన్నారు. హెచ్.పి.వి. వ్యాక్సిన్ ద్వారా సర్వయికల్ క్యాన్సర్ బాలికలలో రాకుండా నివారించవచ్చని, అందుకోసమే ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించడానికి లైన్ డిపార్ట్మెంట్స్ సంయుక్తంగా కలిసి పని చేయాలని అన్నారు. హెచ్.పి.వి. వ్యాక్సిన్ ద్వారా 14 సంవత్సరాల బాలికలకు క్యాన్సర్ లేని జీవితాన్ని అందించాలని, కొత్త వ్యాక్సిన్ వస్తున్నప్పుడు ప్రజల్లో భయాలు ఉంటాయని, వాటిని దూరం చేయాలని, అపోహలు వద్దని, త్వరలోనే కేంద్ర ప్రభుత్వం వ్యాక్సిన్ ను అన్ని జిల్లాలకు పంపిస్తుందని, ఈ లోపు జిల్లాలో ప్రతి ఒక్కరికి ఈ వ్యాక్సిన్ పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. మునిసిపాలిటీ, గ్రామ పంచాయితీ, ఐ.సి.డి.ఎస్. రెవెన్యూ, మెడికల్ డిపార్ట్మెంట్ ల సంయుక్త కార్యాచరణ మొదలవుతుందని, మీడియా ద్వారా, ఇన్ఫ్లుయెన్స్ పీపుల్ ద్వారా మంచి వాస్తవమైన సమాచారం చేరవేయాలని, రాష్ట్రంలోనే మన జిల్లాను ఆదర్శవంతంగా నిలుపుదామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు మాట్లాడుతూ**

నేటి నుండి హెచ్.పి.వి. వ్యాక్సిన్ ఓరియేంటేషన్ కార్యక్రమం మొదలయ్యిందని, క్రమంగా అందరికి ఓరియేంటేషన్ ఇస్తామని, చాలా సందర్భాల్లో శరీరం దీనిని దానికదే ఇమ్యూనిటీని ఏర్పాటు చేసుకుంటుందని, దీని నివారణకు వ్యాక్సిన్లు, పరిశుభ్రత ముఖ్యమని, నోరు, గొంతు, క్యాన్సర్ లను కూడా నివారించవచ్చని, టీకాలు వేయడం చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.వో. దీక్షా రైనా, డిప్యూటీ. డి.ఎం.హెచ్.ఓ. డా. వేణు మాధవ రావు, ప్రభుత్వ జనరల్ హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.ఎం. నరేందర్, గైనకాలజీ డిపార్ట్మెంట్ హెచ్.ఓ.డి. డా. కృపా ఉషశ్రీ, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఎం. ప్రదీప్ బాబు, డా. అరుణాదేవి, డా. ప్రతాప్ సంపత్ కుమార్, డబ్ల్యూ.హెచ్.ఓ. కన్సల్టెంట్ డా. మురారీ, డెమో సుబ్రహ్మణ్యం, డి.పి.హెచ్.ఎన్.ఓ. శేషు పద్మ, హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్, కమ్యూనిటీ మొబిలైజర్ రఘురామ్, పి.హెచ్.సి. డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మొదటి విడత పంచాయతీ ఎన్నికలు











జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మొదటి విడత పోలింగ్ 90.08 శాతం నమోదు

రఘునాథపాలెం మండలం వివి పాలెం జెడ్పీహెచ్ఎస్, కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ లలో పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:-** మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఖమ్మం జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఖమ్మం జిల్లాలో 90.08 శాతం నమోదైందని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 23.29 శాతం, 11 గంటల వరకు 52.25 శాతం, 1 గంట వరకు 86.95 శాతం పోలింగ్ నమోదైందని, 1 గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, మొత్తం ఖమ్మం జిల్లాలో 90.08 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగిన బోనకల్ మండలంలో 90.85 శాతం, చింతకాని మండలంలో 91.05 శాతం, కొణిజెర్ల మండలంలో 89.61 శాతం, మధిర మండలంలో 90.08 శాతం, రఘునాథపాలెం మండలంలో 91.09 శాతం, వైరా మండలంలో 90.67 శాతం, ఎర్రుపాలెం మండలంలో 87.28 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కలెక్టరెట్ నుంచి నిరంతరం మానిటరింగ్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కౌంటింగ్ ముగిసిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ సందర్భంగా రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం జెడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం సందర్శించి, పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ అధికారులు ఎన్నికల నియమావళి మేరకు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి సాధారణ పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి పోలింగ్ సరళి పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్పల్లి జంక్షన్లలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వి.సీ. సజ్జనార్, ఆదేశాల మేరకు, బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ పరిధిలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ సిగ్నల్ మరియు బోయిన్పల్లి జంక్షన్‌ల వద్ద రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ ట్రాఫిక్ సీపీ డి. జోఎల్ డేవిస్, ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, అదనపు డీసీపీ సి. వెనుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో, సర్వేజన ఫౌండేషన్ మరియు కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ ప్రతినిధులు కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. యమధర్మరాజు వేషధారణలో కళాకారుడి ద్వారా ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్%-%సీటుబెల్ట్ వినియోగం, స్టాప్ లైన్ పాటించడం, సురక్షిత డ్రైవింగ్‌పై ప్రజలకు చైతన్యం కల్పించారు. నియమాలు పాటించిన డ్రైవర్లకు పుష్పాలు, చాక్లెట్లు అందజేయగా, హెల్మెట్ లేకుండా ప్రయాణం, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ పార్కింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి ఉల్లంఘనలపై జరిమానాలు విధించారు. ప్రజల భద్రత కోసం ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి శంకర్రాజు, సర్వేజనా ఫౌండేషన్ ప్రతినిధులు, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా

రిమోట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

మన ఊరి అభివృద్ధి కోసం కృషి చేస్తా

సిద్దులూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి మాల శ్రీనివాస్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామ అభివృద్ధిని సాధించేందుకు నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అని సిద్దులూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి మాల శ్రీనివాస్ అన్నారు. రిమోట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గురువారం సిద్దులూరు గ్రామంలో గడపగడపకు తిరుగుతూ రిమోట్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, మన ఊరిని అభివృద్ధి చేసేందుకు నాకు ఒక్క అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నన్ను సర్పంచ్ గా ఎన్నుకుంటే పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో నీటి సమస్య పరిష్కారం కోసం గ్రామంలో బోర్లు వేయిస్తానని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులను చేపడతామని అన్నారు. రైతులు పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లను వేయిస్తామని అన్నారు. గ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. అర్హులకు నూతన రేషన్ కార్డులను, పెన్షన్లను, ఇండ్లు లేని వారికి ఇండ్లను ఇప్పిస్తామని అన్నారు. దశలవారీగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు.

# బురాన్ పల్లి గ్రామ అభివృద్ధి లక్ష్యం

ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపడతా

బురాన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి రాథోడ్ రాందాస్ నాయక్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతానని బురాన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి రాథోడ్ రాందాస్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బురాన్ పల్లి గ్రామ బొడ్రాయి పండుగను నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఆంజనేయస్వామి గుడి వద్ద ధ్వజస్తంభ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. బురాన్ పల్లి నుండి పులుసుమామిడి వరకు ఫార్మేషన్ రోడ్డు, బిటి రోడ్డు వేయిస్తామని అన్నారు. గ్రామం నుండి పీరంపల్లి పొలిమేర వరకు ఫార్మేషన్ రోడ్డును వేయిస్తామని తెలిపారు. గుట్ట పైన మైసమ్మ దేవాలయం నిర్మాణాన్ని పూర్తి చేస్తామని అన్నారు. ఎన్కేపల్లి వెళ్లే రోడ్డు వాగు వరకు సిసి రోడ్డు వేయిస్తామని అన్నారు. మర్రిచెట్టు పోచమ్మ దేవాలయం వరకు సిసి రోడ్డును వేయిస్తామని తెలిపారు. అన్ని దేవాలయాల దగ్గర సిసి రోడ్డు వేస్తామని అర్హులకు ఇండ్ల స్థలాలను ఇప్పించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తామని తెలిపారు.

# పంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాలులలో బీసీ అభ్యర్థిని గెలిపించండి

సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పిలుపు



**అక్షర విజేత, దేవరకొండ :** స్థానిక దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశంలో బీసీ సభ్యులందరూ కలిసి ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ తీర్మానంలో నియోజకవర్గంలో ఉన్నటువంటి జనరల్ స్థానాలలో బిసి సర్పంచ్,వార్డ్ మెంబర్ అభ్యర్థులను రాజకీయ పార్టీలకు అతీత%శీ%గా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.మాకు ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ సోదరులు కూడా మద్దతు పలకాలని కోరారు స్థానిక సంస్థల్లో గెలుపే ధ్యే యంగా గ్రామాల్లో ఉన్నటువంటి బీసీ వర్గాలు మేధావులు,కళాకారులు, విద్యావంతులు అందరూ ఐక్యతతో పనిచేసి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు.మన బలం, ఐక్యత చూపి అత్యధిక స్థానాలు గెలుపు దిశగా మన ఐక్యత చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు,పెరికేటి శ్రీనివాస్ చారి, భీమగోని శివ గౌడ్,దామర షాంసన్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా

ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

మన ఊరి అభివృద్ధి కోసం కృషి చేస్తా

అత్వెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి అర్ధ విజయలక్ష్మి మహేందర్ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామ అభివృద్ధిని సాధించేందుకు నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అని అత్వెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి అర్ధ విజయలక్ష్మి మహేందర్ రెడ్డి అన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గురువారం అత్వెల్లి గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, మన ఊరిని అభివృద్ధి చేసేందుకు నాకు ఒక్క అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నన్ను సర్పంచ్ గా ఎన్నుకుంటే పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులను చేపడతామని అన్నారు. రైతులు పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లను వేయిస్తామని అన్నారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని అన్నారు.

# మెడికల్ స్టోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

పద్మారావు గౌడ్



**అక్షరవిజేత,సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక లోని గురువారం జెనివిస్ రెమెడీస్ జెనెరిక్ మెడికల్ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్ స్థానిక శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నిర్వాహకులు, నేతలు పాల్గొన్నారు

# గిరిజన గురుకుల విద్యార్థికి పసిడి పతకం

(రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ ఖోఖో లో తగ్గేదేలే అన్నా....!!! ఇచ్చోడ బాయ్స్)






**అక్షర విజేత అదిలాబాద్ :** అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అండర్ 19 విభాగంలో 5 నుండి 7 డిసెంబర్ వరకు సికింద్రాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ ఖోఖో పోటీల్లో లో వారి అత్యున్నత ప్రతిభ ప్రదర్శించి వారి సత్తా చూపించి ఖోఖో టీం మొదటి స్థానాన్ని పొందింది. ఇందులో ప్రథమ ప్రతిభ కనబరిచిన బైపిసి ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న రాథోడ్ విజేష్ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ ఖోఖో పోటీల లో బంగారు పతకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కిషన్ చౌహన్, వైస్ ప్రిన్సిపల్ భోజన్న, ఉపాధ్యాయులు వైద్యనాథ్, వెంకట్ నరసయ్య, శివప్రసాద్, పి ఈ టి, పిడి సాయిలు,ప్రదీప్, సత్యం మరియు బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు అభినందించారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండల గుడెబల్లూరు గ్రామ శివారులోని మారుతి నగర్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా బాబు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో సుమారు 1,50,000, రెండు తులాల బంగారం ఆస్తి నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు. బాబు కుటుంబ సభ్యులు పాఠశాలకు పిల్లలను వెళ్లిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం జరిగింది. స్థానికులు అప్రమత్తమై విద్యుత్ సరఫరా నిలిపివేసి మంటలను అదుపులోకి తెచ్చారు. సర్వం కోల్పోయిన బాధితుడు బాబు ప్రభుత్వాన్ని ఆదుకోవాలని వారు కోరారు

# గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తా

మేనూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి ప్రదీప్ కుమార్ దేశ్ పాండే



**అక్షర విజేత బిచ్కుంద :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో మేనూర్ అభ్యర్థి ప్రదీప్ కుమార్ దేశ్ పాండే బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాల కిందట మా కుటుంబం నుండి సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. గ్రామంలో వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సౌకర్యం, రోడ్డులు మరమ్మత్తులు చేయించామన్నారు. ఆ తరువాత ఇప్పుడు అవకాశం వచ్చిందని, ఇప్పుడు తనను గెలిపిస్తే అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ప్రజల మధ్య నిరంతరం గ్రామంలో అందుబాటులో ఉంటూ గ్రామంలోని సమస్యలని తెలుసుకొని పరిష్కరిస్తానన్నారు. గ్రామ సమస్యలు, గ్రామ ప్రజలు, తమకు పరమావధిగా ఎప్పుడు ప్రజా సమస్యల కోసం పోరాడుతున్న తనను సర్పంచ్ గా అవకాశం ఇస్తే అన్ని రంగాలలో గ్రామ అభివృద్ధి సాధించేలా కృషి చేస్తానన్నారు. జరిగే స్థానిక ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఓల్డ్ బోయిన్‌పల్లిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్‌పల్లి 119వ డివిజన్ ఫ్రెండ్స్ కాలనీలో బోయిన్‌పల్లి పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నరసింహ యాదవ్ చర్చిలో కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రిస్మస్ సందర్భంగా డివిజన్‌కు చెందిన 60 మంది పాస్టర్లు, పాస్టర్ అమ్మలకు ఆయన సొంత ఖర్చులతో నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం సుమారు 150 మందికి ప్రత్యేక విందు భోజన ఏర్పాట్లు చేసి, వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బిషప్ డాక్టర్ జాన్ విక్టర్ శీలం, చైర్మన్ సుధాకర్ దయాది, వర్కింగ్ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్ అందే, వైస్ ప్రెసిడెంట్ శ్యామ్ కుమార్, జనరల్ సెక్రటరీ వసంత్ కుమార్, జాయింట్ సెక్రటరీ కవిత, బీ. శాంసన్, కోశాధికారి దాస్, వి. జయరాజ్, సీనియర్ జర్నలిస్ట్ పెంటయ్య, కాలనీ ప్రతినిధులు రాములు, కృష్ణ, చందర్ గౌడ్, బుర్ర యాదగిరి, శ్యామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బంగారి మైసమ్మ అమ్మవారి వార్షికోత్సవం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్‌పల్లి 119వ డివిజన్‌లోని అస్మత్‌పేట్ మట్టి వడ్డెర బస్తీలో బంగారి మైసమ్మ అమ్మవారి మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్ భాయ్, సెక్రటరీ హరినాథ్, బుర్ర యాదగిరి, కుమ్మరి బాలరాజ్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు మట్టి శ్రీనివాస్, మల్లేష్, గోపాల్, కుమార్, నాగేష్, మురళి, ఎం. కుమార్ పాల్గొన్నారు. బస్తీ వాసులు భారీగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

# కొడచీర గ్రామంలో జోరుగా కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తా



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని కొడచీర గ్రామ కాంగ్రెస్ అభ్యర్థి గైచోడె సాయవ్వ పీరాజి జోరుగా ప్రచారం నిర్వహించారు. అధికార కాంగ్రెస్ పార్టీకి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతామన్నారు. ఎప్పటికి గ్రామంలో అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు. జుక్కల్ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు ఆధ్వర్యంలో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పర్సు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు హన్మంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరి పవిత్ర అబ్రహంకే మాలల మద్దతు

ఉప్పరి పవిత్ర అబ్రహం భారీ

మెజార్టీతో గెలవడం ఖాయం

కండ్లపల్లి గ్రామస్తులందరూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఉప్పరి పవిత్ర అబ్రహంను

ఆశీర్వదించాలి

మాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా పూడూర్ మండల పరిధిలోని కండ్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉప్పరి పవిత్ర అబ్రహం భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని మాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ అన్నారు. గురువారం మాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, మాలల మద్దతు ఉప్పరి పవిత్ర అబ్రహం కే ఉంటుందని అన్నారు. కండ్లపల్లి గ్రామంలోని మాలలందరూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఉప్పరి పవిత్ర అబ్రహంను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఉప్పరి పవిత్ర అబ్రహం కండ్లపల్లి గ్రామ సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెద్దలతో కలిసి గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని అన్నారు. గ్రామ ప్రజలందరూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఉప్పరి పవిత్ర అబ్రహంను ఆశీర్వదించాలని అన్నారు.

# నందమూరి బాలకృష్ణకు బహుమానంగా స్వయంకృత పంచలోహ త్రిశూలం





**అక్షరవిజేత,రాయికల్:** సూక్ష్మ కళాకారుడు, స్వర్ణకారుడు ఇల్లందుల నాగేందర్ తన అభిమాన నటుడు నందమూరి బాలకృష్ణకు ప్రత్యేక బహుమానంగా స్వయంగా తయారు చేసిన పంచలోహ త్రిశూలాన్ని అందించేందుకు సిద్ధమయ్యారు. రేపు విడుదల కాబోతున్న అఖండ 2 చిత్రం సందర్భంగా ఈ త్రిశూలానికి గురువారం శ్రీ చెన్నకేశవనాథ ఆలయంలో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మచ్చ శ్రీధర్, మాజీ మునిసిపల్ కో%-%ఆప్షన్ సభ్యుడు పిప్పోజి మహేందర్ బాబు, బూర్ల గంగన్న, బత్తినీ నిరంజన్, ఆలయ అర్చకులు సతీష్ శర్మతో పాటు కళాకారుడు ఇల్లందుల నాగేందర్ పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా స్వతంత్ర అభ్యర్థి దివ్య రాణి నరసింహ

దన్నారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కి కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి మంద దివ్య రాణి నరసింహ



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం దన్నారం గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని దన్నారం గ్రామపంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి దివ్య రాణి నరసింహ ,మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తానని ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ. కాలువలు, తాగునీటి సౌకర్యం. సిసి రోడ్లు. ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. దన్నారం గ్రామపంచాయతీ ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని గ్రామ అభివృద్ధి మరింతగా జరుగుతుందని అధిక నిధులు తీసుకొచ్చే గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి నా వంతు కృషి చేస్తానని మంద దీప నరసింహ అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నానని మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి ఆశీర్వదించి గెలిపించాలని మంద దీపా నరసింహ కోరారు.

# జగిత్యాల అభివృద్ధికి కేంద్ర-రాష్ట్ర సమన్వయం కీలకం

జగిత్యాలఎమ్మెల్యే డా :సంజయ్ కుమార్





**అక్షరవిజేత,రాయికల్:** జగిత్యాల నియోజకవర్గ పరిధిలో జాతీయ రహదారుల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ, ఎన్ హెచ్ -563 అంబారిపేట్ వద్ద ఫ్లైఓవర్%-%అండర్‌పాస్, ఎన్ హెచ్ -63 అనంతారం వద్ద హై లెవెల్ బ్రిడ్జ్, ఎన్ హెచ్ -61 చల్‌గల్ సింగరావుపేట%-%ఇటిక్యాల వద్ద బ్రిడ్జ్‌లు,బోర్నపల్లి%-%జగన్నాద్‌పూర్ హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణంపై ప్రతిపాదనలు గతంలో జరిగిన దిశా సమావేశంలో నిజామాబాద్ ఎం.పీ. ధర్మపురి అరవింద్‌కు ధర్మపురిఎమ్మెల్యే సంజయ్ కుమార్ వినతిపత్రంగా అందజేశారు.బోర్నపల్లి%-%జగన్నాద్‌పూర్ వంతెనకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆర్టికల్ 275 క్రింద కేంద్రానికి ప్రతిపాదనలు పంపిన విషయం ఎమ్మెల్యే తెలియజేశారు. దీనిపై స్పందించిన ఎం.పీ. ధర్మపురి అరవింద్ కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని, గిరిజన వ్యవహారాల మంత్రి దుర్గాదాస్‌ను కలసి అవసరమైన నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సందర్భంగా నిజామాబాద్ఎం.పీ. ధర్మపురి అరవింద్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు.

# 2వ రోజు బాలోత్సవంలో సాంస్కృతిక ప్రదర్శన హోరు "ఆకట్టుకున్న పిల్లల జానపద నృత్యాల జోరు"









**అక్షర విజేత ఖమ్మం:–** ఖమ్మంరెండవ రోజు జరిగిన బాలోత్సవం కార్యక్రమంలో పిల్లల జానపద నృత్యాల జోరుతో ఆకట్టుకున్నారు. 30 స్కూల్స్ నుండి విద్యార్థులు రకరకాల వేషధారులై అత్యంత హుషారుగా డ్యాన్స్ లు వేస్తు సందడి చేసారు. ఉదయం 9 గంటల నుండి చిన్నారులు బాలోత్సవంలో జరిగే జానపద నృత్యాలు, వేస్టు ఫ్రమ్ బెస్ట్, స్పెల్ బి, కథల పోటీలు మరియు ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటేషన్స్ లో తమ తమ ప్రతిభను కనపరచారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బాలోత్సవం కన్వీనర్ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ డిసెంబర్ 12 శుక్రవారం మధ్యాహ్నం బహుమతి ప్రదానం జరుగుతుంది అన్ని స్కూల్స్ విద్యార్థులు ఈ రెండు రోజుల కార్యక్రమాలు జయప్రదం చేసినట్లు ముగింపు సభను కూడ జయప్రదం చేయాలని కోరారు.. విజేతలతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ ఇవ్వబడుంతుదని తెలియ చేసారు. ఈ రెండు రోజుల కార్యక్రమంలో ఆయా రంగాలకు చెందిన నిపుణులు జడ్జిలుగా వ్యవహరించారు.కె హిమబిందు కూచిపూడి వెంకటేష్, శ్రీదేవి, డాక్టర్ ప్రశాంతి, రౌతు రవి,లలిత, జయశ్రీ, కాంపాటి బాలు, లారెన్స్, భరత్, జక్కంపూడి స్వర్ణ, సమత, రాజ్యలక్ష్మి, శివన్నారాయణ, కె కవితా రాణి, స్వప్న,బండారు రమేష్,బి రవి, సీత,బిజ్జమయ్య మరియు గాయత్రి తదితరులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. బాలోత్సవ నిర్వహాక కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న పోతున్న కాంగ్రెస్, రెండవ వార్డు అభ్యర్థి,గద్దగూటి పద్మ మహేందర్






రెండో వార్డు సభ్యుడి గా గెలిపిస్తే వార్డు అభివృద్ధి చేసి చూపిస్తా

రెండో వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తా

2వ వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన

రెండవ వార్డు అభ్యర్థి గదగుటి పద్మ మహేందర్ ముదిరాజ్

**అక్షర విజేత మహేశ్వరం :** రెండో వార్డు సభ్యుడి గా గెలిపిస్తే వార్డు అభివృద్ధి చేసి చూపిస్తానని రెండవ వార్డు అభ్యర్థి గదగుటి పద్మ మహేందర్ ముదిరాజ్ అన్నారు.మహేశ్వరం గ్రామ పంచాయతీలోని రెండవ వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మహేశ్వరం గ్రామపంచాయతీ రెండో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గద్దకూటి మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా గదగుటి పద్మ మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తానని ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ, కాలువలు, తాగునీటి సౌకర్యం, సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఆదర్శవంతమైన వార్డును తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని గ్రామ అభివృద్ధి మరింతగా జరుగుతుందని అధిక నిధులు తీసుకొచ్చే రెండవ వార్డు అభివృద్ధి బాటలో నడిపించడానికి నా వంతు కృషి చేస్తానని మహేందర్ అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నానని మీ అమూల్యమైన ఓటు గ్యాస్ పొయ్యి పై వేసి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.



# గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు ఊరేగింపులు టపాకాయలు కాల్చడం లాంటి చర్యలకు అనుమతి లేదు

గెలిచిన అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి కి లోబడి ఉండాలి

నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పీ హెచ్చరిక

విజయోత్సవ ర్యాలీలు ఊరేగింపులు కొరకు సంబంధిత అధికారులు నిర్దేశించిన తేదీల్లో మాత్రమే జరుపుకోవాలి

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–** జిల్లాలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుందని ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ నితికాపంత్ తెలిపారు ఈ సందర్భంగా ఎస్పీ నితిక పంత్ మాట్లాడుతూ లెక్కింపు కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు మరియు ఎలాంటి అసాంఘిక చర్యలు చోటుచేసుకోకుండా చూసేందుకు మొత్తం 750 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది విధుల్లో ఉన్నారని పేర్కొన్నారు లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో భద్రత కోసం ప్రత్యేక బందోబస్తు క్యూ.ఆర్.టి టీంలు స్ట్రైకింగ్ ఫోర్సులు సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఎస్పీ ప్రజలకు అభ్యర్థులకు గెలిచిన వారిని ఉద్దేశించి ముఖ్య సూచనలు జారీ చేశారు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పనిసరిగా పాటించాలి ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు బైక్ ర్యాలీలు డీజేలు టపాకాయలు కాల్చటం ఊరేగింపులకు ఎలాంటి అనుమతి లేదు శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు పూర్తిగా నిషేధం జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని గొడవలు అల్లర్లు సృష్టించే వారిని నిబంధనలకు విరుద్ధంగా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించే వారిపై రిమాండ్ లోకి తీసుకోవలసి ఉంటుందని తెలిపారు ర్యాలీలు లేదా ఊరేగింపులు నిర్వహించుట కొరకు సంబంధిత అధికారుల ఉత్తర్వుల మేరకు వారు నిర్దేశించిన తేదీల్లో మాత్రమే జరుపుకోవాలి ఎవరైనా నియమావళిని ఉల్లంఘిస్తే లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అలాగే ప్రజలందరూ శాంతి సామరస్య వాతావరణాన్ని కాపాడాలని ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరించాలని ఎస్పీ నితిక పంత్ విజ్ఞప్తి చేశారు

# పాపన్నపేట సర్పంచ్ గా లింగంపేట పావని నరేందర్ గౌడ్

745 ఓట్ల మెజార్టీతో విజయం



**అక్షరవిజేత,పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేట గ్రామపంచాయతీ సర్పంచ్ గా లింగంపేట పావని నరేందర్ గౌడ్ 745 ఓట్ల భారీ మెజార్టీతో విజయ దుందుభి మ్రోగించారు. తన సమీప ప్రత్యర్థి ఆకుల మంజులపై భారీ మెజార్టీతో గెలుపొందారు. మొత్తం 14 వార్డు మెంబర్లలో పావని నరేందర్ గౌడ్ ప్యానెల్ 9 వార్డు మెంబర్లతో పాటు ఉపసర్పంచ్ ను సైతం తన వర్గానికి కైవసం చేసుకున్నారు. ఆకుల మంజుల శ్రీనివాస్ ప్యానెల్ ఐదు వార్డు మెంబర్లను గెలుచుకున్నారు. పాపన్నపేట గ్రామపంచాయతీలో 3716 ఓట్లు పోల్ కాగా 2978 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పాపన్నపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ గా లింగంపేట పావణి నరేందర్ గౌడ్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించి,ఎన్నికల ధ్రువపత్రాన్ని అందజేశారు. పావణి నరేందర్ గౌడ్ ఎన్నిక పట్ల మద్దతుదారులు హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచాలు టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. పాపన్నపేట సర్పంచ్ గా ఎన్నుకున్న ఓటరు మహాశయులకు పావణి నరేందర్ గౌడ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పాపన్నపేట అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహాయసహకారాలతో పాపన్నపేటను అన్నిరంగాలలో అభివృద్ధి చేసి జిల్లా,రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దుతానన్నారు.

# వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా పుట్లగారి చందు

స్టూల్ గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి కాంగ్రెస్ అభ్యర్థి




**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం గ్రామ పంచాయతీ 14 వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మహేశ్వరం గ్రామపంచాయతీ 14 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్ల గారు చందు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ. కాలువలు, తాగునీటి సౌకర్యం. సిసి రోడ్లు. అండర్ డ్రైనేజీ . ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఆదర్శవంతమైన వార్డును తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని గ్రామ అభివృద్ధి, అధిక నిధులు తీసుకొచ్చే 14 వార్డు అభివృద్ధి బాటలో నడిపించడానికి నా వంతు కృషి చేస్తానని పుట్లగారి చందు, అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నానని మీ అమూల్యమైన ఓటు స్టూల్ గుర్తు పై వేసి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గంటి ఆకాష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పాపన్నపేట మండలంలో ఎన్నికైన సర్పంచ్‌లు

**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలంలో ఎన్నికైన సర్పంచ్ ల వివరాలు ఇలా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ నుండి పాపన్నపేట సర్పంచ్ లింగంపేట పావని (747) ఓట్ల మెజార్టీతో ,దౌలాపూర్ సర్పంచ్ గా రేషబోయిన అంజయ్య (9), ముద్దాపూర్ నుండి పిట్ల నాగరాజు(15),ఆరెపల్లి నుండి రజిత(45), ఎనికెవల్లి నుండి యాదగిరి (13), సీతానగర్ నుండి పావగారి రేణమ్మ (47), చీకోడ్ నుండి బెస్త బాలయ్య (126), కొత్తలింగాయవల్లి నుండి బంజ శ్రీశైలం(232), అర్కెల నుండి బేగరి శ్రీను (131), కుర్తివాడ నుండి చెట్టు క్రింది శ్రీధర్(421), ధాక్యా తండా నుండి గుగులోత్ స్వప్న(86), అబ్లాపూర్ నుండి నీరుడి వెంకటేశం(348), ఎల్లాపూర్ నుండి పుట్టి శేఖర్(60), గాంధారిపల్లి నుండి పాశం సిద్ధిరాంరెడ్డి (89), నర్సింగరావుపల్లి నుండి శంకర్ నాయక్ (37), నాగ్సాన్పల్లి నుండి దండెం సుశీల(77), పాతలింగాయపల్లి నుండి నిమ్మలగారి సిద్ధప్ప(142), జయపురం నుండి మేడిడ అనసూజ (20), శేరిపల్లి నుండి గుండుకాడి అనిత (167), రాజ్యాతండా లునావల్ గణేష్ నాయక్(7),లక్ష్మీనగర్ నుండి బుజ్జిబాయి (167), పొడిచన్ పల్లి నుండి వెంకటయ్య (343) ఎన్నికయ్యారు. టిఆర్ఎస్ పార్టీ నుండి గాజుల గూడెం సాతెల్లి మానెమ్మ 195, శానాయిపల్లి నుండి సాయాన్నోళ్ల మంగమ్మ 18, తమ్మాయిపల్లి నుండి ధారావత్ సక్రు 36, కొంపల్లి నుండి జూకంటి పాపయ్య 171, అన్నారము నుండి గంబరాణి 200, మిన్పురు ఆగం సృజన 72, రామతీర్థం నుండి కయ్యం సాయి రెడ్డి, నార్సింగ్ నుండి ధారబోయిన మల్లేశం, బాచారం నుండి సుంగ పవిత్ర, చిత్రియాల నుండి బైరి సురేష్, కోడుపాక నుండి గౌరీ రాజు వంకజ కాశీనాథ్ రావు లు ఎన్నికయ్యారు.

# సిద్దులూరు గ్రామం అభివృద్ధే లక్ష్యం

ఉంగరం గుర్తుకు వేసి ఆశీర్వదించండి

పదవి కాంక్షతో రావట్లేదు ఊరి అభివృద్ధి కోసం వస్తున్నా

అధికారం చలాయించడానికి రావడం లేదు

మీ ఆత్మీయత అనురాగాలు పొందడానికి వస్తున్నా

సిద్దులూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎర్ర అశోక్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** సిద్దులూరు గ్రామం అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి ఎర్ర అశోక్ అన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆయన వేడుకున్నారు. గురువారం వికారాబాద్ మండల పరిధిలోగల సిద్దులూరు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. నేను పదవి కోసం రావడం లేదని మన ఊరి ప్రగతి కోసం వస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.మీ ఆత్మీయత అనురాగాలు పొందడానికి వస్తున్నానని ఆయన చెప్పారు. నన్ను గెలిపిస్తే సర్పంచును అవుతానని ఆయన వెల్లడించారు. కానీ ఎల్లప్పుడూ మీ మనిషిగానే మసులుకుంటానని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని గ్రామాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసేందుకు రాత్రింబగళ్లు కష్టపడతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చాకలి గల్లి నుండి పాఠశాల వరకు ఫార్మేషన్ రోడ్డును వేయిస్తామని అన్నారు. గ్రామంలో అండర్ డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణ పనులను చేపడుతామని అన్నారు. గ్రామంలో అంగన్వాడి బిల్డింగ్ ను నిర్మిస్తామని, కేటగిరీల వారిగా కమ్యూనిటీ హాల్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. గ్రామంలో వీధి దీపాలను ఏర్పాటు చేస్తామని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. గ్రామంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారం కోసం మూడు బోర్లను వేయిస్తామని అన్నారు. మజీద్ నుండి కౌకుంట్ల వెళ్లేదారిలో కల్వర్టును నిర్మించి ప్రజలకు ఇబ్బందులను తొలగిస్తామని అన్నారు.

## గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు మెంబర్ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారుల విజయం

ప్రజల విశ్వాసానికి నిదర్శనం.. మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడ మహేష్ కురుమ మాట్లాడుతూ

మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ..



**అక్షర విజేత, మేడ్చల్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడ మహేష్ కురుమ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల%-%2025 తొలి విడతలో కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘనవిజయం సాధించడంపై మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అనుబంధ అభ్యర్థులే గెలవడం,కాంగ్రెస్ ప్రభుత్వ విశ్వాసానికి నిదర్శనమని మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ పేర్కొంటూ ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ ఫలితాలు,ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించినట్లు మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలిపారు.నిరంతరంమంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేసిన విధానమే ఈ విజయానికి ప్రధాన కారణమని ఆయన తెలుపుతూ గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో ప్రజలను నేరుగా కలిసే పద్ధతి కాంగ్రెస్‌కు మరింత అనుకూలంగా మారిందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ఇందిరమ్మ ప్రజాపాలన సంక్షేమం%-%అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని,ప్రజా పాలన పట్ల ప్రజల సంతృప్తి పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా ప్రతిఫలించిందని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ అన్నారు.

## కొత్తపల్లి సర్పంచ్ గా కుమ్మరి పద్మ జగన్నాథం (బిఆర్ఎస్) ఘనవిజయం

219 ఓట్ల మెజార్టీతో గెలుపు





**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుమ్మరి పద్మ జగన్నాథం భారీ మెజార్టీతో విజయ దుందుభి మ్రోగించారు. 219 ఓట్ల భారీ మెజార్టీతో గణవిజయం సాధించారు. కొత్తపల్లి గ్రామంలో పోటాపోటిగా ఎన్నికల పోరు జరిగింది. ప్రస్తుతం గెలుపొందిన పద్మ భర్త జగన్ గతంలో కొత్తపల్లి సర్పంచ్ గా వ్యవహరించి, పాపన్నపేట మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా పని చేశారు. తిరిగి కొత్తపల్లి ప్రజలు వారి కుటుంబానికే రెండవసారి సర్పంచ్ పదవిని పట్టం కట్టారు. కొత్తపల్లి సర్పంచ్ గా భారీ మెజార్టీతో విజయం సాధించి పెట్టిన ఓటర్ మహాశయులందరికీ కుమ్మరి పద్మ జగన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో కొత్తపల్లి గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశానని జగన్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కుమ్మరి పద్మ జగన్ మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు తమ శాయ శక్తుల కృషిచేస్తానని తెలిపారు. తాను గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకే ప్రజల ముందుకు వచ్చానని తన సత్తా ఏమిటో చూపిస్థానని అన్నారు. జిల్లాలోనే కొత్తపల్లిని అభివృద్ధి పథంలో ఆదర్శ గ్రామంగా తీర్తిద్దిద్దెందుకు కృషి చేస్తానని పద్మ పేర్కొన్నారు.

## జనవరి నుంచి బీఎండబ్ల్యూ కార్ల ధరలు పిరం మూడు శాతం వరకూ



ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్ బెంజ్ కార్ల తయారీ సంస్థ బాటలోనే బీఎండబ్ల్యూ ఇండియా పయనించనున్నది. జనవరి ఒకటో తేదీ నుంచి తన కార్ల ధరలు మూడు శాతం పెంచనున్నట్లు బీఎండబ్ల్యూ ఇండియా శుక్రవారం తెలిపింది. కార్ల మోడల్ వారీగా ధర పెరుగుతుందని పేర్కొంది. సాధారణంగా బీఎండబ్ల్యూ ఇండియా ఏటా రెండుసార్లు కార్ల ధరలు పెంచుతుంది. ఇన్ పుట్ కాస్ట్ పెరిగిపోవడంతో కార్ల తయారీ సంస్థలు కార్ల ధరలు పెంచుతాయి. ఇన్‌పుట్ కాస్ట్‌లో మెటీరియల్ కాస్ట్ ప్రధానంగా ఉంటుంది. దేశీయంగా తయారు చేస్తున్న బీఎండబ్ల్యూ 2 సిరీస్ గ్రాన్ కూపే, బీఎండబ్ల్యూ 3 సిరీస్ లాంగ్ వీల్ బేస్, బీఎండబ్ల్యూ 5 సిరీస్ లాంగ్ వీల్ బేస్, బీఎండబ్ల్యూ 7 సిరీస్ లాంగ్ వీల్ బేస్, బీఎండబ్ల్యూ ఎక్స్1, బీఎండబ్ల్యూ ఎక్స్3, బీఎండబ్ల్యూ ఎక్స్5, బీఎండబ్ల్యూ ఎక్స్ 7, బీఎండబ్ల్యూ ఎం340ఐ కార్లతోపాటు కంప్లీట్లీ బిల్ట్ అప్ యూనిట్లు (సీబీయూ)గా తీసుకొస్తున్న .

# కొంపముంచిన ఓలా ఎలక్ట్రిక్ ఆ నిర్ణయంతో అందరికీ షాక్




ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల మార్కెట్ లో ఓలా సంస్థకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ కంపెనీ విడుదల చేసిన ఈవీల విక్రయాలు పెద్ద ఎత్తున జరిగాయి. స్టైలిష్ లుక్, బెస్ట్ ఫీచర్లు, అనేక ప్రత్యేకతలలో ఓలా వాహనాలు మార్కెట్ లో అడుగుపెట్టాయి. వాటికి ప్రజల నుంచి విపరీతమైన ఆదరణ లభించింది. దీంతో ఆ మార్కెట్ లో దాదాపు 20 శాతం స్థానాన్ని ఓలా ఆక్రమించింది. ఎంత వేగంగా ఎదిగిందో అంతే స్థాయిలో ఓలా విమర్శలు ఎదుర్కొంది. ముఖ్యంగా ఈ కంపెనీ ఈవీ బైక్ లు సర్వీస్ విషయంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. వాటి పనితీరు బ్గాగాలేదంటూ కస్టమర్లు సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కంపెనీ షేర్లు కూడా పడిపోయాయి. ఈ నేపథ్యంలో ఓలా తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 500 మందికి తొలగించేందుకు నిర్ణయ తీసుకుంది. భవిష్ అగర్వాల్ యాజమాన్యంలో నడుస్తున్న ఓలా ఎలక్ట్రిక్ ప్రస్తుతం ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. ఇప్పటికే సర్వీస్ విషయంలో భారీ ఎత్తున విమర్శలు వస్తున్న సమయంలో కొత్తగా తన ఉద్యోగులను తొలగించాలనే నిర్ణయంతో మరో షాక్ ఇచ్చింది. కంపెనీ తన పునర్ వ్యవస్థీకరణలో భాగంగా వివిధ విభాగాల్లో వేర్వేరు స్థాయిలో ఉన్న ఉద్యోగులకు లేఆఫ్ ప్రకటించనుంది. ఓలా కంపెనీలో ఉద్యోగుల తొలగింపు జూలై నుంచే కొనసాగుతోందని తెలుస్తోంది. ఈ నెలాఖరు నాటికి ఈ ప్రక్రియ పూర్తికానుంది. అనంతరం ఉన్న ఉద్యోగులను ఉపయోగించుకుని తద్వారా మార్జిన్లు, లాభాలను పెంచుకోవాలని కంపెనీ భావిస్తోందని సమాచారం. ఈ కంపెనీ ఈ ఏడాది మార్చి నాటికి 4011 మంది ఆన్ రోల్ ఉద్యోగులను కలిగి ఉంది. ఓలా ఎలక్ట్రిక్ కంపెనీలో జరుగుతున్న మార్పులు కొత్తమే కాదు. గతంలో ఇలా ఉద్యోగులు తొలగించిన సందర్భాలు కూడా ఉన్నాయి. మారుతున్న వ్యాపార వ్యూహాలకు అనుగుణంగా గతంలోనూ ఇదే తరహా లేఆఫ్ ప్రక్రియను ప్రారంభించింది. తన ఎలక్ట్రిక్ వ్యాపారం కోసం కార్లు, క్లౌడ్ కిచెన్, కిరాణా డెలివరీ అనే మూడు వ్యాపారాలను మూసివేసింది. దీనివల్ల దాదాపు వెయ్యి మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారు. ఓలా కంపెనీని ప్రస్తుతం అనేక వివాదాలు చుట్టుముట్టాయి. సంస్థ కార్యకలాపాలు, సేవల విషయంలో వినియోగదారుల నుంచి పలు ఫిర్యాదులు వస్తున్నాయి. వినియోగదారుల హక్కుల ఉల్లంఘణ, తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేశారంటూ ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ విషయంలో సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ షోకాజ్ నోటీసులు ఇచ్చింది. దీనిపై కంపెనీ స్పందించి దాదాపు 99 శాతం ఫిర్యాదులను పరిష్కరించినట్లు వివరణ ఇచ్చింది. అలాగే ఓలా వ్యవస్థాపకుడు భవీష్ అగర్వాల్, కమెడియల్ కునాల్ క్రమా మధ్య సోషల్ మీడియాలో వివాదం కూడా జరిగింది. అయితే ఎన్ఎస్ఈలో ఓలా ఎలక్ట్రిక్ షేరు విలువ స్వల్పంగా లాభపడి రూ.68 వద్ద కొనసాగుతోంది. ఇదే ఈ కంపెనీకి కొంచెం ఊరట నిచ్చే అంశం.

## కొత్త టెన్నిస్ స్కూటర్ మార్కెట్‌ను ఆడేసుకుంటుందా

# ఇటాలియన్ బ్రాండ్ ప్రత్యేకతలు ఇవే

ద్విచక్ర వాహనాలకు మన దేశం అతి పెద్ద మార్కెట్ గా మారుతోంది. జనాభాతో పాటు ఆదాయాలు కూడా పెరుగుతుండడంతో కొనుగోలు శక్తి బాగుంది. ఇదే సమయంలో కనీస అవసరంగా మారిన ద్విచక్ర వాహనాలను ప్రతి ఒక్కరూ కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల హవా నడుస్తోంది. మన దేశంలోనూ కూడా వాటికే ప్రాధాన్యం పెరుగుతోంది. ప్రపంచంలోని దిగ్గజ కంపెనీలన్నీ ఎలక్ట్రిక్ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. దీంతో రోజుకో మోడల్ మార్కెట్ లోకి విడుదలవుతోంది. ఈ జాబితాలోకి ప్రముఖ ఇటాలియన్ బ్రాండ్ వెలోసిఫెరో చేరింది. ఈ కంపెనీ తయారు చేసిన వీఎల్ఎఫ్ టెన్నిస్ 1500 డబ్ల్యూ మన దేశంతో విడుదలైంది. ఈ స్కూటర్ ధర, ప్రత్యేకతలు ఇలా ఉన్నాయి. భారతదేశంలోని ఆటో మార్కెట్ లోకి ప్రవేశిస్తున్నామని ఈ ఏడాది ప్రారంభంలో ఇటాలియన్ ఎలక్ట్రిక్ టూ వీలర్ బ్రాండ్ వెలోసిఫెరో (వీఎల్ఎఫ్) ప్రకటించింది. దానికి అనుగుణంగానే వీఎల్ఎఫ్ టెన్నిస్ 1500 డబ్ల్యూ ఎలక్ట్రిక్ స్కూటర్ ను విడుదల చేసింది. దీని ధర రూ.1.29 లక్షలు (ఎక్స్ ఫోరూమ్) గా నిర్ధారించింది. మహారాష్ట్రలోని కోల్హాపూర్ లో ఉన్న ప్లాంట్ లో ఈ స్కూటర్ ను తయారు చేస్తున్నారు. కేఏడబ్ల్యూ వెలోస్ మోటార్స్ ప్రైవేటు లిమిటెడ్ తో ఈ సంస్థకు భాగస్వామ్యం ఉంది. టెన్నిస్ 1500 డబ్ల్యూ ఎలక్ట్రిక్ మోటారు నుంచి 157 గరిష్ఠ టార్క్ విడుదల అవుతుంది. దీనిలో 2.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఏర్పాటు చేశారు. దీన్ని ఒక్కసారి పూర్తిగా చార్జింగ్ చేస్తే దాదాపు 130 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. గంటకు గరిష్టంగా 65 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. 720 వ్యాట్ చార్జర్ ను ఉపయోగించి కేవలం మూడు గంటల్లోనే బ్యాటరీని వంద శాతం చార్జింగ్ చేసుకోవచ్చు. వీఎల్ఎఫ్ టెన్నిస్ స్కూటర్ ప్రత్యేకతల విషయానికి వస్తే ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుక వైపు మోనోషాక్ సెటప్ పై అధిక స్టీల్ ఫ్రేమ్ ను ఏర్పాటు చేశారు. ముందు, వెనుక రెండు చక్రాలకు డిస్క్ బ్రేకులు ఉన్నాయి. రెండు వైపులా 12 అంగుళాల రిమ్ములకు 110/80 సెక్షన్ టైర్లను వాడారు. ఈ స్కూటర్ బరువు కేవలం 88 కిలోలు మాత్రమే. సీటు ఎత్తు 780 ఎంఎం, గ్రౌండ్ క్లియరెన్స్ 140 ఎంఎంగా ఉన్నాయి. సీటు కింద కేవలం హాఫ్ ఫేస్ హెల్మెట్ ను ఉంచడానికి మాత్రమే చోటు ఉంటుంది. టెన్నిస్ స్కూటర్ లో ఎల్ఈడీ హెడ్ లైట్, ఎల్ఈడీ టైల్ లైట్, ఐదు అంగుళాల టీఎఫ్ టీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఎరుపు, తెలుపు, బూడిద రంగులలో అందుబాటులో ఉంటుంది. వీఎల్ఎఫ్ టెన్నిస్ స్కూటర్ ప్రపంచ వ్యాప్తంగా రెండు వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది. అయితే మన దేశంలో 1500 డబ్ల్యూ వేరియంట్ మాత్రమే దొరుకుతుంది. అంతర్జాతీయ మార్కెట్ లోకి 4000డబ్ల్యూ వేరియంట్ ను తీసుకువెళ్లారు. మన దేశంలో మార్కెట్ ను శాసిస్తున్న ఏథర్ 450 ఎక్స్, టీవీఎస్ ఐక్యూబ్, బజాజ్ చేతక్, వీడా వీ1 ఈవీలకు వీఎల్ఎఫ్ టెన్నిస్ గట్టి పోటీ ఇస్తుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.




# ఇది లేకపోతే రోజు గడవదు ఈ వ్యాపారంతో నష్టం అనేదే ఉండదు

ప్రస్తుతం వ్యవసాయంపై మక్కువ పెరుగుతోంది. ముఖ్యంగా యువత వినూత్న పద్ధతుల్లో వ్యవయాసం చేస్తూ భారీగా లాభాలు ఆర్జిస్తున్నారు. నిత్యం డిమాండ్ ఉండే అలాంటి ఒక బెస్ట్ బిజినెస్ ఐడియా గురించి ఈ రోజు తెలుసుకుందాం... ఏ వ్యాపారం చేయాలన్నా ముందుగా వచ్చే అనుమానం వ్యాపారం బాగా నడుస్తుందా లేదా అనే. అయితే ప్రతీరోజూ అవసరపడే వస్తువులను వ్యాపారంగా మార్చుకుంటే భారీగా లాభాలు పొందొచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అలాంటి వాటిలో కొత్తమీర ఒకటి. మార్కెట్లో ఎన్ని రకాల కూరగాయలు కొనుగోలు చేసినా చివరిలో కొత్తమీర లేనిది తిరిగిరాము. ఇలాంటి కొత్తమీరను పెంచడం ద్వారా ఊహకందని లాభాలను ఆర్జించవచ్చని చెబుతుంటారు. కొత్తిమీర సాగుకు పెద్దగా స్థలం, పెట్టుబడి కూడా అవసరం లేదు. మార్కెట్లో నిత్యం డిమాండ్ ఉండే కొత్తిమీర సాగుతో చాలా మంది రైతులు లాభాలు ఆర్జిస్తున్నారు. ఇంతకీ కొత్తిమీర సాగు చేయడానికి ఎంత పెట్టుబి అవసరం ఉంటుంది.? లాభాలు ఎలా ఉంటాయి.? లాంటి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. ఎకరా స్థలంలో కొత్తమీర సాగు చేయడానికి కేవలం రూ. 15 నుంచి రూ. 20 వేలు మాత్రమే అవుతోంది. ఒక ఎకరాలో పండిన కొత్తమీరను విక్రయించడం ద్వారా సుమారు రూ. 50 నుంచి రూ. 60 వేల వరకు లాభాలు ఆర్జించవచ్చు. ఈ లెక్క చూసుకుంటే ఎకరానికి సుమారు రూ. 35 వేల నుంచి రూ. 40 వేల వరకు లాభం పొందొచ్చన్నమాట. ఇక కొత్తమీర సాగును అక్టోబర్ నెలలో ప్రారంభిస్తే మంచిదని నిపుణులు చెబుతుంటారు. ఎకరంన్నర పొలంలో 15 నుంచి 20 కిలోల విత్తనాలను వసుకోవచ్చు. ఇక నీరు కూడా తక్కువే అవసరపడుతుంది. డ్రిప్ ద్వారా నీటిని అందించాల్సి ఉంటుంది. సాధారణంగా కొత్తమీర పంట రెండున్నర నుంచి మూడు నెలల్లో చేతికి వస్తుంది. కానీ రైతులు దాని పచ్చి ఆకులను విత్తిన ఒక నెల తర్వాత విక్రయించడం ద్వారా ఆదాయాన్ని పొందొచ్చు. ఖాళీ స్థలం ఉండి మంచి నీటి సదుపాయం ఉంటే కొత్తమీర బెస్ట్ వ్యాపారంగా భావించాలి. కొత్తమీరను మార్కెట్లలో హోల్ సేల్‌లో విక్రయించుకోవడం వల్ల మంచి లాభాలు ఆర్జించవచ్చు. కొన్ని సందర్భాల్లో ఒక్క కొత్తమీర కట్ట రూ. 5 పలికిన సందర్భాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా సమ్మర్ నాటికి పంట చేతికొచ్చేలా ప్లాన్ చేసుకుంటే లక్షల ఆదాయాన్ని ఆర్జించవచ్చు.



# బంగారం ధర రూ.64 వేలకు పడిపోనుందా ధరలు ఎప్పుడు తగ్గుతాయి




గత మూడు నాలుగు రోజులుగా బంగారం ధరల్లో పెరుగుదల కనిపిస్తోంది. అప్పటి నుండి, బంగారం ఆస్తులలో పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారులు చాలా ప్రయోజనాలను పొందారు. అయితే ఇన్వెస్టర్ల బంపర్ ఎర్నింగ్స్ చూసి మీరు బంగారాన్ని ఇన్వెస్ట్ చేయాలని లేదా కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నట్లయితే, ఈ వార్త మీకు ఉపయోగపడుతుంది. రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ సొల్యూషన్స్ యూనిట్ అయిన నివేదిక ప్రకారం.. బంగారంపై పెట్టుబడి పెట్టే వ్యక్తులుముందుకు వెళ్లడం కష్టంమే. నివేదిక ప్రకారం, వచ్చే ఏడాది అంటే 2025లో బంగారం ధర భారీగా తగ్గే అవకాశం ఉందని తెలుస్తోంది. బంగారం ధర ప్రస్తుత స్థాయి కంటే 15 శాతం తగ్గవచ్చు. ఇదే జరిగితే వచ్చే ఏడాది దేశీయ మార్కెట్‌లో బంగారం ధర 10 గ్రాములకు రూ.64,000 స్థాయికి చేరవచ్చని నివేదిక పేర్కొంది. వచ్చే ఏడాది బంగారం తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది. అయితే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించినప్పటి నుంచి బంగారం ధర తగ్గుముఖం పట్టింది. దీని తర్వాత కూడా, వచ్చే ఏడాది బంగారం ధరలో పెద్ద హెచ్చుతగ్గులు ఉండవచ్చు. వడ్డీరేట్లలో కోత, అమెరికా ఆర్థిక వ్యవస్థలో మెరుగుదల, డాలర్ బలపడటం ఇందుకు ప్రధాన కారణాలు.

**ఏజెన్సీ అంచనాలు ఖచ్చితమైనవి...**

బంగారం ధరకు సంబంధించి అంచనాలు చాలా వరకు ఖచ్చితమైనవని గమనించాలి. %దీవీ×% 2024 సంవత్సరానికి బంగారం ధర ఔన్సుకు 2,375 వద్ద దాని మునుపటి అంచనాను కొనసాగించింది. సంవత్సరానికి బంగారం సగటు ధర ఔన్సుకు %వి%2,352 వద్ద ఉంది. అయితే, ట్రంప్ విజయం తర్వాత బంగారం ధరలో భారీ పతనం కనిపించింది. ఈ కాలంలో పెట్టుబడిదారులు బంగారం నుండి డబ్బును ఉపసంహరించుకున్నారు. ఇతర ఎంపికలలో పెట్టుబడి పెట్టారు. 2025 మొదటి త్రైమాసికంలో జనవరి మార్చి మధ్య బంగారం ధర డాలర్‌కు 2,200 నుండి 2,600 మధ్య ఉండవచ్చని అంచనా వేసింది. ప్రస్తుతం ప్రపంచ మార్కెట్‌లో బంగారం ధర ఔన్స్‌కు 2,600 డాలర్లుగా ఉంది. ప్రస్తుతం బంగారం దిగుమతిపై 6 శాతం సుంకం విధిస్తున్నారు. బీఎంఐ అంచనా ప్రకారం, గ్లోబల్ మార్కెట్‌లో బంగారం ధర %వి%2,200 కంటే తక్కువగా ఉంటే, అది ప్రస్తుత రేటు కంటే దాదాపు 15 శాతం తక్కువగా ఉంటుంది. ధరను పరిశీలిస్తే దేశీయ మార్కెట్‌లో దీని ధర రూ.64,200 వరకు రావచ్చని నివేదికల ద్వారా తెలుస్తోంది. బంగారం ధరకు సంబంధించి కామా జ్యువెలరీ ఎండి కొలిన్ షా మనీ9 లైవ్‌తో మాట్లాడుతూ.. ప్రపంచ, దేశీయ మార్కెట్లలో బంగారం ధరలో కరెక్షన్ కనిపించిందని చెప్పారు. గ్లోబల్ మార్కెట్లలో అత్యధికంగా ఉన్న బంగారం ధరలు 6 శాతానికి పైగా తగ్గాయని, దేశీయ మార్కెట్లలో 3.7 శాతానికి పైగా తగ్గాయని షా చెప్పారు. భారత్‌లో బంగారం కొనేందుకు ఇదో పెద్ద అవకాశం. ముఖ్యంగా భారతదేశంలో పెళ్లిళ్ల సీజన్ అయిన ప్రస్తుత కాలంలో దీన్ని కొనుగోలు చేయవచ్చని అన్నారు.

## ఈ లక్షణాలు మీలో కనిపిస్తున్నాయా..?

## అయితే మీకు కిడ్నీ వ్యాధి ఉన్నట్లే..!



మన శరీరంలో ఎప్పటికప్పుడు పేరుకుపోయే వ్యర్థాలను కిడ్నీలు బయటకు పంపిస్తాయి. ఇవి రక్తాన్ని శుద్ధి చేస్తాయి. శరీరంలోని వ్యర్థాలను మూత్రం రూపంలో బయటకు పంపిస్తాయి. అయితే కొన్ని కారణాల వల్ల కిడ్నీల పనితీరు మందగిస్తుంది. దీంతో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. దీని వల్ల ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయి. అలాగే కిడ్నీలు డ్యామేజ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. సాధారణంగా కిడ్నీలు డ్యామేజ్ అవడానికి ముందే మన శరీరం పలు లక్షణాలు, సంకేతాలను తెలియజేస్తుంది. కిడ్నీ వ్యాధి వచ్చిన వారిలో ఈ లక్షణాలు చాలా ముందుగానే కనిపిస్తాయి. కిడ్నీ డ్యామేజ్, కిడ్నీ వ్యాధి రెండింటిలోనూ లక్షణాలు దాదాపుగా ఒకేలా ఉంటాయి. ఈ క్రమంలోనే ఆ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే దాంతో కిడ్నీలు మరింత డ్యామేజ్ అవకుండా కాపాడుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

### నిద్రలేమి..

కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోతే శరీరంలో పేరుకుపోయే వ్యర్థాలు బయటకు వెళ్లవు. దీంతో విష పదార్థాలు శరీరంలోనే ఉండిపోతాయి. ఈ కారణంగా మనకు నిద్ర పట్టదు. ఎవరైనా నిద్రలేమి సమస్యను ఎదుర్కొంటుంటే ఎందుకైనా మంచిది కిడ్నీలను పరీక్ష చేయించుకోవాలి. సమస్య ఉంటే వైద్యున్ని కలసి చికిత్స తీసుకోవాలి. కిడ్నీలు బాగా పనిచేస్తే మన శరీరంలో విటమిన్ డి ని అవి ఎముకల కోసం వినియోగిస్తాయి. అలా పనిచేయకపోతే ఈపీవో అనే హార్మోన్ విడుదల అవుతుంది. దీంతో ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గుతుంది. వాటి ద్వారా రక్తం కూడా సరిగ్గా అందదు. ఈ క్రమంలో తలనొప్పి వస్తుంది. పనిచేసినా, చేయకపోయినా అలసటగా ఉంటుంది. ఈ లక్షణాలు ఉన్నా కిడ్నీ సమస్యగా అనుమానించాల్సిందే. కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోతే శరీరంలో వ్యర్థ ద్రవాలు అలాగే ఉండిపోతాయి. అవి చర్మం కిందకు చేరి దురదను కలిగిస్తాయి. దీంతోపాటు చర్మం పొడిగా కూడా మారుతుంది.

### నోటి దుర్వాసన..

కిడ్నీల పనితీరు మందగిస్తే నోరు దుర్వాసన వస్తుంది. నాలుక లోహపు రుచిలో ఉంటుంది. కిడ్నీలు బాగా పనిచేయకపోతే శ్వాస సరిగ్గా ఆడదు. ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉంటుంది. మడమలు, కాళ్లు, చేతుల్లో ద్రవాలు, నీరు బాగా పేరుకుపోయి అవి వాపులకు, నొప్పులకు లోనైతే కిడ్నీలు చెడిపోయాయని అర్థం చేసుకోవాలి. ఇలా లక్షణాలు ఉంటే డాక్టర్‌ను సంప్రదించాలి. కిడ్నీలు చెడిపోతే ఎప్పుడూ బ్యాక్ పెయిన్ వస్తుంటుంది. కిడ్నీలు ఉన్న స్థానంలో విపరీతమైన నొప్పి ఉంటుంది. వంగినా, కూర్చున్నా ఆ ప్రదేశంలో నొప్పిగా అనిపిస్తుంది. ఈ లక్షణాలు ఉన్నా కిడ్నీలు బాగా లేవని తెలుసుకోవాలి. కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోతే మూత్రం ద్వారా ప్రోటీన్ పోతుంది. ఇలా జరిగితే కళ్లు వాపులకు లోనై, ఉబ్బి కనిపిస్తాయి. ఇలాంటి లక్షణం ఉంటే కిడ్నీల ఆరోగ్యం దెబ్బతిన్నదని తెలుసుకోవాలి.

### హైబీపీ..

కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోతే కనిపించే మరో లక్షణం హై బీపీ. హై బీపీ సమస్య ఉన్నా దాన్ని కిడ్నీ వ్యాధిగా అనుమానించి టెస్ట్ చేయించుకోవాలి. కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోతే వచ్చే మూత్రం దుర్వాసనతో ఉంటుంది. దీనికి తోడు మూత్రం ఎక్కువగా వస్తుంది. రోజుకు 4 నుంచి 10 సార్లు మూత్ర విసర్జన చేయడం సహజమే. ఇంతకన్నా ఎక్కువ సార్లు మూత్ర విసర్జన చేస్తుంటే దాన్ని కిడ్నీ వ్యాధిగా అనుమానించాలి. ఈ విధంగా ఎవరికైనా పలు లక్షణాలు, సంకేతాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలి. సమస్య ఉంటే చికిత్స తీసుకోవాలి. దీంతో కిడ్నీలను రక్షించుకోవచ్చు.

## గంటకు రెండు నిమిషాలు..




ఈ రోజుల్లో చాలామంది బిజీ లైఫ్ స్టైల్ ను లీడ్ చేస్తూ ఆఫీస్‌లో రోజుకు 8 నుంచి 10 గంటలు కూర్చొనే పనిచేస్తున్నారు. ఇంటికి వెళ్లాక కూడా వాకింగ్ చేయడం పక్కనపెట్టి కూర్చునే ఫోన్లు, టీవీ చూస్తూ గడిపేస్తున్నారు. ఇది వారి ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందంటున్నారు నిపుణులు. ఎప్పుడూ కూర్చునే పనిచేయడం వల్ల రక్త ప్రసరణ నెమ్మదిస్తుంది. రోజుల తరబడి ఇదే ధోరణుంటే ధమనుల్లో కొవ్వు పేరుకుపోయే ప్రమాదం ఉంది. ఇది గుండె సంబంధిత వ్యాధులకు దారితీస్తుంది. రోజుకు ఆరు గంటలకంటే ఎకువసేపు కూర్చోవడం వల్ల జీవక్రియపై ప్రభావం పడి శరీరంలో కొవ్వు పేరుకుపోయి ఊబకాయం, అధిక కొలెస్ట్రాల్ సమస్యలు పలకరిస్తాయి. ఎక్కువసేపు కూర్చోవడం వల్ల నడుము, మెడ, తుంటి కండరాలు బలహీనపడి వెన్ను నొప్పి, మెడ సమస్యలు తలెత్తుతాయి. శారీరక ఆరోగ్యంపైనే కాకుండా మానసిక ఆరోగ్యంపై కూడా దీని ప్రభావం ఉంటుంది. ఈ సమస్యలకు చెక్ పెట్టాలంటే.. '58 నిమిషాల పని, 2 నిమిషాల వ్యాయామం' ఫార్ములాను ఫాలో అవ్వమని చెబుతున్నారు నిపుణులు. మీరు ప్రతి గంటలో రెండు నిమిషాలపాటు తేలికపాటి కసరత్తులు చేయాలని సూచిస్తున్నారు. ఇంతకీ ఏ వర్కవుట్లు చేయాలనా మీ సందేహం! ఇదిగో ఇలా ప్రయత్నించండి..

**తాయ్ చి హోప్ స్ట్రెచ్ :** నిటారుగా నిలబడి కాలి వేళ్లతో పైకి కిందికి కదలండి. ఇలా చేస్తున్నప్పుడు ఒక చేతిని పైకెత్తి, మరొక చేతిని కిందకు దించండి. ఇలా 50సార్లు రిపీట్ చేయండి.

**సెమీ-పుష్-అప్స్ :** ఏదైనా బేస్ ఉపయోగించి 10 నుంచి 15 పుష్-అప్స్ చేయండి.

**సిట్టింగ్ లెగ్ రెసిస్టెన్స్ :** కుర్చీలో కూర్చున్నప్పుడు కాలి వేళ్లను పైకి కిందికి కదిలించండి. దీన్ని

# మృత కాదు.. అమృత భాష



తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ 2025,నవంబర్ 21 నాడు చెన్నైలోని ఒక సమావేశంలో సంస్కృత భాషను మృతభాషగా పేర్కొంటూ ఆ భాష కోసం కేంద్ర ప్రభుత్వం ఎక్కువ నిధులు కేటాయించడాన్ని ప్రశ్నించారు. తమిళ భాషకు ఎక్కువ నిధులు ఇవ్వాలని కోరడంలో తప్పులేదు. కానీ, మరో భాషను, అందునా భారత సంస్కృతికి ఆధారమైన సంస్కృత భాషను కించపరచడం అజ్ఞానమే కాదు, హద్దులు మీరిన అహంకారం కూడా. మనం నిత్యం ఆలపించే జాతీయగీతం జనగణమన ఉన్నది సంస్కృతంలోనే. వందేమాతరం కూడా సంస్కృతమే. రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో ఇతర ప్రాంతీయ భాషలతో పాటుగా సంస్కృత భాషను పొందుపరిచారు. మరి అది మృత భాష ఎలా అవుతుంది? చీటికీ మాటికీ రాజ్యాంగం పవిత్రత గురించి నీతులు చెప్పేవారు దీన్ని విస్మరించి సంస్కృతాన్ని మృతభాష అంటే రాజ్యాంగాన్ని అపహాస్యం చేసినట్టు కాదా? సంస్కృతం ఒక మతం భాష కాదనీ, అది మన జాతీయ సాంస్కృతిక వారసత్వ భాష అని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 1994లో సంతోష్ కుమార్ తదితరులు ప్రతివాది కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ కేసులో తీర్పు ఇచ్చింది. ప్రతిరోజూ కోట్లాది హిందువుల ఇండ్లలో, దేవాలయాల్లో చేసే ప్రార్థనలు, పూజలు సంస్కృతంలోనే ఉంటాయన్న కనీస ఇంగితజ్ఞానం లేని వ్యాఖ్యలివి. సంస్కృతం ఒక మతానికి చెందిన భాష కాదు. అది భారత జాతీయ భాష. సంస్కృతం ఒక మృతభాష కాదు. అది వేల ఏండ్లుగా కొనసాగుతున్న అమృత భాష. సంస్కృతం ఒక వర్గం (బ్రాహ్మణ) భాష కాదు. అది భారతీయులందరి సాంస్కృతిక వారసత్వ భాష. సంస్కృతం ప్రాచీన గ్రంథాలకే పరిమితమైన గతం భాష కాదు. భారతీయ భాషల్లో పాలూ తేనెలా కలిసిపోయిన జీవ భాష. మన దేశంలో సంస్కృత భాష పదాలు, ప్రభావం లేని ప్రధాన ప్రాంతీయ భారతీయ భాషలు లేవు. ఆసేతు హిమాచలం ప్రజల పేర్లలో సంస్కృత పేర్లు పెనవేసుకుపోయి సొంత భాషగా పరిగణించబడుతున్నాయి. ద్రావిడ ప్రత్యేకతను నొక్కిచెప్పే పెరియార్ రామస్వామి పేరులో రాముడు, స్వామితో సహా ఇప్పటి ఉదయ, నిధి కూడా సంస్కృత పేర్లే కదా? సంస్కృతం చచ్చు భాష అయితే, మరి సంస్కృత పేర్లున్న వీరు మృతజీవులా? ఇంతెందుకు, మన పొరుగున ఉన్న నేపాల్‌లో జాతీయ భాష నేపాలీ భాష లిపి దేవనాగరి (సంస్కృతం) లిపియే. ప్రాంతీయ తత్వం వేర్పాటువాదం కారాదు. ప్రాంతీయ ప్రత్యేకత జాతీయ సమైక్యతకు భంగం కలిగించరాదు. ద్రావిడ భాష గొప్పదనాన్ని చాటడానికి సంస్కృత భాషను కించపరిచనవసరం లేదు. సంస్కృత భాష ఔన్నత్యాన్ని ఎందరో చరిత్రకారులు, భాషాపండితులు, తాత్వికులు, నాయకులు కీర్తించారు. సంస్కృతం ఒక వర్గం, ఒక మతం భాష కాదు. అది భారతీయులందరి భాష అని మాజీ భారత రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ అన్నారు. సంస్కృత భాషాధ్యయనం చేయకుండా ఎవరు నిజమైన భారతీయుడు కాలేడు. యధార్థమైన విద్యావంతుడూ కాలేడని భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ సీవీ రామన్ చెప్పారు. అన్ని యూరోపియన్ భాషలకు తల్లి సంస్కృతం. భారత మాతృదేశం అనేక విధాలుగా మనందరి మాతృదేశమని ప్రముఖ చరిత్రకారుడు విల్ డ్యూరాంట్ స్పష్టం చేశారు. సంస్కృత సాహిత్యానికి యూరప్‌వాసులు ఎల్లప్పుడూ మేధో రుణగ్రస్థులై ఉంటారనేది కాదనలేని సత్యమని బ్రిటిష్ భాషావేత్త, సంస్కృత విద్వాంసుడు, ప్రొఫెసర్ మాక్డోనెల్ తెలియజేశారు. భారతదేశంలో ఉన్న అత్యున్నత సంపద ఏది? దాని గొప్ప వారసత్వం ఏది? అని నన్నడిగితే%ొ% నిస్సందేహంగా అది సంస్కృత వాఙ్మయం-దానిలో నిక్షిప్తమైన సాహిత్యమంతా అని చెప్తాను. మన ప్రజల జీవనంలో ఈ సాంస్కృతిక వారసత్వం భాగమై ప్రభావితం చేసినంతకాలం, భారతీయ మౌలిక చేతన సజీవంగా ఉంటుందని జవహర్‌లాల్ నెహ్రూ తన డిస్కవరీ ఆఫ్ ఇండియా పుస్తకంలో వివరించారు. పనిషత్తులు, వేదాంగాలైన శిక్షా, వ్యాకరణం, ఛందస్సు, నిరుక్తం, జ్యోతిష్యం, కల్పాలుబీ రామాయణ, మహాభారతాది ఇతిహాసాలు, దార్శనిక భగవద్గీత, 18 పురాణాలూ, 18 ఉప పురాణాలూ, 18 ఉపోప పురాణాలూబీ నారద, పరాశర, మనుస్మృతి వంటి ధర్మశాస్త్రాలుబీ పతంజలి యోగసూత్రాలు, పాణిని వ్యాకరణ సూత్రాలు, కౌటిల్యుడు తదితరుల అర్థశాస్త్రాలుబీ వాత్సాయనుడు తదితరుల కామశాస్త్రాలుబీ పన్నెండు దర్శనాలు (ఆరు ఆస్తిక, ఆరు నాస్తిక దర్శనాలు)బీ ఆయుర్వేదం, గాంధర్వ వేదం, ధనుర్వేదం, శిల్పవేదం, అలంకార శాస్త్రం, తంత్రశాస్త్రాలే గాకుండా, అనేక భౌద్ధ, జైన మతగ్రంథాలు, నీతి శతకాలు సంస్కృతంలో ఉన్నాయి. కల్హణుడు రాసిన కాశ్మీర చారిత్రక గ్రంథాలే గాకుండా ఆర్యభట్టు, వరహామిహీరుడు, భాస్కరాచార్యుడు తదితరులు రాసిన ఖగోళ, గణిత శాస్త్ర గ్రంథాలు, కాళిదాసు కావ్యాలు, భారవి, భట్టి, అశ్వఘోషుడు, మాఘుడు, క్షేమేంద్రుడు, హర్షుడు, దండి, భాసుడు, శూద్రకుడు, విశాఖదత్తుడు, భవభూతి, రాజశేఖరుడు, బిల్హణుడు, దిఙ్నాగుడు, జయదేవుడు తదితరుల మహా గ్రంథాలు, భర్తృహరి సుభాషితాలు, ప్రపంచంలో మొదటి నవలలు కాదంబరి, దశకుమార చరిత, ప్రపంచం కథామంజరి అయిన బృహత్ కథ, కథా సరిత్సాగరం, పంచతంత్రంబీ శంకరాచార్యుల ప్రభోధాల వంటివి సంస్కృత వాఙ్మయాన్నే కాకుండా ప్రపంచ సారస్వతాన్ని సర్వతోముఖంగా పరిపుష్ఠం చేశాయి. ప్రపంచంలో లభ్యమయ్యే సంస్కృత గ్రంథాల సూచీని 1978లో తయారుచేసిన కేటీ పాండురంగి ఐదు లక్షల సంస్కృత గ్రంథాలున్నట్టు నిర్ధారించారు. వీటిలో నాలుగు లక్షలు మారుప్రతులు ఉన్నాయని భావించినా, లక్ష నిజప్రతులు ఉండవచ్చని సంస్కృత సాహిత్య చరిత్ర గ్రంథంలో పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా సంస్కృత భాష ప్రభావం గురించి ప్రముఖ చరిత్రకారుడు విలియమ్ డాల్రింపుల్ 'ది గోల్డెన్ రోడ్' పుస్తకంలో ఇలా వివరించారు.. సామాన్య శకానికి వెయ్యేండ్ల నుంచి ఆసియా ఖండంలో అత్యధిక ప్రాచుర్యంలో ఉన్న పవిత్రమైన భాషగా సంస్కృతం ఉండేది. ప్రపంచంలో ఏ దేశంలో గాని, ఏ భాషలో గాని మానవ జీవితంలోని అన్ని కోణాలను వివరించే ఇంతటి వైవిధ్యభరితమైన, ఇంత విస్తారమైన వాఙ్మయం ఏది లేదనేది సత్యం. సామాన్య శకానికి పూర్వం మొదటి శతాబ్దం మొదలుకొని, సామాన్య శకం 1వ శతాబ్ద కాలంలో సంస్కృత భాష సాహిత్య, రాజకీయ భాషగా పునరావిష్కరణ జరిగి సంస్కృత సాహిత్య సంస్కృతీ ఆఫ్ఘనిస్థాన్ నుంచి జావా దేశం వరకు ఆశ్చర్యజనకంగా విస్తరించింది. షెల్డన్ పొలాక్ చెప్పినట్టు మానవ లోకంలో దేవభాష అయిన సంస్కృతం కాలక్రమేణా యావత్ ఆసియా ఖండంలో ప్రజల భాషగా మారింది. ఆఫ్ఘన్‌లోని బాల్క్ (సంస్కృత బాహ్లికమ్) మొదలుకొని సింగపూర్ (సంస్కృత సింహపురి) వరకు తన ముద్రవేసింది. బార్లీ గింజను పోలిన ఆకృతిలో ఉన్నందుకు సంస్కృత యావ నుంచి జావా దేశం పేరు వచ్చింది. థాయిలాండ్ రాజధానిని ఇప్పటికీ అయోధ్య పేరుతో ఆయుత్తాయ అని పిలుస్తారు! ఇండోనేషియా జాతీయ విమానయాన సంస్థకు విష్ణు వాహనమైన గరుడ పేరు పెట్టారు. సంస్కృతం ద్వారా భారతీయ సాహిత్యం, కళలు, విజ్ఞానశాస్త్రాలు ఆసియా ఖండమం తా విస్తరించాయి. సంస్కృత సూర్య కిరణాలు ప్రపంచవ్యాప్తంగా ప్రసరించాయి. చైనాలో జెన్ (సంస్కృత ధ్యాన) బౌద్ధ మతం వ్యాప్తిలో సంస్కృతం పాత్ర ఉన్నది. అంతేకాకుండా, ఇస్లాం పూర్వపు ఆగ్నేయాసియాలోని ఖ్మెర్, జావనీస్, కావి, లొంటారా, లావో, థాయ్, ఛాం, మలే భాషల ప్రస్తుత లిపి దక్షిణ భారత పల్లవుల కాలం నాటి సంస్కృత బ్రహ్మి లిపి ఆధారంగా ఏర్పడ్డాయని డాల్రింపిల్ పేర్కొన్నారు. అదే సమయంలో ఆఫ్ఘనిస్థాన్ నుంచి బాలి వరకు సంస్కృతం సార్వత్రిక ప్రజల భాషగా ఉండేదని స్పష్టం చేశారు. మరో మాట%ొ% ఇటీవల బాలీవుడ్ నటి యా మి గౌతమిని మీరెందుకు దేశభక్తి సినిమాల్లో ఎక్కువగా నటిస్తారని ఒక విలేకరి అడుగగా 'మన దేశంలో దేశభక్తి ఎప్పటి నుంచి తప్పు అయ్యింది. వాస్తవానికి దేశభక్తి ఉన్నందుకు గర్వించాలి కదా?' అని ఆమె ప్రశ్నించారు. ఇ దెందుకు చెప్పవలసి వచ్చిందంటే.. మన భాష ను, సంస్కృతిని, సాహిత్యాన్ని ప్రోత్సహించాలని దెబరించే కాలం దాపురించింది! ఇక్కడ మనం మరో చారిత్రక వాస్తవాన్ని, భారతీయ సంస్కృతి మౌలిక లక్షణాన్ని తెలుసుకోవాలి.సంస్కృత భాషను గానీ, హిందూ, బౌద్ధ మతాలను గానీ, మన సంస్కృతిని గానీ ఎప్పుడు ఇతర దేశాల ప్రజలపై బలవంతంగా రుద్దలేదు. ఇలాంటి మహోన్నత సంస్కృత భాష సంపదను, సాహిత్య, సాంస్కృతిక జాతీయ వారసత్వాన్ని తెలుసుకోవడం, కాపాడుకోవడం, ముందు తరాలకు అందించడం ప్రతి భారతీయుడి బాధ్యత.

# మధుర కవితా శిఖరం



ఆయన పద్య కవితాధారతో అందరినీ మురిపిస్తారు. మృదు మధురమైన ప్రసంగాలతో మైమరిపిస్తారు. అవధానంతో సభాసదులందరినీ అలరిస్తారు. కమ్మని కవితా కాంతులతో ప్రకాశిస్తారు. మాటల పాటల మాంత్రికుడై పరవశింపజేస్తారు. ఆయన ఎవరో కాదు ప్రముఖ విద్వత్కవి, అవధాన యువకేసరి డాక్టర్ అందె వేంకటరాజం. కవిగా, అష్టావధానిగా సుపరిచితులైన ఆయన జగిత్యాల జిల్లా కోరుట్లలో భూదేవి-లింబయ్య దంపతులకు 1933 అక్టోబర్ 14న జన్మించారు. జగిత్యాలలో పాఠశాల విద్యనభ్యసించిన వేంకటరాజం కాకతీయ యూనివర్సిటీలో బీవోఎల్,ఎంఏ చదువుకున్నారు. 'వానమామలై వరదాచార్యుల కృతులు-అనుశీలనం' అనే అంశంపై పరిశోధన చేసి కేయూ నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ఆయన చదివింది ఉర్దూ మీడియం అయినప్పటికీ, తెలుగు భాషపై ఉన్న అభిమానంతో ప్రత్యేకంగా తెలుగు పరీక్షలు రాసి డిగ్రీ కళాశాల తెలుగు ఉపన్యాసకుడిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారు ప్రకృతిని గాఢంగా పరిశీలించే మనస్తత్వం ఉన్న వేంకటరాజం చిన్నప్పటి నుంచే కవిత్వం రాయడం ప్రారంభించారు. ఈయన అచ్చమైన సంప్రదాయవాది. మృదుమధురమైన పద్య రచన చేయడంలో అందె వేసిన చేయి. అంతేకాకుండా గేయ రచనలోనూ చేయి తిరిగినవారు. వ్యాసాలు, కథలు, నాటికలు, నాటకాలు రాశారు. విశేషించి సుప్రసిద్ధ కవి, అభినవ పోతన డాక్టర్ వానమామలై వరదాచార్యులకు ఆంతరంగిక శిష్యుడు. మహాకవి విశ్వనాథ సత్యనారాయణ, దాశరథి, దివాకర్ల వేంకటవధాని, డాక్టర్ సి.నారాయణరెడ్డి లాంటి మహాకవుల ప్రశంసలు పొందారు. ముఖ్యంగా డాక్టర్ సి.నారాయణరెడ్డి ఈయనతో కొన్ని గంటల తరబడి సాహిత్య చర్చలు చేసేవారంటే, ఈయన పాండిత్యం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.'భారతీయ సాహిత్య సమితి' అనే సాహితీ సంస్థను నెలకొల్పి ఎన్నెన్నో వినూత్నమైన సాహిత్య కార్యక్రమాలను నిర్వహించారు. నవోదయం, మణి మంజూ, మాసవీణ, నింబగిరి నరసింహ శతకం, ఈశ్వర శతకం, మాధవ శర్మ, భువన విజయం, సాహితీ జీవన తరంగాలు, విచిత్ర గాథలు, స్వర్ణ భారతం, భారత రాణి, కళా తపస్విని మొదలైన 25 పుస్తకాలను వేంకటరాజం రాశారు. కేంద్ర సాహిత్య అకాడమీ పిలుపునందుకొని వానమామలై వరదాచార్యులపై లఘు గ్రంథాన్ని కూడా రాశారు. నవోదయం కావ్యంలోని 'సెలయేరు' అనే కవిత అప్పట్లో మైసూరు విశ్వవిద్యాలయం విద్యార్థులకు పాఠ్యాంశంగా చేర్చారంటే ఆయన ప్రతిభా సంపత్తి గురించి వేరే చెప్పవలసిన పనిలేదు. వేంకటరాజం చక్కని కావ్యాలు రాయడమే కాదు, అవలీలగా, అద్భుతంగా అష్టావధానాలు కూడా చేశారు. అష్టావధానం చేయడంలో ఈయనది ప్రత్యేకమైన శైలి. పృచ్ఛకులు ఎంత కష్టమైన ప్రశ్నలు వేసినా అత్యంత సులభంగా, అతివేగంగా, పండితులనే కాక సామాన్య శ్రోతల్ని కూడా అలరించే రీతిలో అవధానం చేయడం వీరికి వెన్నతో పెట్టిన విద్య. వీరు చేసే అవధానాల్లో జీవీ సుబ్రహ్మణ్యం, తిరుమల శ్రీనివాసాచార్య, ఇరివెంటి కృష్ణమూర్తి లాంటి మహానుభావులు పృచ్ఛకులుగా పాల్గొనేవారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాక మహారాష్ట్ర వంటి ప్రాంతాల్లో కూడా అవధానాలు నిర్వహించి 'అవధాన యువకేసరి' బిరుదును కూడా పొందారు. మొత్తం ఎనభై ఎనిమిది అవధానాలు చేసి అవధాన సరస్వతిని అభిషేకించారు. వేంకటరాజం కవిత్వంలోనే కాదు,గృహవాస్తు, జ్యోతిష శాస్త్రాల్లో కూడాచక్కని పరిజ్ఞానం కలిగినవారు. వీరు రాసిన నింబగిరి నరసింహ శతకంలోని పద్యాలు ప్రస్తుతం 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశంగా బోధిస్తున్నారు. వీరి షష్టిపూర్తి రోజున మహాకవి డాక్టర్ సి.నారాయణరెడ్డి

**ఆయన చేతికి స్వర్ణకంకణాన్నిఅలంకరించడం విశేషం.**

గంభీరమైన ప్రౌఢత్వంతో విరాజిల్లే వేంకటరాజం పద్యాలు, లలితమైన శబ్ద సౌందర్యంతో ప్రకాశించే ఆయన కవితలు చాలామంది అభిమానుల నాల్కలపై నాట్యామాడుతుంటాయి. మధురకవి, కవి శిరోమణి, అవధాన యువకేసరి, అవధాన పంచానన వంటి బిరుదులు, తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిభా పురస్కారం, కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యత్వం, హైదరాబాద్, బొంబాయి, పునా వంటి ప్రాంతాల్లో అనేక గౌరవ సత్కారాలు, పురస్కారాలు అందుకున్న అందె వేంకటరాజం 2006 సెప్టెంబర్ 11న పరమపదించడం సాహితీ లోకానికి తీరని లోటు.



# బాబు నడిచిన బాటలో..

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా పత్రికలకు ఇచ్చిన మొదటి పేజీ ప్రకటనలో 'తెలంగాణ మీన్స్ బిజినెస్' అనే కొత్త మాటను ప్రభుత్వం ప్రచారానికి తెచ్చింది. ఇదేదో మార్వాడీ స్లోగన్‌లా ఉన్నది. గుజరాత్, రాజస్థాన్ మాదిరి తెలంగాణ వ్యాపార సామాజికవర్గాల రాష్ట్రం కాదు. ఆహారధాన్యాల దిగుబడిలో ముందున్న నేల ఇది. అన్నపూర్ణగా పేరు పొందింది. గత పదేండ్ల పాలనలో సాగునీటి సమస్యలు తీరి వ్యవసాయిక రాష్ట్రంగా దేశంలో అగ్రగామిగా నిలుస్తున్నది. సస్య, క్షీర విప్లవాల్లో ముందుండి కోళ్లు, గొర్రెల పెంపకం ద్వారా గ్రామీణ ఆదాయాన్ని పెంచుకుంటున్నది. తెలంగాణ మీన్స్ కల్చర్ అండ్ అగ్రికల్చర్, నాట్ బిజినెస్. గ్లోబల్ సమ్మిట్ సంబురాలు అందరివీ కావు. అవి కేవలం పారిశ్రామికవేత్తలవి, సర్కారు పెద్దలవి. పేదలు అడుగుపెట్టలేని గొప్పవారి పెళ్లి సందడిలా ఆ ప్రాంగణం మెరిసిపోతున్నది. సమ్మిట్ పేరిట రేవంత్‌రెడ్డి చేస్తున్న హంగామా చూస్తుంటే హైదరాబాద్‌ను తానే అభివృద్ధి చేశానని ఎప్పుడు కలవరించే చంద్రబాబు గుర్తుకువస్తున్నారు. అప్పుడు ఆయన విస్మరించిన రంగాలనే నేడు రేవంత్ కూడా పట్టించుకోవడం లేదు. ఓట్ల కోసం గ్రామీణులను నమ్మించి, ఆసరా పింఛన్‌దారులను వంచించి, యువతను మభ్యపెట్టి పాలనను కైవసం చేసుకున్నారు. ఇప్పుడు చంద్రబాబు అడుగుల్లో అడుగులు వేస్తూ ప్రైవేటు పారిశ్రామిక రంగానికి రాష్ట్ర వనరులను దోచిపెడుతున్నారు. లక్షల కోట్ల పెట్టుబడులతో రాష్ట్ర ప్రజలకు దక్కేదేమిటో స్పష్టత ఇవ్వాలి. తెలంగాణ అంటే హైదరాబాద్ మాత్రమే కాదు, ఆదిలాబాద్ మారుమూల గిరిజనుడి నుంచి పాలమూరు కూలీ దాకా ప్రభుత్వ నిర్ణయాల ఫలితాలు దక్కాలి. చరిత్ర చదవడం వేస్ట్ అన్న చంద్రబాబు ఇంజినీరింగ్ కాలేజీలు పెంచి సర్కారు ఉద్యోగాలకు ఎగనామం పెట్టారు. అభివృద్ధికి చిరునామాగా తనను తాను ప్రచారం చేసుకున్న చంద్రబాబును భరించలేక నా డు ప్రజలు పక్కనపెట్టారు. సామాన్యుల బాగోగుల ను పట్టించుకోని ప్రభుత్వాలు కలకాలం నిలువవు. పరిశ్రమల స్థాపన సర్వరోగ నివారిణి కాదు. పౌరుల జీవనోపాధికి, దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నట్టు కనబడినా లాభాల్లో అధికభాగం యాజమాన్యం ఖాతాలోకే వెళ్తుంది. శ్రమదోపిడీకి ఆలవాలమైన పరిశ్రమల కోసం విశాలమైన స్థలం, నీరు, విద్యుత్తు, ముడిసరుకు లు, మానవ వనరులు కావాలి. స్థలం కోసం ఎకరాల కొద్దీ సాగుభూమి కావాలి. నీటి అవసరం తీరేందుకు నిండు చెరువులు కావాలి. ముడిసరుకు కోసం భూగర్భాన్ని ఛేదించాలి. ఇచ్చిన వేతనంతో కూలీలు సంతృప్తిపడాలి. పైవన్నీ పరిశ్రమకు కనీస అవసరాలు. వాటివల్ల మరోవైపు యంత్రాల చప్పుళ్లు, అవి వదిలే కాలుష్య వాయువులు, సరుకు రవాణా వాహనాల సందడితో నింగీ నేల నిండిపోతుంది. ఏ దేశంలోనైనా పారిశ్రామిక అభివృద్ధి అంటే ఇదే. పరిశ్రమలు స్థాపించేది ప్రైవేటురంగం కాబట్టి ఉద్యోగులు, కూలీల ప్రయోజనాల కన్నా సొంత లాభాలపైనే వాటికి ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వాలు, అధికారవర్గం అన్నీ ఆ యాజమాన్యాలకు అనుకూలంగానే పనిచేస్తాయి. కార్మిక శ్రమ దోపిడీని ఎవరు లెక్కలోకి తీసుకోరు. మొదట్లో పరిశ్రమలు వద్దని పోరాడినవారు కూడా రాజీపడిపోయి వాటిలోనే ఏదో ఒక ఉద్యోగం చేసుకుంటూ బతుకుతారు. కొంత కాలానికి కార్మికులు కూడా జీవం లేనట్టు యంత్రాల మాదిరే కాలం గడుపుతుంటారు. అదే జీవితాలకు అలవాటు పడిపోతారు. మార్పును వింతగా గమనిస్తున్న పెద్ద వయసువారు పాత కాలాన్ని నెమరువేసుకుంటూ నిట్టూరుస్తుంటారు. చేతి వృత్తులు, వ్యవసాయంతో పచ్చగా ఉన్న పల్లెల్లో పరిశ్రమ స్థాపనకు ప్రజలెవరూ ససేమిరా ఒప్పుకోరు. దానివల్ల జరిగే ఆరోగ్య, వాతావరణ విధ్వంసం గురించి తెలుసుకొని నిరసనలు చేపడుతారు. అనుమతినిచ్చిన ప్రభుత్వాలు ప్రజాభిప్రాయాన్ని వినీ విననట్టు ఉండిపోతాయి. క్రమంగా వద్దే వద్దన్న వారి సంఖ్య, గొంతు తగ్గిపోయి పరిశ్రమలకు పునాదులు పడుతాయి. భూమ్మీద ఎక్కడ ఏ పరిశ్రమ కనబడ్డా వాటి అడుగున వద్దన్నవారి నిరసనలు తొక్కి ఉంటాయి. 'మా ఊరు, మేము లోకల్, మా మాటే చెల్లుబాటు కావాలి, చట్టంలో మరోలా ఉన్నది' అని గొంతు చించుకున్నా పరిశ్రమలను ఎవరూ ఆపలేరు. ఊరు, ప్రాంతం పారిశ్రామికవేత్తల చేతుల్లోకి వెళ్లిపోతాయి. పెత్తనం వారిదే సాగుతుంది. వారి నిర్ణయాలను వ్యతిరేకించినవారికి ఇబ్బందులు సృష్టిస్తారు. ఊర్లోని కొందరిని తమ తొత్తులుగా మార్చుకొని అంతా తమ స్వాధీనంలోకి తెచ్చుకుంటారు. అవసరమైతే ఊరి పేరు కూడా పరిశ్రమల యజమానుల తండ్రి, తాతలనగర్‌గా మారిపోతుంది. ఇలా పారిశ్రామిక అభివృద్ధిలో ప్రాంతం రూపురేఖలు మారిపోతాయి. మనుషుల జీవితాలు, ఆలోచనాసరళిలో ఆ ప్రభావం ఉంటుంది. వయోవృద్ధులు వెళ్లిపోతారు. మధ్య వయస్కులు మంచి రోజులను గుర్తుచేసుకుంటూ చింతిస్తుంటారు. యువకులు సెల్‌ఫోన్లు పట్టుకొని, బైకులపై తిరుగుతూ ఇదే లోకం అనుకుంటారు. అయితే, కాలం అట్లే కొనసాగుతుందనుకుంటే ఈ మధ్య టెక్నాలజీ భూతం వచ్చి అంతా తారుమారు చేసింది. కొత్త రకం యంత్రాల రాకతో మనుషుల అవసరం తగ్గిపోతున్నది. ఉపాధి లేక యువత ఊరు మారుతున్నారు. నగర విస్తరణలో భాగంగా చదువు వచ్చినవాడు, రానివాడు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల్లా బతుకులీడుస్తున్నారు. పరిశ్రమల లాభాలను, ప్రభుత్వ ఆదాయాన్ని లెక్కలేస్తూ అద్భుత ప్రగతి సాధించామంటూ ప్రభుత్వాలు చంకలు గుద్దుకుంటాయి. కుంగిపోయిన బతుకులు కాకుండా ఎత్తయిన కట్టడాలు అభివృద్ధికి చిహ్నాలుగా కనబడుతాయి. సామాన్యుడు నిన్నటి కన్నా అధ్వాన్నంగా బతుకుతున్నాడు. పరిశ్రమల పెరుగుదల వల్ల పని దొరికినా శ్రమ దోపిడీ ఎక్కువ. కఠిన నిబంధనలు, చట్టాల ఉల్లంఘన యథేచ్ఛగా సాగుతాయి. పరిశ్రమల వద్దకు వివిధ ప్రాంతాల ప్రజల వలస సాగుతుంది.

## స్టాక్ మార్కెట్లలో రికవరీ 1961 పాయింట్లు

# వృద్ధితో సెన్సెక్స్ 24 వేలకు చేరువలో నిఫ్టీ



అదానీ గ్రూపుపై అమెరికాలోని న్యూయార్క్ కోర్టులో ప్రాసిక్యూటర్ల అభియోగాల నేపథ్యంలో గురువారం నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు శుక్రవారం పుంజుకున్నాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 1961.32 పాయింట్లు (2.54 శాతం) పుంజుకుని 79,117.11 పాయింట్లకు చేరుకున్నది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 555 పాయింట్లు (2.38 శాతం) లబ్ధితో 23,905 పాయింట్ల వద్ద స్థిర పడింది. దీంతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.7.2 లక్షల కోట్లు పెరిగి రూ.432.55 లక్షల కోట్లకు చేరుకున్నది. ఐసీఐసీఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్బీఐ, ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ లతోపాటు టీసీఎస్, భారతీ ఎయిర్ టెల్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభాలతో ముగిశాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంకు, నిఫ్టీ రియాల్టీ ఇండెక్సులు దాదాపు మూడు శాతం పుంజుకున్నాయి. బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్, ఎఫ్ఎంసీజీ, ఐటీ, మెటల్, హెల్త్ కేర్, ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్సులు 1-2 శాతం మధ్య లాభ పడ్డాయి. ఈ నెల 16తో ముగిసిన వారానికి అమెరికాలో నిరుద్యోగిత 6,000 తగ్గి ఏడు నెలల కనిష్టానికి పడిపోయింది. అమెరికాలో హెల్తీ లేబర్ పరిస్థితులు భారత ఐటీ కంపెనీలకు లబ్ధి చేకూరుస్తాయి. అదానీ గ్రూపు షేర్లు ఆరు శాతం వరకూ తిరిగి పుంజుకున్నాయి. అంబుజా సిమెంట్ ఆరుశాతం, ఏసీసీ 4 శాతం, అదానీ ఎంటర్ ప్రైజెస్ 2.5 శాతం, ఇతర సంస్థలు 1-2 శాతం మధ్య పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో పరిస్థితులతోపాటు మహారాష్ట్రలో మహాయుతి కూటమి అధికారంలోకి వస్తుందన్న అంచనాలు ఇన్వెస్టర్లలో సెంటిమెంట్ బలోపేతం చేశాయి. ఇక ప్రభుత్వ రంగ బ్యాంకులు %-% ఎస్బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్టాక్స్.. రికవరీకి దోహద పడ్డాయి.

## ఉద్యోగులకు షాక్ 500 మందిపై

# వేటుకు సిద్ధమైన ఓలా ఎలక్ట్రిక్



ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. పేలవమైన సేల్స్?, సర్వీసింగ్‌పై కస్టమర్ల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న తరుణంలో కొలువుల కోతకు సిద్ధమైంది. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 500 మందిపై వేటు వేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. లాభాల మార్జిన్, లాభదాయకతను మెరుగుపరచడం కోసం పునర్నిర్మాణంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అంతేకాకుండా కార్యకలాపాల సామర్థ్యాన్ని కూడా పెంచేందుకు చర్యలు అవసరమని కంపెనీ భావిస్తున్నట్టు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. కాగా, ప్రస్తుతం ఓలా ఎలక్ట్రిక్ పలు వివాదాలతో సతమతమవుతోన్న విషయం తెలిసిందే. సంస్థ కార్యకలాపాలు, సేవలపై వాహనదారుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వినియోగదారుల హక్కులు ఉల్లంఘన, తప్పుదోవ పట్టించే ప్రకటనలు, అన్యాయమైన వాణిజ్య పద్ధతులు అనుసరిస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. ఈ విషయంపై సెంట్రల్ కన్జ్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ ఓలా ఎలక్ట్రిక్‌కు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసింది. అంతేకాదు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో కమెడియన్ కునాల్ కమ్రా, భవీశ్ అగర్వాల్ మధ్య వివాదం కూడా నెలకొన్న విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో సంస్థ లేఆఫ్స్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# జియో, ఎయిర్‌టెల్‌లకు షాక్

## సెప్టెంబర్‌లో కోటి మంది మొబైల్ కస్టమర్లు గుడ్‌బై

## బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ పరిధిలోకి మరో 8.5 లక్షలు




ప్రైవేట్ టెలికం దిగ్గజాలకు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. టారిఫ్‌లను పెంచిన నాటి నుంచి వరుసగా మొబైల్ సబ్‌స్క్రైబర్లను కోల్పోతున్న రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలకు సెప్టెంబర్ నెలలోనూ ఏకంగా కోటి మంది వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్లు కోల్పోయారు. ఇదే సమయంలో ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్‌కు మాత్రం 8.5 లక్షల మంది మొబైల్ యూజర్లు చేరారని టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ తాజాగా వెల్లడించింది. సెప్టెంబర్ నెలలో రిలయన్స్ జియో 79.69 లక్షల మంది మొబైల్ సబ్‌స్క్రైబర్లను కోల్పోగా, భారతీ ఎయిర్‌టెల్ 14.34 లక్షల యూజర్లు, వొడాఫోన్ ఐడియా నెట్‌వర్క్ నుంచి 15.53 లక్షల మంది వెళ్లిపోయారు. సెప్టెంబర్ చివరి నాటికి జియో మొబైల్ సబ్‌స్క్రైబర్లు 46.37 కోట్లు, ఎయిర్‌టెల్‌కు 38.34 కోట్లు, వొడాఫోన్ ఐడియా 21.24 కోట్ల మంది ఉన్నారు. అలాగే ఇదే సమయంలో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ కింద 9.18 కోట్ల మంది ఉన్నారు. జూలై నెలలో మొబైల్ టారిఫ్ చార్జీలను 10-27 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రైవేట్ టెలికం దిగ్గజాలు ప్రకటించాయి. దీంతో మొబైల్ కస్టమర్లు బీఎస్ఎన్ఎల్ బాట పట్టారు.


## అదానీపై యూఎస్ కేసు ఎఫెక్ట్

## రూ.5.27 లక్షల కోట్లు మదుపర్ల సంపద ఆవిరి



అదానీ గ్రూప్ స్టాక్స్ పతనం ప్రభావంతో గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లలో మదుపర్లు రూ.5.27 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయారు. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 422.59 పాయింట్లు (0.54 శాతం) కోల్పోయి 77,155.79 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో బీఎస్ఈ సెన్సెక్స్ 775.65 పాయింట్లు నష్టపోయి 76,802.73 పాయింట్ల కనిష్టానికి చేరుకున్నది. ఫలితంగా బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.5,27,767.57 కోట్లు నష్టపోయి రూ.4,25,38,908.01 (5.04 లక్షల కోట్ల డాలర్లు) కోట్లకు పడిపోయింది. సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఆమోదించేందుకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అధికారులకు సుమారు రూ.2200 కోట్ల ముడుపులు ఇచ్చారని యూఎస్ న్యూయార్క్ కోర్టులో గౌతం అదానీపై కేసు నమోదు కావడంతో అదానీ పోర్ట్స్ షేర్ 13.53 శాతం నష్టపోయింది. అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ పోర్ట్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ భారీగా పతనం అయ్యాయి. వీటితోపాటు ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), ఐటీసీ, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్ సర్వ్ భారీగా నష్టపోయాయి. మరోవైపు పవర్ గ్రిడ్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, కోటక్ మహీంద్రా బ్యాంకు లాభ పడ్డాయి. ఇదిలా ఉంటే విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు మంగళవారం రూ.3,411.73 కోట్ల విలువైన షేర్లు విక్రయించడం కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలహీన పరిచింది. బీఎస్ఈ స్మాల్ క్యాప్ -100 0.67 శాతం, బీఎస్ఈ మిడ్ క్యాప్-100 0.37 శాతం నష్టపోయాయి. ఇక బీఎస్ఈ సర్వీసెస్ 4.14 శాతం, యుటిలిటీస్ 3.16 శాతం, కమొడిటీస్ 1.55 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 1.45 శాతం, విద్యుత్ 1.34 శాతం, ఆటో 0.91 శాతం నష్టపోయాయి. మరోవైపు ఐటీ, రియాల్టీ, టెక్ ఇండెక్సులు లాభ పడ్డాయి. బీఎస్ఈలో 2,736 స్టాక్స్ నష్టపోగా, 1237 స్టాక్స్ లాభాలతో ముగిశాయి. మరో 92 స్టాక్స్ యథాతథంగా కొనసాగాయి.

# ఆల్‌టైమ్ కనిష్ఠానికి రుపీ



### మరో 8 పైసలు పతనం
### తొలిసారి 84.50 వద్దకు విలువ

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మళ్లీ క్షీణించింది. గురువారం మునుపెన్నడూ లేనివిధంగా ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. మరో 8 పైసలు నష్టపోయి తొలిసారి 84.50 వద్దకు చేరింది. దేశీయ స్టాక్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి, అంతర్జాతీయ మార్కెట్లలో పెరిగిన ముడి చమురు ధరలు, భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తకర పరిస్థితులు.. ఇలా అనేకాంశాలు ఫారెక్స్ మార్కెట్‌ను ప్రభావితం చేసినట్టు ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య తిరిగి ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో అమెరికా డాలర్.. ఇన్వెస్టర్లకు సురక్షితంగా కనిపిస్తున్నదని చెప్తున్నారు. ఇక విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరులు (ఎఫ్‌పీఐ), ముఖ్యంగా ఎఫ్ఐఐ తమ పెట్టుబడులను భారతీయ మార్కెట్ల నుంచి వెనక్కి తీసుకుంటూనే ఉన్నారు. ఇది కూడా రూపాయిపై ఒత్తిడిని పెంచిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కాగా, రూపాయి విలువ మరింతగా పడిపోతే దేశీయ ఆర్థిక వ్యవస్థపై ఆ ప్రభావం పెద్దగానే ఉంటుందన్న ఆందోళనలు ఇప్పుడు ఆర్థిక నిపుణుల నుంచి వ్యక్తమవుతున్నాయి. దిగుమతులు భారమై ద్రవ్యోల్బణాన్ని ఎగదోసే వీలుందని హెచ్చరిస్తున్నారు.

### బంగారం లాంగ్ జంప్

బంగారం ధర ఒక్కరోజే భారీగా పెరిగింది. దేశీయ మార్కెట్‌లో గురువారం తులం రూ.1,400 ఎగిసింది. దీంతో ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పసిడి విలువ మళ్లీ రూ.80,000 మార్కును సమీపిస్తూ రూ.79,300 పలికింది. ఆభరణాల అమ్మకందారులు, ఇతర వ్యాపారుల నుంచి పెరిగిన డిమాండే కారణమని అఖిల భారత సరఫా అసోసియేషన్ చెప్తున్నది. ఇక హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాములు రూ.77,950గా నమోదైంది. 22 క్యారెట్ రూ.71,450 వద్ద ఉన్నది. ఇదిలావుంటే వెండి ధర ఢిల్లీలో రూ.93,000గా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్ విషయానికొస్తే.. ఔన్స్ గోల్డ్ 2,695.40 డాలర్లుగా నమోదైంది. సిల్వర్ 31.53 డాలర్లు పలికింది. దీపావళి సమయంలో దేశీయంగా బంగారం ధర తులం ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.82,400 పలికిన విషయం తెలిసిందే. అయితే దేశ, విదేశీ పరిణామాల నడుమ రూ.5,500 మేర పడిపోయింది. ఇప్పుడు మళ్లీ పుంజుకుంటున్నది.

# మార్కెట్లకు అదానీ షాక్

### అమ్మకాల ఒత్తిడిలోకి మదుపరులు
### ఒక్కరోజే గ్రూప్ విలువ రూ.2.20 లక్షల కోట్లు ఆవిరి
### లంచం, నేరారోపణలతో 23% వరకు నష్టపోయిన కంపెనీల షేర్లు



సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి అదానీ గ్రూప్‌పై వచ్చిన దాదాపు రూ.2,240 కోట్ల (265 మిలియన్ డాలర్లు) లంచం ఆరోపణలు గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లను ఒక్కసారిగా కుదిపేశాయి. దీంతో అదానీ సంస్థల షేర్లన్నీ భీకర నష్టాలకు లోనయ్యాయి. ఫలితంగా ఈ ఒక్కరోజే రూ.2.20 లక్షల కోట్ల మదుపరుల సంపద ఆవిరైపోయింది. ఇది గత ఏడాది హిండెన్‌బర్గ్ రిపోర్ట్ కారణంగా గ్రూప్ సంస్థలకు వచ్చిన నష్టాల కంటే రెట్టింపునకుపైగా ఉండటం గమనార్హం. ఏడాది కనిష్ఠానికి..ఈ కేసులో అమెరికాలో గౌతమ్ అదానీపై అరెస్ట్ వారెంట్ జారీ కావడంతో మదుపరులు ఆయనకు చెందిన కంపెనీల నుంచి పెట్టుబడుల ఉపసంహరణకు దిగారు. దీంతో ఆయా కంపెనీల షేర్ల విలువ వేగంగా పడిపోయింది. ఇలా మొత్తం 10 సంస్థల మార్కెట్ విలువ రూ.2,19,878.35 కోట్లు కరిగిపోయింది. ఈ క్రమంలో గడిచిన కొన్ని వారాలుగా భారీగా పుంజుకున్న అదానీ గ్రూప్ షేర్లకు గురువారం పెద్ద దెబ్బే తగ్గిలినైట్టెంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ విలువ అత్యధికంగా 22 శాతానికిపైగా నష్టపోయింది.

### క్రెడిట్ రేటింగ్‌కు దెబ్బ

లంచాలకు సంబంధించి గౌతమ్ అదానీపై వచ్చిన నేరారోపణలు అదానీ గ్రూప్ క్రెడిట్ రేటింగ్‌ను ప్రభావితం చేస్తాయని క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ తెలిపింది. ఈ క్రమంలోనే ఇకపై అదానీ గ్రూప్ నిధుల సమీకరణకు వెళ్తే.. దాని సంస్థల ఆర్థిక స్థితిగతులను మదించేటప్పుడు ఆయా కంపెనీల్లోని పాలనాపరమైన అంశాలనూ తప్పకుండా లోతుగా పరిశీలిస్తామని గురువారం మూడీస్ స్పష్టం చేసింది. 'ముడుపులపై అదానీ గ్రూప్ చైర్మన్, ఇతర సీనియర్ అధికారులపై వచ్చిన నేరారోపణలు.. ఆ గ్రూప్ కంపెనీల రుణ పరపతిని దిగజారుస్తాయి' అని మూడీస్ రేటింగ్స్ పేర్కొన్నది.

### ఎల్ఐసీకి రూ.8,567 కోట్ల నష్టం

దేశీయ ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం ఎల్ఐసీకి గట్టి ఎదురుదెబ్బే తగిలింది. అదానీ గ్రూప్ సంస్థల్లో అత్యధికంగా పెట్టుబడులు పెట్టిన ఎల్ఐసీకి.. తాజా పరిణామాలతో ఏకంగా రూ.8,500 కోట్లకుపైగా నష్టం వాటిల్లింది మరి. ఏసీసీ లిమిటెడ్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్, అంబుజా సిమెంట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌లో 1.36 శాతం నుంచి 7.86 శాతం వరకు ఎల్ఐసీకి వాటాలున్నాయి. మంగళవారం స్టాక్ మార్కెట్ ముగిసే నాటికి రూ.54,861 కోట్లుగా ఉన్న అదానీ గ్రూప్ స్టాక్స్‌లో ఎల్ఐసీ పెట్టుబడులు.. గురువారం మార్కెట్ ముగిసే నాటికి రూ.46,294 కోట్లకు పరిమితమయ్యాయి.

### ఒత్తిడిలో ఫండ్స్

అదానీ గ్రూప్ సంస్థల్లో మ్యూచువల్ ఫండ్స్ కంపెనీలు రూ.43వేల కోట్లకుపైగా పెట్టుబడులను పెట్టాయి. దేశీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన 10 అదానీ గ్రూప్ సంస్థల్లో మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీకి చెందిన ఆస్తులు గత నెల అక్టోబర్ 31 నాటికి రూ.43,456 కోట్లుగా ఉన్నాయి. ఎన్‌డీటీవీ మినహా మిగతా అన్ని అదానీ సంస్థల్లో మ్యూచువల్ ఫండ్ కంపెనీలు ఇన్వెస్ట్ చేశాయి. దీంతో ప్రస్తుతం ఈ పెట్టుబడులన్నీ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.

### తప్పించుకోలేడు..

గౌతమ్ అదానీ, మరికొందరిపై వచ్చిన నేరారోపణలు తీవ్రమైనవేనని, వీటివల్ల అదానీ గ్రూప్‌నకు ఆర్థికంగా, పరపతిపరంగా ఇబ్బందులు తప్పకపోవచ్చని న్యాయ నిపుణులు చెప్తున్నారు. ఈ వ్యవహారంలో సెటిల్మెంట్‌కు అవకాశాలున్నా.. అమెరికా కోర్టులోనే అదానీ గ్రూప్ పోరాడాల్సి ఉంటుందని అంటున్నారు. ఈ క్రమంలోనే గత ఏడాది హిండెన్‌బర్గ్ కేసులో భారతీయ కోర్టుల నుంచి వచ్చిన ఉపశమనం మాదిరే అమెరికా కోర్టుల నుంచీ వస్తుందనుకోవద్దని, అక్కడి చట్టాలు చాలాచాలా కఠినంగా ఉంటాయని పేర్కొంటున్నారు. లంచాల ఆరోపణల నుంచి తప్పించుకున్నా.. క్రిమినల్ ఆరోపణల నుంచి బయటపడటం అంత ఈజీ కాదని తెలియజేస్తున్నారు. ఇదిలావుంటే ఈ కేసులో అవసరమైన అన్ని న్యాయపరమైన చర్యలు, సహాయం తీసుకుంటామని, ఇవన్నీ నిరాధార ఆరోపణలేనని అదానీ గ్రూప్ అధికార ప్రతినిధి ఒకరు అన్నారు.

# లాభాల బాటలో యాపిల్
# ఇండియా నికర లాభం ఎన్ని కోట్లంటే



ప్రపంచవ్యాప్తంగా యాపిల్ ఐ ఫోన్లకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. ముఖ్యంగా భారతదేశంలోని ఎగువ మధ్యతరగతి యువత యాపిల్ ఫోన్లను వాడడానికి ఇష్టపడుతూ ఉంటారు. అలాగే భారత ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా యాపిల్ ఫోన్లను భారతదేశంలోనే రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో 2024 ఆర్థిక సంవత్సరంలో యాపిల్ ఇండియా కళ్లు చెదిరే లాభాలను ఆర్జించింది. యాపిల్ ఇండియా లాభాల తాజా నివేదికల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. యాపిల్ ఇండియా మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.67,121.6 కోట్ల ఆదాయాన్ని నివేదించింది . ఐఫోన్ అమ్మకాలు పెరిగినందు వల్ల అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే 36 శాతం పెరిగింది. 2023 ఆర్థిక సంవత్సరంలో వార్షిక లాభం రూ.2,229 కోట్ల నుంచి 2024 ఆర్థిక సంవత్సరానికి రూ.2,745 కోట్లకు పెరిగింది. టోఫ్లర్ షేర్ చేసిన కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం ఈ విషయం స్పష్టం అయ్యింది. తాజా జూలై-సెప్టెంబర్ త్రైమాసికంతో సహా యాపిల్ ఐఫోన్ అమ్మకాలను పరిగణలోకి తీసుకుంటే ఈ విషయం తెలుస్తుందని నిపుణులు చెబుతున్నారు. 2023 ఆర్థిక సంవత్సరంలో యాపిల్ ఆదాయం భారీగా 47.8 శాతం పెరిగి రూ.49,321 కోట్లకు చేరుకుంది. యాపిల్ 2025 ఆర్థిక సంవత్సరంలో ఐఫోన్‌లు, మ్యాక్, ఐ ప్యాడ్, వేరబుల్స్‌తో పాటు ఇతర సేవలతో యాపిల్ ఇండియా దాదాపు 11 బిలియన్ల డాలర్ల విక్రయాలను ఆర్జించే అవకాశం ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అయితే రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌కి సమర్పించిన వివరాల ప్రకారం యాపిల్ ఇండియాకు సంబంధించిన ఆదాయాలు ఇప్పటికీ సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ కంటే తక్కువగా ఉన్నాయి. సామ్‌సంగ్ 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.1.03 ట్రిలియన్ల అమ్మకాలను సాధించింది. అంతకు ముందు సంవత్సరంలో రూ.98,924 కోట్లుగా ఉంది. సామ్‌సంగ్ 2024 ఆర్థిక సంవత్సరంలో సామ్‌సంగ్ లాభం రూ.8,188 కోట్లుగా ఉంటే అంతకు ముందు సంవత్సరంలో ? 3,452 కోట్ల నుంచి రెట్టింపు అయింది. ఐఫోన్ అమ్మకాలతో పాటుగా యాపిల్ సంస్థ పీసీ డీల్స్‌లో కూడా పెరుగుదలను చూస్తోంది. పెద్ద ఇన్ఫోటైన్‌మెంట్ డిస్‌ప్లేల ఆవశ్యకత ఆధారంగా ఐప్యాడ్‌ల పెరుగుదలను చూస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో యాపిల్ బాగా రాణిస్తోందని నిపుణులు చెబుతున్నారు. ఐఫోన్ షిప్‌మెంట్‌లు గత కొన్ని సంవత్సరాలుగా మంచి వృద్ధిని నమోదు చేశాయి. 2023లో 9.7 మిలియన్లకు చేరుకుంది. 2024లో 12 మిలియన్లకు పైగా చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు.

## టాప్‌గేర్‌లో ద్విచక్ర వాహనాల విక్రయాలు

# మార్కెట్‌కు బూస్ట్ ఇచ్చిన పండగల సీజన్



దేశంలో ద్విచక్ర వాహనాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. నేటి కాలంలో బైక్ ప్రతి ఒక్కరికీ కనీస అవసరంగా మారింది. విద్యార్థులు, మహిళలు, పెద్దలు తమ అవసరాలకు తగినట్టుగా వీటిని కొనుగోలు చేస్తున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో ద్విచక్ర వాహనాల రిటైల్ అమ్మకాలు 11 నుంచి 14 శాతం వృద్ధిని సాధించాయి. ముఖ్యంగా పండగల సీజన్ లో చాలామంది మోటారు సైకిళ్లను కొనుగోలు చేశారు. పండగ సమయంలో వాహనాలు కొనుగోలు చేయడం మంచిదనే సెంటిమెంట్ తో పాటు వివిధ కంపెనీలు అందించిన ఆఫర్లు, తగ్గింపులు దీనికి కారణంగా మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. మన దేశంలో అక్టోబర్ 3 నుంచి నవంబర్ 13 వరకూ పండగల సీజన్ నడిచింది. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలన ప్రజలు పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. దీంతో దాదాపు 14 శాతం వృద్ధి నమోదైంది. వాహనాల విక్రయాలు భారీగా పెరగడానికి ప్రధాన కారణం పండగలు. మన దేశంలో పండగలకు చాలా ప్రత్యేకత ఉంటుంది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులను ఇంటికి ఆహ్వానించి ఘనంగా జరుపుకొంటాం. అదే సమయంలో కొత్త వస్తువులను కొనుగోలు చేయడం మన సంప్రదాయం. దాని వల్ల మంచి జరుగుతుందని, పండగ సంతోషం గుర్తుండిపోతుందని నమ్ముతారు. ద్విచక్ర వాహనం అనేది నేడు కనీస అవసరంగా మారింది. ఇది లేకపోతే రోజు వారీ పనులు ముందుకు సాగడం లేదు. నేటి ఉరుకులు, పరుగుల జీవితంలో వేగంగా పనులు చేసుకోవడం చాలా అవసరం. దీంతో ప్రతి ఒక్కరూ వీటి కొనుగోలుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పండగ సీజన్ లో పాసింజర్ ద్విచక్ర వాహనాల రిటైల్ అమ్మకాలు 6 శాతం పెరిగాయి. మొత్తం 6.5 లక్షల యూనిట్ల విక్రయాలు జరిగాయి. అయితే పండగ సీజన్ లో రిటైల్ అమ్మకాలు బాగున్నప్పటికీ అధిక ఇన్వెంటరీ స్థాయితో పరిశ్రమ టోకు వాల్యూమ్ వృద్ధిని తగ్గించింది. ఇటీవల ముగిసిన పండగల సీజన్ ఆటోమోటివ్ పరిశ్రమకు ఉల్లాసాన్నిచ్చింది. చాలా విభాగాలలో వాహనాల విక్రయాలు జోరుగా సాగాయి. వాణిజ్య వాహనాలను మినహాయించి మిగిలినవి బలమైన పురోగతి సాధించాయి. గతేడాది అక్టోబర్ నెలలో 18.96 లక్షల యూనిట్లు అమ్ముడు కాగా.. ఈ సారి14.20 శాతం పెరిగాయి. మొత్తం 21.64 లక్షల యూనిట్లను వివిధ కంపెనీలు విక్రయించాయి. కార్లు, ఎస్ యూవీలతో పాటు ద్విచక్ర వాహనాల విక్రయాలు అత్యధిక స్థాయికి వెళ్లాయి. సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ (ఎస్ఐఏఎం) నివేదిక ప్రకారం.. ఒక్క అక్టోబర్ నెలలోనే 3.93 లక్షల వాహనాలు అమ్ముడయ్యాయి. ద్విచక్ర వాహనాల పరిశ్రమకు పండగ సీజన్ కలిసి రావడంతో తయారీదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా దేశంలో ద్విచక్ర వాహనాలకు పెరుగుతున్న డిమాండ్ ను ఈ అమ్మకాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

# ఓటమి నేర్పే పాఠం








జీవితంలో ఓడిపోతే.. ఎవరేంటో తెలుస్తుంది. నువ్వేంటో అర్థమవుతుంది. ప్రపంచం ఏమిటో తెలిసొస్తుంది. విజయం అనే పదార్థానికి ఓటమి కొత్త రుచిని అందిస్తుంది. ప్రతీ ఎదురుదెబ్బ.. మళ్లీ పుంజుకోవడానికి అవసరమైన అవకాశాన్ని ఇస్తుంది. అంతకుముందుతో పోలిస్తే గొప్పగా నిలవడానికి దోహదం చేస్తుంది. ఓటమి ఎరుగని వ్యక్తితో పోలిస్తే.. వైఫల్యాలతో పడిలేచిన మనిషే దృఢంగా ఉంటాడు. అందుకే ఓటములకు బెంబేలెత్తిపోకండి. పరాజయాలను గుండెకు హత్తుకోండి. ఫెయిల్యూర్ నేర్పిన పాఠం ఒంటబట్టించుకుంటే.. జీవన సమరంలో అంతిమ విజేత మీరే! 'విజయం వరించినప్పుడు సంబురాలు చేసుకోవడం మంచిదే! కానీ, ఓటమి పాఠాలు నేర్చుకోవడం అంతకంటే ముఖ్యం' అంటాడు మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, వితరణశీలి బిల్ గేట్స్. విజయవంతైన ఏ వ్యక్తి కథయినా సాదాసీదాగా సాగిపోదు. అందులో వాళ్లు ఎదుర్కొన్న అవమానాలు, గాయాలు, కష్టాలు, వేదన, మానసికంగా నలిగిపోవటాలు.. ఇలా ఎన్నెన్నో అనుభవాలు కనిపిస్తాయి. జీవితంలో ఎదురైన పరాజయాలే తమకు అద్భుతమైన తెలివితేటలు నేర్పాయనీ, తర్వాత ప్రయాణంలో తారసపడిన ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే శక్తియుక్తులు ఇచ్చాయనీ విజేతల మాట! ఉలి దెబ్బలు ఓర్చుకున్న శిల.. అందమైన శిల్పంగా మారినట్టు, ఓటమి నేర్పిన పాఠాలు.. మనిషిని ఉన్నతుడిగా, అజేయుడిగా నిలబెడతాయన్నమాట! ఏదో ఒక రూపంలో ప్రతిఘటన ఎదురుకాకపోతే.. జీవితంలో మజా రాదు. ఎన్నో కోతలకు గురైతే గానీ వజ్రం విలువ పెరగదు! తీవ్రమైన యాతనలు ఎదురైనా తట్టుకున్నప్పుడే మన విలువ అపరిమితంగా పెరుగుతున్నది సత్యం.

## ఏది విజయం? ఏది అపజయం?

పరీక్షల్లో తక్కువ గ్రేడ్ రావడం, పరీక్ష తప్పటం, ఇంటర్వ్యూకి పిలుపు రాకపోవడం, వచ్చినా ఉద్యోగం పొందలేకపోవడం, వృత్తివ్యాపారాల్లో ఎదురీతలు, కష్టానికి తగిన ప్రతిఫలం పొందకపోవడం, జీవితంలో అగచాట్లు.. ఇవన్నీ వైఫల్యాలు అనుకోవచ్చు. ప్రఖ్యాత విశ్వవిద్యాలయంలో సీటు రావడం, క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో భారీ వేతనంతో ఉద్యోగం పొందడం, కెరీర్‌లో ఊహించనంతగా ఎదగడం, సవాళ్లు ఎదురైనా మీ నిజాయతీని కాపాడుకోవడం, కీర్తి ప్రతిష్ఠలు పొందడం, అందరి ఆదరాభిమానాలు సంపాదించడం, మరిన్ని అవకాశాలను అందుకోవడం ఇవన్నీ గెలుపుబాటలో మైలురాళ్లుగా చెప్పుకోవచ్చు. వైఫల్యం వచ్చినంత మాత్రాన జీవితం ముగిసినట్టుకాదు. ఒక్క విజయంతో అన్నీ సాధించానని అనుకోవడం ఎలా తప్పో.. ఒక్క అపజయంతో అన్నీ కోల్పోయానని కుంగిపోవడమూ సమంజసం కాదు. అయితే ఓటమి మొదట నిరాశకు గురిచేస్తుంది. అయినవారు కూడా చులకనగా చూస్తారన్న భావన కలిగిస్తుంది. ఆ ఆవేదనలోనే కూరుకుపోతే బతుకు పరుగు అక్కడితో ఆగిపోతుంది. లోతుగా ఆలోచిస్తే.. ప్రతి ఓటమీ ఓ అద్భుతమైన పాఠం చెబుతుంది. మిమ్మల్ని ఆలోచింపజేస్తుంది. పరిస్థితులను అవలోకనం చేసుకోమని బోధ చేస్తుంది. అందుకు తగ్గట్టుగా మిమ్మల్ని మీరు తీర్చిదిద్దుకోవాలని హెచ్చరిస్తుంది. ఉదాహరణకు ఒకసారి బ్రేక్ దెబ్బతిని బైక్ పైనుంచి పడిపోయామని అనుకోండి. ఆ తర్వాత నుంచి బైక్ ఎక్కిన ప్రతిసారీ.. బ్రేకులు సరిగ్గా పడుతున్నాయో లేదో చెక్ చేసుకోవడం అలవాటుగా మారుతుంది. ఇంటి గుమ్మానికి తల కొట్టుకుంటే, ఇకపై జాగ్రత్తగా నడవాలని గ్రహిస్తాం. గుమ్మం దాటిన ప్రతిసారీ.. తెలియకుండానే తలొంచుకుంటాం. ఓటమి నేర్పిన పాఠమే కదా ఇది. అయితే వాటిని గుర్తించి, అందుకు తగ్గట్టుగా నడుచుకుంటేనే ఓటమి మనల్ని గెలుపు తీరాలకు చేరువ చేస్తుంది. లేకపోతే.. జీవితంలో ముందుకు వెళ్లడం అసాధ్యమవుతుంది. ఓ వ్యక్తి పిండి వ్యాపారం చేసేవాడు. అందులో రాణించలేకపోయాడు. పశ్చిమ గాలులు విపరీతంగా వీయడం వల్ల పిండి గాలికి ఎగిరిపోయేది. మరోవైపు ఉప్పు వ్యాపారం చేసే వ్యక్తి లాభాలు గడించాడు. ఈ విషయం తెలిసిన మొదటి వ్యక్తి మనసు మార్చుకుని తనూ ఉప్పు వ్యాపారం చేద్దామనుకున్నాడు. ఉత్సాహంగా రంగంలోకి దిగాడు. అప్పటికి వర్షకాలం రావటంతో వానకు మొత్తం ఉప్పు కరిగిపోయి వ్యాపారంలో నష్టం వచ్చింది. పనిని ఎంచుకోవటంలో లోపమే ఇక్కడ వైఫల్యానికి కారణం. ఆఫ్రికాలో తమకు మార్కెట్ ఉంటుందో, లేదో తెలుసుకోవాలని ఓ సంస్థ ఇద్దరు సేల్స్‌మెన్‌లను అక్కడికి పంపింది. ఒకరు తూర్పు తీరానికీ, మరొకరు పశ్చిమ తీరానికీ వెళ్లారు. ఇద్దరూ ప్రాథమికంగా సర్వే చేసి తమ నివేదికలను సంస్థ యజమానికి పంపారు. 'ఇక్కడ ఒక్కరు కూడా షూ ధరించటం లేదు. ఇక్కడ అసలు మార్కెట్టే లేదు' అని మొదటి వ్యక్తి తన సర్వే సారాంశాన్ని పేర్కొన్నాడు. రెండో వ్యక్తి అందుకు భిన్నంగా 'ఇక్కడ షూ ధరించే వ్యక్తులు ఎవరూ లేరు. మనకు మార్కెట్ బ్రహ్మాండంగా ఉంటుంది. వెంటనే ఇన్వెంటరీ పంపండి' అన్నాడు. మనం చూసే దృష్టి కోణాన్ని బట్టి పరిస్థితులు ఉంటాయి! ఇద్దరిలో ఒకరు ఇక్కడ పరిస్థితులు మార్చలేమని భావిస్తే, మరొకరు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని గుర్తించాడు. గెలుపు, ఓటమి సహజం అనే వైఖరి ఉన్నవాళ్లు మొదటి రకం సాధారణ మనుషులు. ప్రతికూల పరిస్థితుల్లోనూ అనుకూలతను దర్శించగలిగిన వాడు రెండో వ్యక్తి తరహా మనిషన్నమాట! 'వైఫల్యం అంటే నేర్చుకోవడంలో తొలి ప్రయత్నం' అంటారు ఏపీజే అబ్దుల్ కలాం. ఓడిపోతామన్న భయం మనిషిని గెలుపునకు దూరం చేస్తుంది. అదే ఓటమిని స్వీకరించగల నైతిక ట్కస్థైర్యం ఉంటే.. గెలుపు బావుటా ఎగురవేయడం పెద్ద కష్టమేం కాదనిపిస్తుంది.

## ఓటమి అంటే..

వైఫల్యం వచ్చిందంటే మీరు ఓడిపోయినట్టు కాదు. విజయం కోసం మీరు తాపత్రయపడుతున్నారని! విజయం వరించలేకపోవడానికి కారణాలు అనేకం ఉంటాయి. మీరు పనిచేసే విధానంలో ఏదో లోపం ఉండొచ్చు. విజయాన్ని అందుకునేంత శక్తిసామర్థ్యాలను, సమయాన్ని వెచ్చించి ఉండకపోవచ్చు. అంతమాత్రానికే.. 'మనతో కాదు' అని తోకముడిస్తే గెలుపు అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది. మరో రకంగా ప్రయత్నించి చూడండి! మరింత సమయం వెచ్చించండి. మరింత లోతుగా అర్థం చేసుకుంటే.. ఓటమి ఎంత ఎరుకతో ఉండాలో చెబుతుంది. ఆ దిశగా ప్రయత్నిస్తే విజయపథం కనిపిస్తుంది. ఉదాహరణకు శాస్త్రవేత్తలు చేసే ప్రతి ప్రయోగం విజయవంతమైతే.. సైన్స్‌లో ఇన్ని ఆవిష్కరణలకు ఆస్కారం ఉండేది కాదేమో! ప్రయోగాల్లో వైఫల్యమైన ప్రతిసారీ వాళ్లు మరో కొత్త ఆవిష్కరణకు నాంది పలికారు. మీ ఆలోచనలను 'రీ డైరెక్ట్' చేసుకోవడం వల్ల.. మరిన్ని ఆప్షన్లు ఎదురవుతాయి. కొత్త మార్గంలో ప్రయాణించగలుగుతారు. ఓటమి పాలైనంత మాత్రాన మీరు ఆత్మగౌరవాన్ని కోల్పోయినట్టు కాదు. మళ్లీ కొత్తగా ప్రయత్నించటానికి ధైర్యాన్ని పోగు చేసుకున్నారన్నమాట!! ఒక ఇంటర్వ్యూలో ఎంపిక కానంత మాత్రాన మీరు పనికిమాలిన వాళ్లు కాదని గ్రహించాలి. ఆ అపజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని మీ నైపుణ్యాలను నిజాయతీగా విశ్లేషించుకోవాలి. అప్పుడు గతంలో కన్నా గొప్ప అవకాశం మీ తలుపు తడుతుంది. ఓడిపోవటం అంటే మీకేదీ మిగలలేదని కాదు. కొత్తదారులలోకి మీరు అడుగుపెట్టవలసిన సమయం వచ్చిందని తెలుసుకోండి. పట్టుదల, ఏకాగ్రతతో ముందుకు వెళ్లండి. ఓడిపోవటం అంటే ప్రయత్నాన్ని ఆపేయమని కాదు. మరింత శక్తిని వెచ్చించి కష్టపడవలసిన అవసరం ఉందన్న సూచన అది. కొన్ని సంవత్సరాల పాటు అహోరాత్రులు కష్టపడితే గానీ విజయం సాధ్యం కాని సివిల్ సర్వీసు పరీక్షల్లో నాలుగోసారి, ఐదోసారి విజయం సాధిస్తున్నవారు ఎంతమంది లేరు. వాళ్లంతా తొలి ప్రయత్నాల్లో విఫలమైన వారేగా! ఓడిపోయారంటే మీరు సాధించలేరని కాదు. ఓర్పు, పట్టుదలతో మరింత ప్రయత్నించాలని అర్థం. ఒక మార్గంలో ఎదురయ్యే అపజయం.. ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకునేందుకు సిద్ధంగా ఉండమని సూచన చేస్తుంది. ఓడిపోయారంటే మీరు బలహీనులని కాదు. మరింత బలం పుంజుకోవాలన్నమాట! వరుస ఓటములు ఎదురైతే.. మీ జీవితం వృథా అని భావించొద్దు. మళ్లీ కొత్తగా ప్రారంభించటానికి ఓ సాకు దొరికిందని సంతోషించాలి. ఓడిపోయారంటే మీకు అవకాశం తప్పిపోయినట్టు కాదు. మీకు రెక్కలు ఎగరటానికి సిద్ధమవుతున్నాయని భావించాలి. మొత్తంగా ఓటమి అంటే గెలుపు వాయిదా పడటం మాత్రమే! ఆ గెలుపు తీరం చేరే దాకా అలుపెరగని పోరాటం కొనసాగించాల్సిందే! ఓటమి నేర్పిన గుణపాఠం.. గెలుపు పాఠాన్ని చెబుతుంది. జీవితంలో గెలిచినప్పుడు మనమే కాదు. ఎవరైనా సంతోషంగానే ఉంటారు. ఓడిపోయినప్పుడు కూడా నిబ్బరంగా ఉండటం, ధైర్యంగా వ్యవహరించటం ఎలాగో తెలిసి ఉండాలి. వైఫల్యాన్ని హుందాగా స్వాగతించ గలిగితే.. గెలుపు వంగి వంగి సలాములు చేస్తుంది. అందుకే వైఫల్యం ఎదురైనప్పుడు లక్షసార్లు ధన్యవాదాలు చెప్పండి. ఇతరుల నుంచి మీ వృత్తికి సంబంధించిన విషయాలు నేర్చుకోండి. ఇతరుల వైఫల్యాల నుంచి మీరు పాఠాలు నేర్చుకోగలిగితే తెలివైన వారు అనిపించుకుంటారు. వైఫల్యాలు మీ తలుపు తడుతున్నాయంటే, మీరు కొత్త పాఠాలు నేర్చుకుంటున్నారని భావించండి. ఆ పాఠాల వల్ల అచిర కాలంలోనే మీరు అద్భుతమైన విజయాన్ని అందుకోగలుగుతారు.

## విజయం సాధించాలంటే..

ఓటమి పాలైనప్పుడు ఎవరిని వాళ్లు నిందించుకుంటారు. ఇంట్లోవాళ్లు సరేసరి. కానీ, మీ అంతర్గత శత్రువులను జయించండి. సంకోచం, అనుమానం, ఆత్మన్యూనతా భావం, సెల్ఫ్ పిటీ అనేవి నాలుగు అంతర్ శత్రువులు. అవి లోపల నుంచి దాడి చేసి మిమ్మల్ని ఎదగనివ్వవు. ఆత్మవిశ్వాసంతో సంకోచాన్ని జయించండి. పరిపూర్ణ విశ్వాసంతో అనుమానాన్ని అధిగమించండి. సమతౌల్యంతో ఆత్మన్యూనతను ఎదుర్కోండి. స్వీయ క్రమశిక్షణతో సెల్ఫ్ పిటీని తరిమికొట్టండి. అన్నిటినీ మించి గతంలో ఉండిపోవద్దు. భవిష్యత్తులో విహరించొద్దు. వర్తమానంలో జీవించాలి. గతంలో ఎదురైన చేదు అనుభవాలు మన ఉత్సాహాన్ని చంపేస్తాయి. అలాగే భవిష్యత్తు పట్ల భయం అవరోధాలను ఎదుర్కొనే అవకాశాన్ని అడ్డుకుంటుంది. ఎవరు కాలాన్ని సద్వినియోగం చేసుకుంటారో వాళ్లు సత్ఫలితాలను సాధించగలుగుతారు. స్ఫూర్తినిచ్చే వ్యక్తుల కథలు చదవడం వల్ల ఉత్సాహం పొందొచ్చు. అలాగని విజయగాథలు చదువుతూ.. వాళ్లు సాధించిన దానికి మనం రొమ్ము విరుచుకోవాల్సిన పనిలేదు. ఓడిపోయిన వ్యక్తుల కథలు చదివితేనే.. ఓటమి తత్వం బోధపడుతుంది. విజేతల గాథలు సందేశాన్నిస్తాయి. ఓటమిపాలైన వ్యక్తుల కథలు గెలవడానికి కొత్త మార్గాలను నిర్దేశిస్తాయి. చివరిగా, పరాజయం అంటే ప్రయత్నించటంలో విఫలం కావటం. అంతే తప్ప అసలు ప్రయత్నించకపోవటం కాదు. ఈ సత్యాన్ని గ్రహించి మీ అదృష్టాన్ని మీరే పునర్ లిఖించుకోండి.

## చీమ చెప్పే సత్యం...

మీరెప్పుడైనా చీమల కదలికలను గమనించారా? వాటికి అంతరాయం కలిగించి చూడండి. అవి పక్కకు తొలిగి ముందుకు వెళ్లాటానికి ప్రయత్నిస్తాయే తప్ప ప్రయాణం ఆపవు. చీమలబారుకు అడ్డంగా ఓ చిన్నకర్రను అడ్డుపెడితే.. చీమలు తమ మార్గాన్ని మార్చుకొని కుడివైపు వెళ్తాయి. మరో కర్ర అడ్డం పెడితే.. అవి మళ్లీ కుడివైపు మళ్లుతాయి. ఇంకోసారి అడ్డుకోవటానికి ప్రయత్నించినప్పుడు వాటికి అర్థమైపోతుంది. ఈసారి అవి అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తాయి. అవి ఏ వైపూ తిరగకుండా.. కర్రపైకి ఎక్కి ప్రయాణించడం మొదలుపెడతాయి. వాన వచ్చినప్పుడు పక్షులు ఆశ్రయం కోసం చూస్తే, గద్దలు మేఘాలను దాటి పైకి ఎగురుతాయి. ఓటములు ఎదుర్కోవాలే కానీ, వాటి నుంచి పారిపోవద్దు. ఓటమిని ఢీ కొడితే.. విజయం తథ్యం.

## ఆర్థర్ ఆదర్శం...

ప్రసిద్ధ టెన్నిస్ ఆటగాడు ఆర్థర్ యాష్‌కు 1983లో గుండె సర్జరీ జరిగింది. ఆ సందర్భంగా అతనికి అందించిన రక్తం ఇన్‌ఫెక్షన్ కావడంతో ప్రాణాంతకమైన ఎయిడ్స్ వ్యాధి సోకింది. అతను మరణానికి చేరువయ్యాడు. అభిమానులకు గుండె పగిలినంత పనైంది. 'ఇంత దరిద్రమైన వ్యాధి మీకే రావాలా? భగవంతుడు మిమ్మల్నే ఎందుకు ఎంచుకున్నాడు?' అని కన్నీళ్లు పెట్టుకున్నారు. 'ఎందుకు ఎంచుకోకూడదు?' అని వాళ్లను తిరిగి ప్రశ్నించాడు ఆర్థర్. 'ప్రపంచ వ్యాప్తంగా 5,00,00,000 చిన్నారులు టెన్నిస్ ఆడాలని కోరుకుంటున్నారు. 50,00,000 మంది టెన్నిస్ నేర్చుకుంటున్నారు. 5,00,000 వృత్తిపరమైన శిక్షణ పొందుతున్నారు. 50,000 మంది సర్క్యూట్‌కి వస్తారు. 5,000 మంది తర్వాతి దశకు చేరుకుంటారు. అందులో వడపోత తర్వాత 500 మంది మిగులుతారు. 50 మంది గ్రాండ్‌శ్లామ్‌కి చేరతారు. నలుగురు సెమీఫైనల్ దాకా వెళతారు. ఫైనల్‌కి ఇద్దరు చేరతారు. ఒకే ఒక్కరు గెలుస్తారు. నేను విజేతగా కప్పు అందుకున్నప్పుడు%ా% 'నేనే ఎందుకు?' అని దేవుణ్ని ప్రశ్నించలేదు. అప్పుడు 'నేనే ఎందుకు?' అని అడగనప్పుడు.. ఇప్పుడు 'నాకే ఎందుకు ?' అని అడగటం న్యాయమా? అన్నాడు ఆర్థర్. ఇది నిజంగా ఆలోచించవలసిన అంశం. చిన్న చిన్న ఓటములకే కుంగిపోయి ఆత్మహత్యలకు సిద్ధపడుతున్న వారు ఈ టెన్నిస్ స్టార్ నుంచి ఎంతో నేర్చుకోవాలి. జీవితంలో పరిస్థితులు సానుకూలంగా లేవని ఆవేదనకు గురయ్యే ప్రతి ఒక్కరికీ ఆర్థర్ ఆదర్శం.

## ఓడి గెలిచిన వాళ్లెందరో..

నేడు మనం విజేతలని ఆరాధిస్తున్న ఎందరో తొలిరోజుల్లో పరాజయం చవిచూసిన వాళ్లే. వారిలో క్రీడాకారులు, రాజకీయ ఉద్దండులు, వ్యాపారవేత్తలు, కవులు, కళాకారులు ఎందరో కనిపిస్తారు. వాళ్లు కోరుకున్న ఫలితాలు రాకపోయినా, 'నీ వల్ల కాద'ని ఇతరులు వెనక్కి లాగినా.. రాజీపడలేదు. చిన్నచిన్న ఓటములకు కుంగిపోలేదు. మళ్లీ మళ్లీ శక్తి కూడదీసుకొని లంఘించారు. ఓటమిని జయించి.. గెలుపు శిఖరాలను అధిరోహించారు. చరిత్ర పుటలను తిరగేస్తే.. అలాంటి వారెందరో కనిపిస్తారు. వారిలో కొందరిని ఇక్కడ ప్రస్తావించుకుందాం.. ఆపిల్ సంస్థ సహ వ్యవస్థాపకుడు స్టీవ్‌జాబ్స్‌ను 1985లో ఆ సంస్థ నుంచి బయటికి పంపారు. 1990లో ఆ సంస్థ దాదాపు దివాళా తీసే స్థితికి చేరుకుంది. మళ్లీ 1997లో స్టీవ్ ఆపిల్ సీఈవోగా మళ్లీ బాధ్యతలు చేపట్టాడు. తరవాతి సంగతి మనకు తెలిసిందే! వాల్ట్ డిస్నీలో సృజనాత్మకత, ఊహాబలం తక్కువని పేర్కొంటూ 'సిటీ స్టార్' అనే ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నుంచి అతణ్ని తొలగించారు. దిగ్గజ దర్శకుడు స్పీల్ బర్గ్‌కూ చేదు అనుభవాలు లేకపోలేదు. యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియాకు అనుబంధంగా ఉన్న స్కూల్ ఆఫ్ సినిమాటిక్ ఆర్ట్స్ స్పీల్‌బర్గ్‌ని మూడుసార్లు తిరస్కరించింది. నాలుగో ప్రయత్నంలో అతనికి ప్రవేశం లభించింది. వాల్ట్ డిస్నీ, స్పీల్ బర్గ్ ఎంతటి సృజనాత్మకత కలిగిన వ్యక్తులో ప్రపంచమంతా తెలిసింది కదా! హైస్కూల్‌లో ఉండగా మైఖెల్ జోర్డాన్‌ను బాస్కెట్ బాల్ ఆటకు పనికిరాడని టీమ్ నుంచి బయటికి పంపారు. కానీ, అతను ఆ క్రీడలో ప్రపంచ ప్రఖ్యాత చాంపియన్‌గా నిలిచాడు. ఎగిరే యంత్రాన్ని కనుగొనడం అసాధ్యమని రైట్ సోదరులను ఎందరో చులకనగా చూశారు. ఆ మాటలకు వాళ్లు కుంగిపోయి ఉంటే.. విమానం ఆవిష్కరణ ఎప్పటికి జరిగి ఉండేదో! ప్రఖ్యాత నవలా రచయిత స్టీఫెన్‌కింగ్ మొదటి నవల 'కేరీ'ని దాదాపు 30 మంది ప్రచురణకర్తలు బాగాలేదంటూ వెనక్కి పంపారట. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక కాపీలు అమ్ముడైన నవలల్లో ఒకటిగా కీర్తి మూటగట్టుకున్న 'హారీపాటర్' నావెల్‌ను మొదట 12 మంది పబ్లిషర్స్ 'ఛీ' కొట్టారట. అబ్రహం లింకన్ అమెరికా అధ్యక్షుడు కాకముందు ఎన్నో వైఫల్యాలను చవిచూశాడు. ఐన్‌స్టీన్‌కు చదువు రాదని బడి నుంచి బయటికి పంపారు. తర్వాత రోజుల్లో కూడా అనేక యూనివర్సిటీలు ఆయనకు ప్రవేశం ఇవ్వలేదు. థామస్ ఎడిసన్ బల్బును కనుగొనడానికి ముందు వెయ్యి వైఫల్యాలను చవిచూశాడు. ప్రఖ్యాత శాస్త్రవేత్త మేరీ క్యూరీకి పోలాండ్ యూనివర్సిటీలో అడ్మిషన్ దొరకలేదు. దీంతో ఆమె ఫ్రాన్స్‌కు వెళ్లాల్సి వచ్చింది. ఇలా తరచి చూస్తే.. ఎందరో వ్యక్తులు శక్తులుగా ఎదగడానికి ముందు పతనం లోతులు చూసిన వాళ్లే అని తెలుస్తుంది. పాతాళానికి పడిపోయామని వాళ్లు కుంగిపోయి ఉంటే.. చరిత్రలో వాళ్ల ప్రస్తావన ఉండేది కదా కదా! ఓడిపోయారంటే మీరు సాధించలేరని కాదు. గెలుపు కోసం మరింత ప్రయత్నించాలని అర్థం. అపజయం పొందారంటే మీకు అవకాశం తప్పిపోయినట్టు కాదు. మీకు రెక్కలు ఎగరటానికి సిద్ధమవుతున్నాయని భావించాలి. ఫెయిల్యూర్ అంటే మీకేదీ మిగలలేదని కాదు. కొత్తదారులలోకి మీరు అడుగుపెట్టవలసిన సమయం వచ్చిందని తెలుసుకోండి. పట్టుదల, ఏకాగ్రతతో ముందుకు వెళ్లండి.

# అదానీ దుమారం




ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అత్యంత సన్నిహితుడైన గౌతమ్ అదానీకి అగ్రరాజ్యమైన అమెరికా అరెస్టు వారంట్ జారీచేయడంతో ఇండియాలో రాజకీయ దుమారం చెలరేగింది. భారతదేశంలో విద్యుత్తు ప్రాజెక్టుల కోసం రాజకీయ పెద్దలకు ముడుపులు ఇచ్చారనీ, పెట్టుబడుల సేకరణ సందర్భంగా నిజాలు దాచిపెట్టారనేవి అదానీపై ప్రధానమైన ఆరోపణలు. ఇవి అమెరికా చట్టాల ప్రకారం నేరాలనీ, వీటి ఉల్లంఘన ఎక్కడ జరిగినా తమ న్యాయవ్యవస్థ వదిలిపెట్టదనీ అమెరికా అంటున్నది. భారత కుబేరుడిని ప్రపంచ పెద్దన్న అమెరికా జైలుకు పంపేందుకు సిద్ధమైందన్న వార్త మన దేశంలో సహజంగానే ప్రకంపనలు సృష్టించింది. స్టాక్‌మార్కెట్ కుప్పకూలింది. ముఖ్యంగా అదానీ గ్రూప్ షేర్లు దారుణంగా దెబ్బతిన్నాయి. ఒక్కరోజులోనే కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. అదానీ విషయమై పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీలు హంగామా చేస్తున్నాయి. ఇది టీ కప్పులో తుఫానులా సమసిపోతుందా? లేక పైకప్పులు ఎగరగొట్టే వాయుగుండమవుతుందా? అనేది ఇదమిద్ధంగా చెప్పలేం. మోదీ ప్రాపకంలోనే వివాదాస్పద పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచ కుబేరుడయ్యారన్న సంగతి మరువరాదు. ఏది ఎలా ఉన్నప్పటికీ అదానీ గ్రూప్ సంస్థలకు హిండెన్‌బర్గ్ ఉదంతాన్ని మించిన నష్టాన్ని అమెరికా అరెస్టు వారంటు కలిగించిందని చెప్పక తప్పదు. అదానీ ప్రతిధ్వనులు మన రాష్ట్రంలోనూ వినిపించాయి. అదానీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఢిల్లీలో నిప్పులు చెరుగుతుంటే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అదే అదానీకి ఎర్రతివాచీ పరచి స్వాగతిస్తుండటం విస్మయం కలిగించింది. ఇప్పుడు అమెరికా వారంటు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అదానీతో జరిపిన సయ్యాటలపైకి అందరి దృష్టి మరోమారు మళ్లింది. వివాదాస్పద పారిశ్రామికవేత్త రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు ఇదివరకూ ప్రయత్నాలు జరుపకపోలేదు. రాష్ట్రంలో 20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ కోసం అదానీ గ్రూప్ వస్తే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సున్నితంగా తిరస్కరించడం తెలిసిందే. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. అధిష్ఠానం వైఖరికి భిన్నంగా అదానీపై ప్రత్యేకాభిమానం ప్రదర్శించడం విడ్డూరం. ప్రస్తుత వివాదాలు ముసురుకున్న వేళ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మసమర్థనలో పడింది. అందులో భాగంగానే అదానీ ఇచ్చిన విరాళంపై యూటర్న్ తీసుకున్నది. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ.100 కోట్ల విరాళం తిరస్కరిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హడావుడిగా ప్రకటించారు. అదానీతో సహా ఏ సంస్థ నుంచీ తెలంగాణ సర్కారు విరాళాలు తీసుకోలేదని మీడియా సాక్షిగా వివరణ ఇచ్చుకున్నారు. అధిష్ఠానం అల్టిమేటంతోనే ఆయన అందుకు సిద్ధమయ్యారనేది తెలుస్తూనే ఉంది. అంతటి ఇరకాటంలోనూ విపక్ష పార్టీపై బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు ఆపలేదు. కేంద్ర ప్రాజెక్టులను బీఆర్ఎస్ ఖాతాలో వేసేందుకు విఫలయత్నం చేసి అభాసుపాలయ్యారు. దావోస్‌లో అదానీ గ్రూప్‌తో అట్టహాసంగా కుదుర్చుకున్న వేల కోట్ల రూపాయల ఒప్పందాలను రద్దు చేసుకుంటారా? దీనిపై రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ వివరణ ఇచ్చుకోవాల్సి ఉన్నది.

# వీటిని రోజూ తీసుకుంటే చాలు కొలెస్ట్రాల్ ఎంత ఉన్నా సరే కరిగిపోతుంది



ప్రస్తుతం చాలా మంది నిత్యం గంటల తరబడి కూర్చుని పనిచేసే ఉద్యోగాలు చేస్తున్నారు. దీని వల్ల ఒత్తిడి బారిన పడుతున్నారు. అలాగే శారీరక శ్రమ కూడా ఉండడం లేదు. అస్తవ్యస్తమైన జీవన విధానాన్ని పాటిస్తున్నారు. రాత్రిపూట సరిగ్గా నిద్రించడం లేదు. జంక్ ఫుడ్‌కు బాగా అలవాటు పడ్డారు. ఇంట్లో వండిన ఆహారాల కన్నా బయటి ఆహారాలనే అధికంగా తింటున్నారు. అలాగే ధూమపానం, మద్యపానం చేస్తున్నారు. ఇవన్నీ శరీరంలోని కొలెస్ట్రాల్‌ను పెంచేందుకు కారణాలు అవుతున్నాయి. శరీరంలో కొలెస్ట్రాల్ చేరితే రక్తనాళాల్లో అడ్డంకులు వస్తాయి. దీంతో రక్త సరఫరాకు ఆటంకం ఏర్పడుతుంది. ఫలితంగా అది హార్ట్ ఎటాక్‌కు దారి తీస్తుంది. కనుక హార్ట్ ఎటాక్ రావొద్దంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవన శైలిని పాటించాల్సి ఉంటుంది.

## పసుపు..

ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. చాలా మంది ఇళ్లలో పసుపును విరివిగా ఉపయోగిస్తుంటారు. అయితే ఇది మనకు నిజంగా ఆరోగ్య ప్రదాయిని అని చెప్పవచ్చు. దీన్ని ఆయుర్వేదంలో ఎక్కువగా ఉపయోగిస్తారు. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. పసుపులో కర్క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్తనాళాలను క్లీన్ చేసి వాటిని ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. కనుక పసుపును రోజూ ఏదో ఒక విధంగా ఆహారంలో భాగం చేసుకోవాలి. దీంతో గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు.

## తులసి ఆకులు..

కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించడంలో తులసి ఆకులు కూడా బాగానే పనిచేస్తాయి. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ ఆకులు యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కూడా కలిగి ఉంటాయి. అందువల్ల తులసి ఆకులను రోజూ 4 చొప్పున పరగడుపునే తింటుంటే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను కరిగించుకోవచ్చు. దీని వల్ల గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో మెంతులు కూడా బాగానే పనిచేస్తాయి. వీటిల్లో ఫైబర్ అదికంగా ఉంటుంది. అలాగే సాపోనిన్స్ అనే సమ్మేళనాలు మెంతుల్లో ఉంటాయి. ఇవి శరీరంలో అధికంగా ఉండే కొలెస్ట్రాల్‌ను బయటకు పంపేస్తాయి. రాత్రి పూట మెంతులను కొన్ని తీసుకుని నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం పరగడుపునే వీటిని తినాలి. ఇలా చేస్తుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గిపోతాయి.

## దాల్చిన చెక్క..

శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించడంలో దాల్చిన చెక్క కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. దీన్ని రోజూ కషాయం రూపంలో తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. దాల్చిన చెక్క నీళ్లను తాగడం వల్ల షుగర్ లెవల్స్ కూడా తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. రోజూ ఉదయం అల్లం రసం సేవించడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగుపడుతుంది. దీంతో బీపీ తగ్గుతుంది. అలాగే శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్ కూడా తగ్గుతాయి. వెల్లుల్లిలో ఆల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. కనుక వెల్లుల్లిని కూడా రోజూ తినాలి. రోజూ ఉదయం పరగడుపునే 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్‌ను సహజసిద్ధంగానే తగ్గించుకోవచ్చు.

# శీతాకాలం ఎండ ఎంత మేలో!



సూర్యకిరణాలు శరీరాన్ని స్పర్శించడం వల్ల దేహం విటమిన్-డిని తయారు చేసుకుంటుంది. విటమిన్- డి కోసం శరీరాన్ని ఎండకు ఉంచేందుకు శీతాకాలం అనువైనది. ఈ కాలంలో ఎండ వేడి తక్కువగా ఉంటుంది. చల్లదనం వల్ల శరీరం బిగుసుకుపోయి, చర్మం పగుళ్లతో ఉంటుంది. ఉదయాన్నే ఎండకు ఉండటం వల్ల కండరాల కదలిక తేలిక అవుతుంది. శరీరానికి కావాల్సినంత విటమిన్-డి తయారు కావాలంటే రోజులో కనీసం 15 నిమిషాల నుంచి 30 నిమిషాల పాటు ఎండలో ఉండాలి. చర్మం ఎర్రగా ఉండేవాళ్లు ఎండకు తక్కువ సమయం ఉండాలి. నల్లని చర్మం ఉండేవాళ్లు ఎక్కువ సమయం ఎండలో గడపాలి. విటమిన్-డి వల్ల ఎముకలు క్యాల్షియాన్ని ఎక్కువగా శోషించుకోగలుగుతాయి. కాబట్టి ఎముకలు బలంగా ఉంటాయి. ఆస్టియోపోరోసిస్ సమస్య రాదు. ఎండలో ఉన్నప్పుడు మానసికోల్లాసం కలుగుతుంది. అలాగే రుతువులు మారినప్పుడు కలిగే మానసిక సమస్యలు తొందరగా తొలగిపోతాయి. గుండె పనితీరుని విటమిన్-డి మెరుగుపరుస్తుంది. హైపర్ టెన్షన్‌ని తగ్గిస్తుంది. సో, చలికాలంలో బారెడు పొద్దెక్కే వరకూ పడుకోకుండా.. ఉదయం ఎండలో ఎక్కువ సమయం గడిపే ప్రయత్నం చేయడం చాలా అవసరం అని గుర్తించండి.

## అమల్లోకి కొత్త కార్మిక చట్టాలు..
## ఉద్యోగులకు టేక్ హెూమ్ శాలరీ తగ్గుతుందా..?




కేంద్రం నూతన కార్మిక చట్టాలను అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. గత నెలలో వీటిని ప్రకటించగా.. అప్పటినుంచే అమల్లోకి వస్తాయని తెలిపింది. అయితే ఈ రూల్స్ వల్ల ఉద్యోగుల టేక్ హెూమ్ శాలరీ తగ్గుతుందనే వార్తలు వస్తున్నాయి. దీంతో కార్మికశాఖ స్పష్టతనిచ్చింది. కేంద ప్రభుత్వం ఇటీవల కొత్త కార్మిక సంస్కరణలను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. పాత వాటిని పునరుద్ధరించి కొత్త వాటిని ప్రవేశపెట్టింది. వీటి వల్ల అన్ని రంగాల్లోని ఉద్యోగులకు ఆర్థిక, సామాజిక భద్రత లభించనుంది. గిగ్ వర్కర్లకు కూడా ఇవి వర్తించనున్నాయి. పాత వాటిల్లో మార్పులు చేసి కొత్తగా తెచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లలో అనేక అంశాలపై ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. ఈ లేబర్ కోడ్‌లలో ఉద్యోగి జీతం నుంచి పీఎఫ్, ఇతర వెల్‌ఫేర్ స్కీమ్స్‌కు ఎక్కువ మొత్తంలో వాటా వెళ్లేలా నిబంధనలు ఉన్నాయని కొంతమందిలో అయోమయం నెలకొంది. దీని వల్ల టేక్ హెూమ్ శాలరీ తగ్గుతుందనే వార్తలు వస్తున్నాయి. దీంతో కార్మిక శాఖ తాజాగా క్లారిటీ ఇచ్చింది. కొత్త కార్మిక సంస్కరణల వల్ల టేక్ హెూమ్ శాలరీలో ఎలాంటి మార్పులు ఉండవని కార్మికశాఖ తెలిపింది. ఈ మేరకు తన ఎక్స్ అకౌంట్‌లో ఒక పోస్ట్ పెట్టింది. ఈపీఎఫ్‌కి సంబంధించి చట్టబద్ధ వేతన పరిమితి రూ.15 వేలుగానే ఉంది. దీనిపై కొత్త లేబర్ కోడ్‌ల ప్రభావం అసలు ఉండదని స్పష్టతనిచ్చింది. రూ.15 వేల పరిమితికి మంచి మీరు కాంట్రిబ్యూట్ చేసుకోవాలంటే అది మీ వ్యక్తిగత విషయమని తెలిపింది. కంపెనీలు తప్పనిసరిగా ఈ పరిమితిని అమలు చేయాల్సిన అవసరం కూడా లేదంది. ఉద్యోగి, కంపెనీ మధ్య మ్యూచువల్ అండర్‌స్టాడింగ్‌ను బట్టి పెంచుకోవాలా.. వద్దా అనేది సొంత నిర్ణయమని చెప్పుకొచ్చింది. దీని వల్ల మీ టేక్ హెూమ్ శాలరీలో ఎలాంటి మార్పులు లేవని పేర్కొంది. నెలకు రూ.60 వేల శాలరీ మీకు వస్తుదనుకున్నాం. పాత చట్టాల ప్రకారం ఈపీఎఫ్ ఉద్యోగి వాటా రూ.1800, కంపెనీ వాటా రూ.1800 పోతే రూ.56,400 టేక్ హెూమ్ శాలరీ అందుతుంది. అయితే కొత్త లేబర్ కోడ్‌ల ప్రకారం ఈపీఎఫ్ గరిష్ట వేతన పరిమితిలో ఎలాంటి మార్పులు చేయలేదు. దీని వల్ల మీకు పాత విధానం ద్వారానే టేక్ హెూమ్ శాలరీలో ఎలాంటి మార్పులు ఉండవని కార్మికశాఖ స్పష్టం చేసింది. దీంతో ఉద్యోగులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది.

## ఇండిగో ప్రయాణికులకు జాక్‌పాట్..
## ఉచితంగా రూ.10 వేలు..




ఇటీవల ఇండిగో విమానాలు భారీగా రద్దు కావడంతో ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో ఆందోళనకు దిగారు. దాదాపు వారం రోజుల పాటు సర్వీసులకు అంతరాయం ఏర్పడగా.. ఇప్పటికప్పుడే పరిస్థితులు చక్కబడుతున్నాయి. ఈ క్రమంలో ఇబ్బంది పడ్డ ప్రయాణికులకు క్షమాపణలు చెప్పిన ఇండిగో.. మరో నిర్ణయం తీసుకుంది. ఇండిగో సంక్షోభంలో చిక్కుకోవడంతో దేశవ్యాప్తంగా వేల మంది ప్రయాణికులు ఇబ్బందులను ఎదుర్కొన్న విషయం తెలిసిందే. నిర్వహణ కారణంగా ఇండిగో దేశవ్యాప్తంగా 2 వేలకుపైగా విమానాలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీని వల్ల ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లోనే చిక్కుకుపోయారు. ప్రయాణికులు ఆందోళనకు దిగిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టింది. ప్రయాణికులకు పూర్తి రీఫండ్ వెంటనే అందించాలని, సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలని ఇండిగోకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇండిగో సర్వీసుల రద్దుపై విచారణకు కూడా కేంద్రం ఆదేశించింది. దీంతో 10 రోజుల్లో తాము సర్వీసులు యాథావిధిగా నడిచేలా చర్యలు తీసుకుంటామని ఇండిగో కేంద్రంకు హామీ ఇచ్చింది. సర్వీసులు రద్దు కావడంతో ఇబ్బంది పడ్డ ప్రయాణికులకు గురువారం ఇండిగో ఊరట కలిగించింది. ఈ నెల 3, 4, 5 తేదీల్లో టికెట్లు రద్దైన ప్రయాణికులకు రూ.10 వేల విలువైన ట్రావెల్ వోచర్లు అందించనున్నట్లు ప్రకటించింది. ఈ వోచర్లు ఏడాదిలోగా ఎప్పుడైనా ఉపయోగించుకునే వీలుంటుందని సంస్థ వెల్లడించింది. ఈ మేరకు దీనిపై అధికారికంగా ఓ ప్రకటన విడుదల చేసింద. ఈ ప్రకటనలో ఏముందంటే..”ప్రయాణికుల గురించి జాగ్రత్తలు తీసుకోవడంలో మేము ఎప్పుడూ ముందుంటాం. రద్దైన విమాన సర్వీసులకు సంబంధించిన ప్రయాణికులకు ఇప్పటికే పూర్తి రీఫండ్ అందించాం. ఇప్పటికే ప్రయాణికుల అకౌంట్లో అవి జమయ్యాయి. ట్రావెల్ పార్టనల్ ద్వారా టికెట్లు బుక్ చేసుకుని ఉన్నవారికి కూడా రీఫండ్ వస్తుంది. కానీ ఆ ప్రయాణికుల పూర్తి వివరాలు మా డేట్‌బేస్‌లో లేవు. మీకు రీఫండ్ అందకపోతే customer.experience@goindigo.inకు మెయిల్ చేస్తే మేము సహాయం చేస్తాం” అని పేర్కొంది. “డిసెంబర్ 3,4,5వ తేదీల్లో విమాన సర్వీసుల రద్దు వల్ల ఎయిర్‌పోర్టుల్లో చిక్కుకుని గంటలపాటు ఇబ్బంది పడ్డ ప్రయాణికులకు రూ.10 వేల ట్రావెల్ వోచర్ అందిస్తున్నాం. వచ్చే 12 నెలల్లో ఎప్పుడైనా దీనిని ఉపయోగించుకోవచ్చు. ప్రయాణానికి 24 గంటల ముందు సర్వీసులు రద్దు అయి ఇబ్బంది పడ్డవారికి ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు పరిహారం చెల్లిస్తున్నాం. దానితో సంబంధం లేకుండా ఈ రూ.10 వేల వోచర్ అందిస్తున్నాం” అని ఇండిగో తెలిపింది.

## ఇండియాలో ఇవే తోపు..
## టాప్ 10 కంపెనీల లిస్ట్ చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే..



అత్యంత వేగంగా భారత ఆర్థిక వ్యవస్థ బలపడుతోంది. దీనికి కంపెనీలన్నీ సహాయపడుతున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ పెరగడంలో టాప్ కంపెనీలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. అయితే ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం దేశంలో టాప్ 10 కంపెనీలు ఏవో మీకు తెలుసా..? భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచంలోని అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా కొనసాగుతోంది. గత కొన్నేళ్లుగా దేశ జీడీపీ కూడా క్రమక్రమంగా పెరుగుతోంది. ఆర్థిక వ్యవస్థ పెరుగుదలలో అతి పెద్ద కంపెనీలు కీలక పాత్ర పోషిస్తాయి. టెక్నాలజీ, బ్యాంకింగ్, ఆయిల్, రిటైర్, ఆటోమొబైల్ వంటి రంగాల పాత్ర ప్రధానంగా ఉంటుంది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్‌లో టాప్ 10 పెద్ద కంపెనీలు ఏవో మీకు తెలుసా..? 2025 మార్కెట్ క్యాపిటలైజేషన్ ప్రకారం భారత్‌లో టాప్ 10 కంపెనీలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

**టాప్‌లో రిలయన్స్**

2025 మార్కెట్ క్యాపిటలైజేషన్ ప్రకారం ముకేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ భారత్‌లో తొలి స్థానంలో కొనసాగుతోంది. దీని విలువ ప్రస్తుతం రూ.20.774 లక్షల కోట్లుగా ఉంది. ఇక మార్కెట్ విలువలో రూ.21 లక్షల కోట్లు దాటిన తొలి ఇండియన్ కంపెనీగా రిలయన్స్ నిలిచింది. ఇక మార్కెట్ వాల్యూ ప్రకారం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రెండో స్థానంలో కొనసాగుతోంది. దీని విలువ రూ.16.232 లక్షల కోట్లుగా ఉంది. డిసెంబర్ నాటికి ఈ బ్యాంక్ ప్రపంచంలోనే 13వ అతిపెద్ద సంస్థగా ఉంది. ఇక ఇండియాలో మార్కెట్ విలువ ప్రకారం అదిపెద్ద బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీనే అని చెప్పవచ్చు. ఇక మూడో స్థానంలో భారతీ ఎయిర్‌టెల్ రూ.12,478 లక్షల కోట్లతో మూడో స్థానంలో ఉండగా. టీసీఎస్ రూ.11,509 కోట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

**ఎస్బీఐ ఎన్ని స్థానంలో ఉందంటే..?**

ఇక ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ అయిన ఐసీఐసీఐ బ్యాంక్ రూ.9,798 లక్షల కోట్లతో ఐదో స్థానంలో ఉండగా.. ఆ తర్వాతి స్థానంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.8,876 లక్షల కోట్లతో ఆరో స్థానంలో కొనసాగుతోంది. ఇక ఏడో స్థానంలో ఇన్ఫోసిస్(6,570 లక్షల కోట్లు), ఎనిమిదో స్థానంలో బజాజ్ ఫైనాన్స్ (6,338 లక్షల కోట్లు), తొమ్మిదో స్థానంలో లార్సెన్ అండ్ టూబ్రో (5,511 లక్షల కోట్లు), పదో స్థానంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (5,426 లక్షల కోట్లు) ఉన్నాయి.

# వీసా, రూపే, మాస్టర్..
# అసలు ఈ కార్డులకు అర్థం ఏంటి..? ఏది తీసుకుంటేమంచిది




క్రెడిట్ కార్డు లేదా డెబిట్ కార్డు. ఈ రెండిటిల్లో ఏదైనా సరే వాటిపై మీరు వీసా, మాస్టర్, రూపే లాంటి పేర్లు చూసే ఉంటారు. పేర్లు ఎందుకు ఇలా డిఫరెంట్‌గా ఉంటాయనే అనుమానం మీకు వచ్చే ఉంటుంది. ఎందుకో ఇప్పుడు తెలుసుకుందాం. బ్యాంక్ అకౌంట్ ఉన్న ప్రతీఒక్కరికీ దాదాపు ఏటీఎం కార్డ్ ఉంటుంది. ఆ డెబిట్ కార్డులపై మీరు వీసా, మాస్టర్, రూపే, మాస్ట్రో అనే పేర్లు చూసే ఉంటారు. ఆన్‌లైన్లో ఈ కార్డులపై మీరు ఆఫర్లు చూసి ఉంటారు. కొన్ని ప్లాట్‌ఫామ్స్‌లో వీసా కార్డుపై ఆఫర్లు ఉంటే.. మరోకొన్నిసార్లు రూపే కార్డులపై ఆఫర్లు తీసుకొస్తారు. ఇటీవల వర్చువల్ విధానంలో కూడా కార్డులు అందుబాటులోకి వస్తున్నాయి. అంటే ఈ కార్డులను ఫిజికల్‌గా ఉపయోగించుకోలేము. ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లు చేయడానికి మాత్రమే వర్చువల్ కార్డులను ఉపయోగించుకోవచ్చు. అసలు ఈ కార్డులకు అర్థం ఏంటి..? ఎందుకు ఇలా డిఫరెంట్‌గా ఉంటాయి..? ఏ కార్డు తీసుకుంటే మంచిది? అనే విషయాలు తెలుసుకుందాం.

**వీసా, మాస్టర్ కార్డులు**

వీసా, మాస్టర్ కార్డులకు ప్రత్యేక ప్రయోజనం ఉంది. వీటిని మీరు విదేశాల్లో కూడా వాడుకోవచ్చు. ఈ రెండు కార్డులు మంచి ఆఫర్లతో పాటు అనేక బెనిఫిట్స్ కూడా అందిస్తున్నాయి. అలాగే ఇండియాలో వినియోగంలో వీసా కార్డు తొలి స్థానంలో ఉండగా..ఆ తర్వాత మాస్టర్ రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇక వీసా కార్డుల్లో అనేక రకాలు ఉంటాయి. వీసా క్లాసిక్, వీసా ప్లాటినం, వీసా గోల్డ్, వీసా సిగ్నేచర్ వంటివి ఉంటాయి. వీటిల్లో ఒక్కదానిలో ఆఫర్లు, సౌకర్యాలు వేర్వేరు వేర్వేరుగా ఉంటాయి.

**రూపే కార్డు**

రూపే కార్డు ఇండియాలో బాగా పాపులర్ అయింది. %చీూజ×% ఈ కార్డును సృష్టించింది. ఈ కార్డు ఇండియాలో చాలామంది వాడుతున్నారు. ఈ కార్డు తక్కువ ఛార్జీలు వసూలు చేయడంలో గుర్తింపు పొందింది. అంతేకాకుండా క్రెడిట్ కార్డులను యూపీఐ యాప్స్‌తో కూడా లింక్ చేసుకుని వాడొచ్చు.

**మాస్ట్రో కార్డు**

ఈ కార్డును 1991లో ప్రవేశపెట్టారు. దీని ద్వారా విదేశాల్లో చెల్లింపులు చేయవచ్చు. మీరు ఏదైనా డెబిట్ కార్డు తీసుకునే సమయంలో దాని ఫీజులు, ఏటీఎం లిమిట్స్, అంతర్జాతీయ సౌకర్యం వంటి ఫీచర్లు చూసి తీసుకుంటే మంచింది.

# కస్టమర్లకు ఊరట.. వడ్డీ రేట్లు తగ్గించిన ఈ ఐదు బ్యాంకులు..















ఆర్బీఐ ఇటీవల రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన విషయం తెలిసిందే. జీడీపీ వృద్ధి, ద్రవ్యోల్బణం తగ్గిన క్రమంలో వడ్డీ రేట్లను తగ్గిస్తూ ప్రజలకు తీపికబురు అందించింది. దీంతో బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి. 5 బ్యాంకులు తాజాగా నిర్ణయం తీసుకున్నాయి. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రెపో రేటును 5.50 శాతం నుంచి 5.25 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. 25 బేసిస్ పాయింట్లను తగ్గిస్తూ తన సమావేశంలో నిర్ణయం తీసుకుంది. దీని వల్ల బ్యాంకులు కూడా లోన్లు, ఫిక్స్ డ్ డిపాజిట్లపై వడ్డీ రేటును సవరించాల్సి ఉంటుంది. దీంతో బ్యాంకులన్నీ వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి.

**1 / 5**

ప్రస్తుతం ఐదు బ్యాంకులు ఆర్బీఐ నిర్ణయానికి అనుకూలంగా వడ్డీ రేట్లను తగ్గించి కస్టమర్లకు ఉపశమనాన్ని కలిగించాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా లింక్డ్ లెండింగ్ రేటను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీని వల్ల అది 8.30 శాతం నుంచి 8.10కి పడిపోయింది. డిసెంబర్ 5 నుంచి ఈ రేట్లను అమల్లోకి తెచ్చింది.

**2 / 5**

ఇక ఇండియన్ బ్యాంక్ కూడా లెండింగ్ రేటను 8.20 శాతం నుంచి 7.95కి తగ్గించింది. ఇక మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బెస్ట్ లెండింగ్ రేటును 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. డిసెంబర్ 6 నుంచి అమల్లోకి తెచ్చింది. అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా వడ్డీ రేట్లను 8.15 నుంచి 7.90 శాతానికి తగ్గించింది. డిసెంబర్ 6 నుంచి వీటిని అమలు చేస్తోంది.

**3 / 5**

కరూర్ వైశ్యా బ్యాంక్ కూడా ఆర్బీఐ నిర్ణయంతో %వీజూ=%ను 10 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. 9.55 నుంచి 9.45 శాతానికి తగ్గించింది. డిసెంబర్ 7 నుంచి కొత్తవి అమల్లో ఉన్నాయిప. అటు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కూడా వడ్డీ రేట్లను తగ్గించి డిసెంబర్ 6 నుంచి అమలు చేస్తోంది.

**4 / 5**

బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గించడంతో కస్టమర్లకు లోన్లపై వడ్డీ రేటు తగ్గనుంది. దీని వల్ల ఈఎంఐలు కూడా తగ్గుతున్నాయి. అలాగే కొత్త తీసుకునే లోన్లపై వడ్డీ రేట్లు తగ్గుతుంది.

## మరో సంచలన నిర్ణయం దిశగా ఆర్‌బీఐ..! తగ్గనున్న ఛార్జీలు.. ప్రజలకు బిగ్ రిలీఫ్..




ప్రజలకు త్వరలో ఆర్‌బీఐ మరో శుభవార్త చెప్పేందుకు సిద్ధమైంది. ఇటీవల వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో కోట్లాది మంది ప్రజలకు లాభం చేకూరనుంది. దీని వల్ల లోన్లు పొందినవారికి ఈఎంఐ తగ్గనుంది. త్వరలో బ్యాంకింగ్ వినియోగదారులకు లాభం జరిగేలా మరో నిర్ణయం వెలువడనుంది. బ్యాంకింగ్ వినియోగదారులకు మేలు చేకూర్చేలా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిరంతరం కొత్త నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ మేరకు ప్రజలకు మరో శుభవార్త తెలపనుంది. బ్యాంక్ అకౌంట్ల ఉన్నవారితో పాటు లోన్లు తీసుకునేవారికి ఊరట కల్పించింది. ఈ మేరకు త్వరలో అన్ని బ్యాంకులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై అన్ని బ్యాంకులు ఏదైనా సర్వీస్‌కు ఒకే ఫీజు వసూలు చేసేలా ఆర్‌బీఐ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ విషయమై అన్ని బ్యాంకులతో కీలక చర్చలు జరుపుతోంది. త్వరలోనే ఆర్‌బీఐ ఒక సర్వీస్‌కు అన్ని బ్యాంకులు ఒకేలా ప్రాసెసింగ్ ఫీజు వసూలు చేసేలా కీలక మార్పులు అమల్లోకి తీసుకురానుందని తెలుస్తోంది.

**అన్నీ బ్యాంకుల్లో ఒకే ఫీజు**

ఇప్పటివరకు బ్యాంకింగ్ సేవలు, లోన్లకు ప్రాసెసింగ్, ఏటీఎం, ట్రాన్సక్షన్, మెయింటనెన్స్, ఇతర ఫీజలు లాంటివి ఒక్కో బ్యాంక్ ఒక్కోలా వసూలు చేస్తున్నాయి. కొన్ని బ్యాంకులు తక్కువ ఫీజుతో సేవలు అందిస్తుండగా.. మరికొన్ని బ్యాంకులు అధిక మొత్తంలో కలెక్ట్ చేస్తున్నాయి. బ్యాంకింగ్ వినియోగదారులకు మెరుగైన సేవలు, పారదర్శకత తెచ్చేందుకు అన్ని బ్యాంకుల్లో ఒకే రకంగా ఫీజులు ఉండేలా కొత్త విధానాలు అమల్లోకి రానున్నాయి. ఒక్కో బ్యాంక్ ఒక్కోలా ఫీజు వసూలు చేయడం వల్ల ప్రజలు పోల్చి చూసుకోవడం కూడా కష్టంగా మారింది. అంతేకాకుండా ఒక సేవ కోసం వివిధ పేర్లతో వివిధ మార్గాల్లో బ్యాంకులు కస్టమర్ల నుంచి అధిక ఫీజు వసూలు చేస్తున్నాయి. దీని వల్ల కస్టమర్లు పెద్ద మొత్తంలో ఫీజులు చెల్లించాల్సి వస్తోంది. వీటి భారం తగ్గించేందుకు అన్నీ బ్యాంకులు ఒకేలా వసూలు చేసేలా ఏకీకృత విధానం ఆర్‌బీఐ తీసుకురానుందని సమాచారం. త్వరలోనే దీనిపై ప్రకటన వెలువడే అవకాశముంది.

**త్వరలోనే మార్గదర్శకాలు**

ఇప్పటివరకు ప్రాసెసింగ్, ఇతర ఫీజులకు సంబంధించి ఒక విధానం లేకపోవడం వల్ల బ్యాంకులు ఇష్టారీతిగా కస్టమర్ల నుంచి వసూలు చేస్తున్నాయి. అదనపు ఛార్జీల వల్ల కస్టమర్లు నష్టపోతున్నారు. అదే ఒకే విధమైన ఫీజులు అమల్లోకి వస్తే బ్యాంకింగ్ వినియోగదారులకు లాభం జరుగనుంది. ఏ సేవకు ఎంత ధర అనేది కస్టమర్లకు కూడా తెలుస్తుంది. దీంతో వేరే బ్యాంకుతో పోల్చి చూసుకోవాల్సిన పని కూడా ఉండదు. బ్యాంకులతో చర్చలు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే దీనిపై ఆర్‌బీఐ నుంచి మార్గదర్శకాలు వస్తాయని చెబుతున్నారు.

## మొబైల్ వినియోగదారులకు బిగ్ షాక్.. రీఛార్జ్ ధరలు భారీగా పెంపు.. ఎంతంటే..?



కొత్త ఏడాది వస్తుండటంతో కంపెనీలు తమ వ్యాపారాన్ని పెంచుకునేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. అందులో భాగంగా టెలికాం కంపెనీలు రీఛార్జ్ ప్లాన్ల ధరల్లో మార్పులు చేసేందుకు సిద్ధమవుతున్నాయి. టారిఫ్ ధరలను భారీగా పెంచేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. దీంతో కొత్త ఏడాదిలో మొబైల్ వినియోగదారులకు షాక్ తగలనుంది. మొబైల్ వినియోగదారులకు షాకిచ్చే న్యూస్ ఒకటి వచ్చింది. కొత్త ఏడాదిలో ఫోన్ మెయింటెన్స్ మరింత పెరగనుంది. కొత్త ఏడాదిలో టెలికాం కంపెనీలు మొబైల్ వాడేవారికి షాకిచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. కొత్త ఏడాదిలో రీఛార్జ్ ధరల పెంపునకు కంపెనీలు సిద్ధమవుతున్నాయి. ప్రముఖ సంస్థలైన ఎయిర్‌టెల్, జియో, వొడాఫోన్ ఐడియా కంపెనీలు ఒకేసారి ధరలను పెంచనున్నట్లు తెలుస్తోంది. ఏకంగా 10 శాతం 12 శాతం వరకు ధరలను పెంచనున్నాయని సమాచారం. జనవరిలో టెలికాం కంపెనీల నుంచి ఈ ప్రకటన వచ్చే అవకాశముందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే మొబైల్ రీఛార్జ్ ధరలు సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మరింత భారం కానున్నాయి.

**పేమెంట్ యాప్స్ నుంచి అలర్ట్**

రీఛార్జ్ ధరలు త్వరలో పెరగనున్నాయని, ఇప్పుడే రీఛార్జ్ చేసుకుంటే పాత ప్లాన్లు వర్తిస్తాయని ఫైనాన్స్ పేమెంట్ యాప్‌ల నుంచి వినియోగదారులకు అలర్ట్ మెస్సేజులు వస్తున్నాయి. దీంతో ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మొబైల్ వాడేవారు ఆందోళన చెందుతున్నారు. పేమెంట్ యాప్‌ల నుంచి అలర్ట్ మెస్సేజ్‌లు వస్తుండటంతో నిజంగానే ధరలు పెరుగుతాయా? అని సోషల్ మీడియాలో నెటిజన్లు చర్చించుకుంటున్నారు. ద్రవ్యోల్బణాన్ని నివారించేందుకు రీఛార్జ్ ధరలను వీలైనంత త్వరలో పెంచాలని టెలికాం కంపెనీలు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో పేమెంట్ యాప్‌ల నుంచి అలర్ట్‌లు రావడం హాట్‌టాపిక్‌గా మారింది.

**ధరలు ఎంతవరకు పెరగొచ్చు**

ఒకవేళ ధరలు పెంచితే ఇప్పుడున్న రీఛార్జ్ ప్లాన్ల ధరలు మరింత పెరగనున్నాయి. రూ.199 రీఛార్జ్ ప్లాన్ ధర రూ.222కు పెరిగే అవకాశముంది. ఇక రూ.899 ప్లాన్ ధర రూ.1006 కావొచ్చు. 5జీ నెట్‌వర్క్‌ను అన్ని ప్రాంతాలకు విస్తరించడం, పెరుగుతున్న ఖర్చులను కవర్ చేసుకోవడానికి టెలికాం కంపెనీలు టారిఫ్ ధరలను పెంచేందుకు సిద్ధమవుతున్నాయి.

# చలికాలంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలా? ఇవి తప్పక ట్రై చేయండి!



వాతావరణంలో మార్పులు మానవ శరీరాన్ని ప్రభావితం చేస్తాయి. దీంతో ఇమ్యూనిటీ పవర్ తక్కువగా ఉన్నట్లైతే సీజనల్ వ్యాధులు కూడా వేధిస్తాయి. ముఖ్యంగా చలికాలంలో ఇమ్యూనిటీ తగ్గుతుంది. దీంతో చలి, పొడి గాలి, వైరస్‌లు వేగంగా వ్యాపిస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే సులభమైన మార్పులతో మీ రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని చెబుతున్నారు. డాన్స్ చేయడమంటే మీకు ఇష్టమా.. అయితే మీలో ఈ లక్షణాలు ఉన్నట్లే? శీతాకాలంలో ఇమ్యూనిటీ తక్కువగా ఉంటే అతి త్వరగా జలుబు, దగ్గు, జ్వరం, వస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ తరుణంలో ఆరెంజ్, నిమ్మ వంటి విటమిన్ %జ% కలిగిన ఫ్రూట్స్(మామిడి, జామ, కివి), ఒమెగా-3 కలిగిన చేపలు, స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీస్, బ్రొకోలీ, గ్రీన్ లీవ్స్, పాలకూర, పెరుగు, బాదం , సన్‌ఫ్లవర్ గింజలు, అల్లం, వెల్లుల్లి, గుడ్లు, పప్పులు, బీన్స్, పసుపు వంటివి ఆహారంలో భాగం చేసుకోవాలన్నారు. ఇవి శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతుందని వైద్య నిపుణులు సూచించారు. అల్లం, వెల్లుల్లి, పసుపు శరీరంలోని ఇన్‌ఫ్లమేషన్ తగ్గించి ఇమ్యూనిటీ పెంచుతాయి. చలికాలంలో చల్లని వాటర్‌ను పూర్తిగా అవైడ్ చేయండి. గోరువెచ్చని నీరు ఎక్కువగా తాగండి. చలిలో నీరు తాగడం తగ్గిపోతుంది. గోరువెచ్చని నీరు జీర్ణక్రియకు, డిటాక్స్‌కు ఉపయోగకరం. చాలా మందికి 'టీ' తాగడం అలవాటు ఉంటుంది. ఈ తరుణంలో నార్మల్ 'టీ' కి బదులుగా అల్లం టీ, గ్రీన్ టీ వంటివి తీసుకోండి. రోజూ రాత్రి నిద్రకు ముందు పసుపు పాలు తీసుకోవడం వల్ల శరీరాన్ని వేడిగా ఉంచి ఇన్ఫెక్షన్లను దూరం చేస్తాయి. అలాగే, రోజుకు 7-8 గంటలు నిద్ర పోవాలి. నిద్ర ఇమ్యూన్ సిస్టమ్‌ని రీసెట్ చేస్తుంది. చలిలో బయటకు వెళ్లడానికి ఇష్టం ఉండదు. దీంతో రోజూ వ్యాయామం చేసేవాళ్లు కూడా అలాగే పడుకుంటారు. కనుక తేలికపాటి వ్యాయామం, యోగా చేయడం ఉత్తమమని ఆరోగ్య నిపుణులు సూచించారు. చలి కాలంలో వీచే ఈదురుగాలులు శరీరంలోని ఉష్ణోగ్రతను పూర్తిగా తగ్గిస్తోంది. ఇది ఇన్ఫెక్షన్స్‌కు అవకాశం ఇస్తుంది. కాబట్టి స్వెటర్, మఫ్లర్ వంటివి ధరించాలి. చాలా మందికి చలికాలంలో ఫ్లూ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వైద్యుడి సలహా మేరకు వ్యాక్సినేషన్ తీసుకోవడం మంచిది. ఈ లక్షణాలు ఉన్నాయా? అయితే మీకు వయసు అయిపోతున్నట్టే! నోట్: పైన తెలిపిన సమాచారం ఇంటర్నెట్ నుంచి స్వీకరించబడింది. మీ అవగాహన కోసం మాత్రమే అందిస్తున్నాం. ఏమైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించగలరు. 'దిశ' దీనిని ధృవీకరించలేదు.

# మెలటోనిన్ సప్లిమెంట్ల వాడకం.. గుండె వైఫల్యానికి దారితీయొచ్చు!




టెన్షన్స్ పెరిగిపోతున్నాయనో, నిద్ర పట్టడం లేదనో కొందరు మెలటోనిన్ సప్లిమెంట్లు వాడుతుంటారు. దీనివల్ల ప్రశాంతంగా నిద్రపోవచ్చునని, మైండ్ రిలాక్స్ అవుతుందని భావిస్తారు. కానీ ఇది చాలా హానికరం అంటున్నారు వైద్య నిపుణులు. మెదడులో మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తిని ప్రేరేపించి నిద్ర రావడానికి కారణం అయ్యే ఈ క్యాప్సూల్స్ వాడితే గుండె వైఫల్యం చెందే అవకాశముందని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ 2025 సైటిఫిక్ సెషన్స్‌లో ప్రదర్శించిన ఒక అధ్యయనం వెల్లడించింది. ఆ వివరాలేమిటో చూద్దాం. సింగిల్స్‌కంటే మింగిల్సే ఎక్కువ..! చీటింగ్‌లకు వేదికవుతున్న డేటింగ్ యాప్స్! సైంటిఫిక్ అధ్యయనాల ప్రకారం.. మెలటోనిన్ సప్లిమెంట్లను ఏడాదికిపైగా వాడుతున్న వారిలోనే హార్ట్ ఫెయిల్యూర్స్ సంభవించే అవకాశాలు 90 % వరకు పెరుగుతున్నాయి. స్టడీలో భాగంగా యావరేజ్ ఏజ్ 56 ఏండ్లున్న 1,31,000 మంది నిద్రలేమి రోగుల హెల్త్ డేటాను నిపుణులు పరిశీలించారు. వీరిలో సుమారు 65,000 మంది కనీసం ఒక సంవత్సరం పాటు మెలటోనిన్ మాత్రలు వాడారు. అయితే వీటిని వాడని వారితో పోల్చితే, దీర్ఘకాలం వాడిన వారిలో 5 సంవత్సరాల్లో గుండె వైఫల్యం వచ్చే ప్రమాదం 90 శాతం ఎక్కువగా ఉందని, కనీసం 90 రోజుల వ్యవధితో రెండు సార్లు ప్రిస్క్రిప్షన్ తీసుకున్న వారిలో రిస్క్ 82 శాతం ఎక్కువగా కనిపించిందని పరిశోధకులు వెల్లడించారు. అంతేకాకుండా మెలటోనిన్ సప్లిమెంట్లు వాడుతున్న వ్యక్తులు గుండె వైఫల్యం కారణంగా ఆస్పత్రిలో చేరే అవకాశం 3.5 రెట్లు అధికంగా ఉంటున్నదని అధ్యయనాలు సూచిస్తున్నాయి. వైద్య నిపుణులను సంప్రదించకుండా, వారి సలహాలు లేకుండా మెలటోనిన్ మాత్రలు వాడకూడదని పేర్కొంటున్నాయి. లిగమనిక పైవార్తలోని సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా సేకరించబడింది. అనుమానాలు ఉంటే నిపుణులను సంప్రదించగలరు.

# వింటర్ లో ఆటోఇమ్యూన్ సమస్యలు ఎందుకు పెరుగుతాయి..? నివారణ మార్గాలు ఏమిటి..?



ప్రకృతి అందంగా, ఆహ్లాదకరంగా ఉండే చలికాలం కొందరికి మాత్రం కష్టాలను తీసుకొస్తుంది. ముఖ్యంగా 'ఆటో ఇమ్యూన్' వ్యాధులతో బాధపడే వారికి ఈ చలికాలం అదనపు సవాలుగా మారుతుంది. చలి పెరిగే కొద్దీ ఈ వ్యాధుల లక్షణాలు తీవ్రమవడం, కీళ్ల నొప్పులు, వాపులు ఎక్కువ కావడం సాధారణంగా చూస్తుంటాం. అసలు చలికాలంలో ఈ సమస్యలు ఎందుకు పెరుగుతాయి? వాటిని ఎలా నివారించవచ్చో నిపుణులు ఏం చెప్తున్నారో చూద్దాం.. ఇది కూడా చదవండి..అధిక బరువు తగ్గాలంటే రోజుకి ఎన్ని క్యాలరీలు బర్న్ అవ్వాలి..? ఇది కూడా చదవండి.. బరువు తగ్గడం కోసం 'ఫేక్ ఫాస్టింగ్' ఉపయోగపడుతుందా..? ఇది కూడా చదవండి.. డయాబెటిస్ ను అదుపులో ఉంచుకోవడానికి ఎలాంటి ఆహార నియమాలు పాటించాలి..? చలికాలంలో లక్షణాలు తీవ్రమవడానికి కారణాలు.. ఆటోఇమ్యూన్ వ్యాధులలో, మన శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ పొరపాటున ఆరోగ్యకరమైన కణాలనే శత్రువులుగా భావించి దాడి చేస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్ సోరియాసిస్ లూపస్ థైరాయిడ్ సమస్యలు వంటివి ఈ కోవకే చెందుతాయి. చలికాలంలో ఈ లక్షణాలు పెరగడానికి కొన్ని ముఖ్య కారణాలు ఉన్నాయి: చలి పెరిగే కొద్దీ రక్తనాళాలు కుంచించుకుపోతాయి. దీనివల్ల కీళ్ళు, కండరాలకు రక్త ప్రసరణ తగ్గి, కీళ్లలో నొప్పి బిగుతు వాపు పెరుగుతాయి. చలికాలంలో సూర్యరశ్మి తక్కువగా ఉండటం వల్ల మన శరీరంలో విటమిన్-డి ఉత్పత్తి తగ్గుతుంది. రోగనిరోధక వ్యవస్థను నియంత్రించడంలో విటమిన్-డి కీలక పాత్ర పోషిస్తుంది. ఇది తగ్గడం వల్ల ఆటోఇమ్యూన్ ప్రతిస్పందనలు పెరిగే అవకాశం ఉంది.చలికాలంలో జలుబు, ఫ్లూ వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు త్వరగా వస్తాయి. ఇలాంటి ఇన్ఫెక్షన్లు ఆటోఇమ్యూన్ వ్యాధులు మరింత ఉగ్రరూపం దాల్చడానికి కారణం కావచ్చు. తక్కువ పగటి వెలుతురు వల్ల కొందరిలో 'సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్' లేదా నిరాశ వంటివి పెరగవచ్చు. ఒత్తిడి అనేది ఆటోఇమ్యూన్ లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. చలికి బయటకు వెళ్లడానికి ఇష్టపడక, ఇంట్లోనే ఉండిపోవడం వల్ల వ్యాయామం తగ్గి, కీళ్ల బిగుతు, బరువు పెరగడం వంటి సమస్యలు ఎక్కువ అవుతాయి. పాటించాల్సిన ముఖ్య చిట్కాలు.. చలికాలంలో ఆటోఇమ్యూన్ లక్షణాలను అదుపులో ఉంచుకోవడానికి మీరు మీ జీవనశైలిలో కొన్ని ముఖ్య మార్పులు చేసుకోవడం చాలా అవసరం. వెచ్చదనం, విశ్రాంతి.. ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకి వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా స్వెటర్లు, మఫ్లర్లు, చేతి తొడుగులు ధరించండి. ముఖ్యంగా కీళ్ళనువెచ్చగా ఉంచడం ముఖ్యం. నొప్పి, బిగుతు ఎక్కువగా ఉన్న కీళ్లపై వేడి పట్టీ లేదా హీటింగ్ ప్యాడ్‌ను ఉపయోగించడం ఉపశమనం కలిగిస్తుంది. ప్రతిరోజూ వేడి నీటి స్నానం చేయడం వల్ల కండరాలు రిలాక్స్ అయ్యి, కీళ్ల బిగుతు తగ్గుతుంది. ఆహారం, పోషకాలు.. విటమిన్-డి వైద్యుల సలహా మేరకు విటమిన్-డి సప్లిమెంట్లను క్రమం తప్పకుండా తీసుకోవాలి. రోజూ కొంత సమయం సూర్యరశ్మికి కేటాయించాలి. చేపలు, అవిసె గింజలు, వాల్‌నట్‌లు వంటి ఒమేగా-3 ఎక్కువగా ఉండే ఆహారం వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. చలికాలంలో దాహం తక్కువగా అనిపించినా, డీహైడ్రేషన్ పెరగకుండా ఉండేందుకు గోరువెచ్చని నీరు ఎక్కువగా తాగాలి. ఆకుకూరలు, బెర్రీలు, పసుపు, అల్లం వంటి వాపును తగ్గించే ఆహారాలు తీసుకోవడం ఉత్తమం. వ్యాయామం, ఒత్తిడి నియంత్రణ.. తేలికపాటి యోగా, స్ట్రెచింగ్ లేదా ఇంట్లోనే చేయగలిగే వ్యాయామాలు చేయండి. ఇది కీళ్ల కదలికను మెరుగుపరుస్తుంది. ధ్యానం శ్వాస వ్యాయామాలు ) లేదా మీకు ఇష్టమైన పనుల ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవాలి. ఒత్తిడి పెరగడం లక్షణాలను మరింత తీవ్రం చేస్తుంది. రోగనిరోధక వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ 7-8 గంటల నాణ్యమైన నిద్ర చాలా అవసరం. మీ లక్షణాలు ఆకస్మాత్తుగా తీవ్రమైతే, పెరిగిన నొప్పి, వాపు, జ్వరం వంటి సంకేతాలు కనిపిస్తే వెంటనే మీ రుమటాలజిస్ట్ లేదా సంబంధిత వైద్య నిపుణుడిని సంప్రదించాలి. ఇది కూడా చదవండి..జీవ గడియారాన్ని వెనక్కి తిప్పే శాస్త్రీయ మార్గాలు..?ఇది కూడా చదవండి..రాత్రి 9 గంటల తర్వాత డిన్నర్ చేయడం వల్ల కలిగే నష్టాలు ఇవే....? ఇది కూడా చదవండి..రోజూ బెల్లం తింటే బరువు పెరుగుతారా..? గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.

# మొబైల్ ఫోన్‌ను చెవికి ఆనించి మాట్లాడుతున్నారా? బ్రెయిన్ ట్యూమర్ రావచ్చు..!



ప్రస్తుతం ప్రతీ ఒక్కరు మొబైల్‌ఫోన్ వాడుతున్నారు. కొందరైతే గంటల తరబడి మాట్లాడుతుంటారు. అయితే ఇలా చేయడం మీ ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. రోజుకు 15 నిమిషాలు చెవికి దగ్గరగా పెట్టుకొని ఫోన్ మాట్లాడేవారిలో పదేండ్ల తర్వాత బ్రెయిన్ ట్యూమర్స్ పెరిగే అవకాశం ఉందని ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఆంకాలజీ లో పబ్లిషైన ఒక అధ్యయనం పేర్కొన్నది. అలాగే క్యాన్సర్ వచ్చే అవకాశం కూడా పెరుగుతుందని పరిశోధకులు కనుగొన్నారు. అయితే ఇయర్‌ఫోన్ లేదా హెడ్‌ఫోన్ వాడితే ఈ రిస్క్ అంత ఉండకపోవచ్చునని నిపుణులు చెబుతున్నారు. సింగిల్స్‌కంటే మింగిల్సే ఎక్కువ..! చీటింగ్‌లకు వేదికవుతున్న డేటింగ్ యాప్స్! చెవికి దగ్గరగా, తల భాగంలో ఫోన్‌ను ఎక్కువసేపు ఉంచి మాట్లాడటం వల్ల దాని నుంచి వెలువడేరేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్ మెదడు కణాలపై ప్రభావం చూపి, దీర్ఘకాలంలో బ్రెయిన్ ట్యూమర్ డెవలప్ అయ్యేందుకు దారితీస్తుంది. ముఖ్యంగా గ్లియోమా (%స్త్రశ్రీఱశీఎఱ%), అలాగే అకౌస్టిక్ న్యూరోమా అనే రెండు రకాల మెదడు కణితులు దీర్ఘకాలిక ఫోన్ వాడకంతో సంబంధం కలిగి ఉన్నట్లు అధ్యయనంలో తేలింది. ఈ పరిశోధనలో నిపుణులు పరిశీలించినప్పుడు రోజుకు 15 నిమిషాలకు పైగా ఫోన్‌ను తలకు ఆనించి మాట్లాడినవారిలో, అలా మాట్లాడని వారితో పోలిస్తే గ్లియోమా, అకౌస్టిక్ న్యూరోమా కణాలు చాలా ఎక్కువగా కనిపించాయి. మొబైల్ ఫోన్‌ల నుంచి వెలువడే రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్ ఇందుకు కారణమని రీసెర్చర్స్ అంటున్నారు. కాబట్టి హెడ్‌ఫోన్స్, స్పీకర్ ఫోన్ లేదా ఇయర్‌ఫోన్స్ వాడటం, ఫోన్‌ను తలకు అడ్డం పెట్టకుండా, చెవి దగ్గరగా పెట్టుకొని గంటల తరబడి మాట్లాడటం మంచిది కాదంటున్నారు నిపుణులు. రెండు మూడు నిమిషాలకంటే ఎక్కువసేపు మాట్లాడకపోవడం మంచిదని, ఒకవేళ ఎక్కువసేపు మాట్లాడాల్సి ఉంటే 5 నిమిషాలకోసారి కట్ చేసి కాసేపు గ్యాప్ ఇచ్చి మాట్లాడాలని సూచిస్తున్నారు. డాన్స్ చేయడమంటే మీకు ఇష్టమా.. అయితే మీలో ఈ లక్షణాలు ఉన్నట్లే? వివిధ అధ్యయనాలు ఏం చెబుతున్నాయి? ప్రపంచవ్యాప్తంగా 13 దేశాల్లో జరిగిన అతిపెద్ద అధ్యయనం ఇది. రోజుకి 30 నిమిషాలు, 10 సంవత్సరాలకు పైగా ఫోన్ చెవికి అడ్డం పెట్టి మాట్లాడిన వారిలో గ్లియోమా రిస్క్ 40% పెరిగింది. చిన్న పిల్లలకు ప్రీ స్కూల్ అవసరమా? తల్లిదండ్రులు తప్పక ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే! గ్రూప్ అధ్యయనాలు (స్వీడన్, 1997-2019) : బలమైన రేడియేషన్ ఉన్న పాత 2%+/3+% ఫోన్లు వాడిన వారిలో గ్లియోమా రిస్క్ 3 రెట్లు, అకౌస్టిక్ న్యూరోమా రిస్క్ 3 నుంచి 5 రెట్లు పెరిగింది. ఎక్కువగా ఫోన్ వాడే వారిలో గ్లియోమా, మెనింజియోమా రిస్క్ 2 నుంచి 3 రెట్లు ఎక్కువగా కనిపించింది. చలికాలంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలా? ఇవి తప్పక ట్రై చేయండి! (బ్రిటన్, 2019) ఎలాంటి రిస్క్ పెరగలేదని చెప్పింది (కానీ ఈ అధ్యయనంలో సగటు ఫోన్ వాడకం చాలా తక్కువ %-% రోజుకి కొన్ని నిమిషాలు మాత్రమే). లిడెన్మార్క్ కోహర్ట్ స్టడీ (2020) %-% రిస్క్ పెరగలేదని చెప్పింది (కానీ డేటా మొబైల్ కంపెనీల నుంచి తీసుకున్నారు. ఎవరు ఎంతసేపు చెవికి అడ్డం పెట్టి మాట్లాడారో కచ్చితంగా తెలియదు). (ఇటలీ, 2018) %-% చాలా తక్కువ మోతాదు రేడియేషన్‌తోనే ఎలుకల్లో హృదయ ష్వాన్నోమా కనిపించింది. (2025 వరకు ప్రిలిమినరీ ఫలితాలు) : 2.5 లక్షల మందిపై 10o సంవత్సరాలు జరుగుతున్న అతిపెద్ద ఆధునిక అధ్యయనం. ఇప్పటివరకు గ్లియోమా రిస్క్‌లో స్పష్టమైన పెరుగుదల కనిపించలేదు. కానీ అకౌస్టిక్ న్యూరోమా కేసులు కొంచెం ఎక్కువగా ఉన్నాయి. అంటే ఇక్కడ కొన్ని అధ్యయనాలు రిస్క్ కచ్చితంగా పెరుగుతుందని చెప్పగా, మరికొన్ని "స్పష్టమైన ఆధారం లేదు" అని చెబుతున్నాయి. కానీ ఎక్కువ కాలం, ఎక్కువసేపు చెవికి అడ్డం పెట్టి మాట్లాడే వారిలోనే రిస్క్ ఎక్కువగా కనిపిస్తోంది.

# తరచూ నోటి పుండ్లతో బాధపడుతున్నారా? - ఈ టిప్స్ పాటిస్తే సహజంగానే అదుపులో!

## నోటి అల్సర్లకు విరుగుడు ఇవి - ఏఏ జాగ్రత్తలు పాటించాలో వివరిస్తున్న నిపుణులు!



విటమిన్ లోపం, ఒత్తిడి, నిద్రలేమి, నెలసరి సమయంలో హార్మోన్లలో వచ్చే మార్పులు, వివిధ రకాల వైరల్-బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు ఇవన్నీ చాలా మందిలో నోటి అల్సర్లకు కారణమవుతుంటాయి. కొందరిలో ఒంట్లో వేడి చేయడం వల్ల కూడా ఈ సమస్య తలెత్తుతుంది. ఇలా కారణమేదైనా నోటి అల్సర్ల వల్ల విపరీతమైన నొప్పితో పాటు కనీసం నీరు కూడా తాగడానికి కూడా ఇబ్బంది పడుతుంటాం. అయితే ఈ సమస్యకు మన వంటింట్లోనే పరిష్కారం ఉందని నిపుణులు చెబుతున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! తులసి ఆకులు : తులసి మొక్కతో ఆరోగ్యపరంగా ఎన్నో ప్రయోజనాలున్నాయి. వివిధ రకాల అలర్జీలను తగ్గించడంలో ఈ ఆకులు ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఇందులో నోటి అల్సర్లను తగ్గించే లక్షణం కూడా ఉందంటున్నారు నిపుణులు. రోజుకు నాలుగైదు సార్లు కొన్ని తులసి ఆకులను నమలడం వల్ల సులభంగా ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చని చెబుతున్నారు. ఈ ఆకులను నమిలేటప్పుడు వాటికి కొన్ని నీళ్లు కూడా జతచేస్తే, ఆ ద్రావణం నోరంతా వ్యాపించి, సమస్యను త్వరగా తగ్గిపోతుందని సూచిస్తున్నారు. ఇందులో యాంటీ ఇన్?ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్, యాంటీ-ఆక్సిడెంట్, ఇమ్యునో-మాడ్యులేటరీ లక్షణాల కారణంగా, తులసి వివిధ నోటి రుగ్మతల చికిత్సలో ఆశాజనకమైన మూలికగా ఉంటుందని %×త్వతీఱఫ్‌ఱశీఖశ్రీ



ప్రచురించింది. ఆహారపదార్థాలకు అదనపు రుచిని తేవడం, చర్మంపై గాయాలను మాన్పడమే కాకుండా నోటి అల్సర్లను తగ్గించడంలోనూ తేనె సమర్థంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అల్సర్ల సమస్య ఎక్కువగా ఉన్నచోట తేనెను రాస్తే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు. ఇందులోని యాంటీమైక్రోబియల్ గుణాల కారణంగా అల్సర్లను కలిగించే బ్యాక్టీరియా త్వరగా నశిస్తుందని పేర్కొంటున్నారు. తేనెలోని సహజగుణాలు నోటి లోపల తేమ ఉండేలా చేసి, అల్సర్ల వల్ల పొడిబారిన చర్మానికి ఉపశమనాన్ని కలిగిస్తాయని తెలియజేస్తున్నారు. తేనెను ఉపయోగించి, అల్సర్ల నుంచి మరింత త్వరిత ఉపశమనం పొందాలంటే, దానికి చిటికెడు పసుపు కలిపితే సరిపోతుందని సలహా ఇస్తున్నారు. ఆప్తస్? నోటి పూతలతో బాధపడుతున్న పిల్లల సమూహంలో తేనె ప్రభావవంతమైన, సురక్షితమైన చికిత్సా ఏజెంట్‌గా కనుగొనబడిందని ప్రచురించింది.శరీరంలో కనిపించే ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తున్నారా? - ముప్పు తప్పదంటున్న నిపుణులు! ప్రకృతిసిద్ధంగా ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో కొబ్బరిది కీలకస్థానం. నోటి అల్సర్లతో బాధపడేవారు సమస్య ఉన్న చోట కాస్త కొబ్బరి నూనెను రాస్తే ఉపశమనాన్ని పొందచ్చంటున్నారు నిపుణులు. అలాగే ఎండుకొబ్బరి ముక్కలను నమిలినా, అల్సర్ల నుంచి త్వరగా ఉపశమనం పొందచ్చని చెబుతున్నారు. ఇక లేత కొబ్బరిబోండం నీళ్లు ఎక్కువసార్లు తీసుకోవడం వల్ల శరీరంలోని వేడి తగ్గి, అల్సర్ల సమస్య క్రమంగా తగ్గుముఖం పడుతుందని పేర్కొంటున్నారు. గసగసాలు : శరీరంలోని వేడిని తగ్గించడంలో గసగసాలు ప్రభావవంతంగా పనిచేస్తాయి. నోట్లో అల్సర్లు ఇబ్బంది పెట్టడానికి అధిక వేడే కారణమంటున్నారు నిపుణులు. అందుకే ఈ సమస్యను తగ్గించుకోవడానికి గసగసాలు చక్కటి ప్రత్యామ్నాయం అని సూచిస్తున్నారు. ఒక టేబుల్ స్పూన్ పొడిచేసిన గసగసాలకు, అంతే పరిమాణంలో పంచదారను జతచేసి, సమస్య తగ్గే వరకు రోజూ రెండు లేదా మూడు సార్లు తీసుకుంటే ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు.నోటి అల్సర్ల నుంచి తక్షణ ఉపశమనానికి సమస్య ఉన్న చోట ఐస్ ముక్కలతో మర్దన చేస్తే మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అల్సర్?తో ఇబ్బంది పడుతున్నవారు? తరచూ లవంగాలు నమిలితే, ఆ ఘాటుకు సమస్య సులభంగా పరిష్కారమవుతుందంటున్నారు. దీనికి బదులు లవంగం నూనెను కూడా సమస్య ఉన్న చోట అప్లై చేయచ్చని సూచిస్తున్నారు. అలాగే, గోరువెచ్చని నీటితో నోటిని వీలైనన్ని ఎక్కువసార్లు పుక్కిలించాలని సలహా ఇస్తున్నారు. ఇలా చేస్తే అల్సర్ల కారణంగా ఎదురయ్యే మంట, నొప్పి నుంచి తక్షణ ఉపశమనం పొందచ్చని పేర్కొంటున్నారు.మజ్జిగను ఎక్కువగా తీసుకుంటే నోటి అల్సర్ల సమస్యను సులభంగా తగ్గించుకోవచ్చని అంటున్నారు. లేకపోతే సమస్య ఉన్నచోట నెయ్యిని రాసినా మంచి ఫలితాన్ని పొందవచ్చని తెలియజేస్తున్నారు.ఏదైనా ఆహారం తీసుకున్న తర్వాత నోటిని శుభ్రం చేసుకోవాలని, లేదంటే నోట్లో మిగిలిపోయిన ఆహారపదార్థాల నుంచి వెలువడే ఆమ్లాలు నోటి అల్సర్ల సమస్యకు కారణమవుతాయని చెబుతున్నారు.రోజుకు కనీసం రెండుసార్లు పళ్లు తోముకోవడం, రోజుకు ఒకసారి ఫ్లాస్ చేసుకోవాలని %ఎవఎశ్రీఱఅవజూశ్రీబం% అధ్యయనం పేర్కొంది. అలాగే, ప్రతి మూడు నెలలకోసారి టూత్‌బ్రష్‌ను మార్చడం వల్ల నోటి అల్సర్ల సమస్య రాకుండా జాగ్రత్తపడచ్చని నిపుణులు సూచిస్తున్నారు


సాధారణంగా శరీరంలో 'విటమిన్ బి12' శాతం తగ్గిపోతే నోటి అల్సర్లు వస్తాయని, కాబట్టి డాక్టర్ల సలహా మేరకు విటమిన్ బి12 సప్లిమెంట్స్ వేసుకోవడం, ఈ విటమిన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిదని పేర్కొంటున్నారు. 'విటమిన్ సి' పుష్కలంగా లభించే వాటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఇలాంటి అల్సర్లకు చెక్ పెట్టచ్చని అంటున్నారు. నోటి అల్సర్ల సమస్యతో బాధపడుతున్నప్పుడు టీ, కాఫీలకు ఎంత దూరంగా ఉంటే అంత మేలని సలహా ఇస్తున్నారు. శరీరంలో ఎసిడిటీని ఎక్కువ చేసే మాంసాహారానికి కొద్దిరోజులు దూరంగా ఉంటే ఈ సమస్య త్వరగా నయమవుతుందని తెలియజేస్తున్నారు. పచ్చి ఉల్లిపాయలను ఎక్కువగా



తీసుకోవడం వల్ల నోటి అల్సర్ల సమస్య త్వరగా తగ్గుముఖం పడుతుందని చెబుతున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఊపిరితిత్తుల క్యాన్సర్ కు కారణాలు.. లక్షణాలు, నివారణ పద్ధతులు..

ఊపిరితిత్తుల క్యాన్సర్ ఒక తీవ్రమైన సమస్య, వాయు కాలుష్యం ఒక ప్రధాన ప్రమాద కారకం. చిన్న దుమ్ము కణాలు, హానికరమైన రసాయనాలు ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు కారణమవుతాయి. ఢిల్లీ-ఎన్ సి ఆర్ వంటి కలుషిత ప్రాంతాలలో నివసించే ధూమపానం చేయని వారు సైతం ఊపిరితిత్తుల వ్యాధుల బారీన పడుతున్నారు. ఇది కూడా చదవండి.. వరల్డ్ డైజెస్టివ్ హెల్త్ డే ఎలా మొదలైంది..?ఇది కూడా చదవండి.. వాక్సిన్ గురించి వాస్తవాలు- అవాస్తవాలు.. ఇది కూడా చదవండి.. ఇరిటబుల్ బవెల్ సింద్రోమ్ అంటే ఏమిటి..? ఊపిరితిత్తులను రక్షించుకోవడానికి ఏమి చేయాలి..? వాయు కాలుష్యం ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రారంభ లక్షణాలను విస్మరించవద్దు. ఊపిరితిత్తుల క్యాన్సర్ అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజలను పీడిస్తున్న తీవ్రమైన వ్యాధి. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది దీని బారిన పడుతున్నారు. చాలామంది తమ ప్రాణాలను కూడా కోల్పోయారు. సంవత్సరాలుగా, ధూమపానం ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ప్రధాన కారణమని ప్రజలు భావించారు, కానీ ఇప్పుడు ఇతర కారణాలు ఉన్నాయి.ఈ వ్యాధికి మరో ప్రమాదకరమైన కారణం మనం పీల్చే గాలి అని అనేక అధ్యయనాలు వెల్లడించాయి. భారతదేశంలో, ముఖ్యంగా మెట్రో నగలు,పారిశ్రామిక ప్రాంతాలలో, వాయు కాలుష్యం ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ప్రధాన ప్రమాద కారకంగా మారింది, ధూమపానం చేయని వారికి కూడా పొల్యూషన్ మరింత ప్రమాదకరమైనది.. ఎందుకంటే ఇది కనిపించదు. మనం దానిని చూడలేము, కానీ ప్రతి శ్వాసతో అది మన ఊపిరితిత్తులలోకి ప్రవేశిస్తుంది.వాయు కాలుష్యం ఎందుకు ప్రమాదకరం..?వాయు కాలుష్యం అనేది చాలా చిన్న ధూళి కణాలు నైట్రోజన్ ఆక్సైడ్లు, సల్ఫర్ డయాక్సైడ్ , సేంద్రీయ సమ్మేళనాలు అని పిలువబడే రసాయనాలు వంటి హానికరమైన పదార్థాల మిశ్రమం అని వివరిస్తున్నారు. ఈ కణాలు చాలా చిన్నవిగా ఉంటాయి, అవి మన శరీరంలోని సహజ




రక్షణలను సైతం చొచ్చుకుపోయి ఊపిరితిత్తులలోకి వెళతాయి. విషపూరిత గాలి క్యాన్సర్‌కు ఎలా కారణమవుతుంది..?విషపూరిత గాలి రక్తప్రవాహంలోకి కూడా ప్రవేశించగలదు. ఒకసారి పీల్చిన తర్వాత, అది వాపు, నష్టాన్ని కలిగిస్తుంది. మన కణాలలోని డిఎన్ఏ కు అంతరాయం కలిగిస్తుంది. కాలక్రమేణా ఇది క్యాన్సర్‌కు దారితీస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థబహిరంగ వాయు కాలుష్యం, సూక్ష్మ కణ పదార్థాన్ని గ్రూప్ 1 క్యాన్సర్ కారకాలుగా ప్రకటించింది, అంటే అవి పొగాకు ,ఆస్బెస్టాస్ లాగా ప్రమాదకరమైనవి.ఎవరికి ఎక్కువ ప్రమాదం ఉంది..?భారతదేశం, ఇతర ప్రాంతాలలోనూ ముఖ్యంగా ఢిల్లీ-ఎన్ సి ఆర్ వంటి కాలుష్య ప్రాంతాలలో, ధూమపానం చేయకుండా ఎక్కువ మంది ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడుతున్నట్లు ఇటీవలి అధ్యయనాలు వెల్లడించాయి. కలుషితమైన గాలిని ఎక్కువసేపు పీల్చడం వల్ల రోజూ సిగరెట్లు కాల్చినంత హానికరం అని వైద్యులు మరింత వివరిస్తున్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు ఎక్కువ ప్రమాదంలో ఉన్నారు ఎందుకంటే వారి ఊపిరితిత్తులు చిన్నవిగా ఉంటాయి. వారు ఎక్కువసేపు కలుషితమైన గాలిని పీల్చుకుంటారు. ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రారంభ లక్షణాలు.. నిరంతర దగ్గు, స్వల్ప శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీలో అసౌకర్యం,అసాధారణ అలసట వంటివి కనిపిస్తే చాలామంది తరచుగా ఈ ప్రారంభ లక్షణాలను విస్మరిస్తారు. ఒక్కోసారి కాలుష్యం వల్ల కలిగే అలెర్జీలుగా భావిస్తారు. అయితే, ఈ లక్షణాలు ఎక్కువ కాలం కొనసాగితే, వాటిని విస్మరించకూడదు. ఊపిరితిత్తులను ఎలా రక్షించుకోవాలి..? గాలి నాణ్యత సూచిక ని ప్రదర్శించే యాప్‌లను ఉపయోగించి గాలి నాణ్యతను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి, కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు బయటికి వెళ్లకూడదు. హానికరమైన కణాలను నిరోధించడానికి 95 మాస్క్ ధరించాలి. ఎయిర్ ప్యూరిఫైయర్‌ని ఉపయోగించడం, ధూమపానం లేదా ధూపం వేయడం, కాలుష్య స్థాయిలు తక్కువగా ఉన్నప్పుడు కిటికీలు తెరవడం ద్వారా ఇంట్లో గాలిని శుభ్రంగా ఉంచవచ్చు. ఊపిరితిత్తుల ఆరోగ్యానికి మేలు చేసే సిట్రస్ పండ్లు, ఆకు కూరలు, పసుపు, డ్రై ఫ్రూట్స్ వంటి ఆహారాలు తినాలి, ఇవి యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉండడమే కాకుండా ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. కుటుంబంలో ఎవరికైనా క్యాన్సర్ ఉంటే, ధూమపానం చేయకపోయినా, క్రమం తప్పకుండా ఊపిరితిత్తుల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. ఇది కూడా చదవండి..మెంటల్ స్ట్రెస్ తగ్గించే ఆరోగ్యకరమైన నియమాలు ఇది కూడా చదవండి.. టాటూ వేయించుకున్న వాళ్లు రక్తదానంచేయకూడదా..? ఇది కూడా చదవండి..టాటూస్ తో 29శాతం స్కిన్ క్యాన్సర్ ముప్పు..ఇది కూడా చదవండి.. వరల్డ్ డైజెస్టివ్ హెల్త్ డే ఎలా మొదలైంది..? ఇది కూడా చదవండి.. వాక్సిన్ గురించి వాస్తవాలు- అవాస్తవాలు.. గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com